**రీసెర్చ్ రిపోర్టు ఐడిసి - 16**
ఇక్రిశాట్ డెవలప్‌మెంట్ సెంటర్

# ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు - స్వరూపాలు

## పార్ట్ - 2

## రైతు కోసం ప్రాజెక్ట్



ICRISAT
INTERNATIONAL CROPS RESEARCH
INSTITUTE FOR THE SEMI-ARID TROPICS

IDC
ఇక్రిశాట్ :
అంతర్జాతీయ
మెట్ట పంటల
పరిశోధన సంస్థ

**Citation:** Sowmya V and Raju KV. 2017. Farmer Producer Organization Profiles: Part-2. Rythu Kosam Project. Research Report IDC-16. Patancheru 502 324. Telangana, India: International Crops Research Institute for the Semi-Arid Tropics. 104 pp. ISBN 978-92-9066-592-2

The Telugu version was translated by Drs K. Rajareddy, K Gurava Reddy, M Suresh Kumar and K. Chinnam Nayudu from Acharya NG Ranga Agricultural University, Guntur, Andhra Pradesh. The document was reviewed by D Kumara Charyulu, ICRISAT.

These profiles of farmer producer organizations (FPOs) are based on extensive field surveys conducted at the sites and discussions with stakeholders.

This report is available at http://oar.icrisat.org/9870

## ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు - స్వరూపాలు

**రచయితలు**

వి. సౌమ్య మరియు కె.వి.రాజు

**అనువాదం**

డా॥ కె. రాజారెడ్డి, డా॥ కె. గురవారెడ్డి,

డా॥ యం. సురేష్ కుమార్ మరియు డా॥ కె. చిన్నం నాయుడు

ICRISAT అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

**Cover page photos:** ICRISAT

© International Crops Research Institute for the Semi-Arid Tropics (ICRISAT), 2017. All rights reserved.

ICRISAT holds the copyright to its publications, but these can be shared and duplicated for non-commercial purposes. Permission to make digital or hard copies of part(s) or all of any publication for non-commercial use is hereby granted as long as ICRISAT is properly cited. For any clarification, please contact the Director of Strategic Marketing and Communication at icrisat@cgiar.org. Department of Agriculture, Government of India and ICRISAT's name and logo are registered trademarks and may not be used without permission. You may not alter or remove any trademark, copyright or other notice

# రైతు ఉత్పత్తిదారుల సంస్థలు - స్వరూపాలు

## 1. చంద్రగూడెం మల్లె సమీకరణ కేంద్రం, మైలవరం

| | |
|---|---|
| సందర్శన తేదీ | 21 అక్టోబర్ 2016 |
| ఉత్పత్తి | మల్లి |
| ప్రెసిడెంట్/ అధ్యక్షులు | గోపాలరావు |
| బోర్డ్ డైరెక్టర్స్ | 4(చురుకుగా)+ 7 (సుప్తావస్థ) |
| సంఘ సభ్యులు | 250 |
| విస్తీర్ణము | 500 ఎకరాలు |
| సగటు విస్తీర్ణము | 2 ఎకరాలు |
| స్థలం | చంద్రగూడెం, మైలవరం |

మైలవరం మల్లెల ఉత్పత్తిలో చాలా ప్రాధాన్యమైనది. చంద్రగూడెం అనే చిన్న గ్రామంలో వివిధ రైతుల దగ్గర నుండి స్థానిక కమీషన్ వ్యాపారుల ద్వారా మల్లెపూలు సమీకరించి పెద్ద మార్కెట్లలోని పెద్ద కమీషన్ ఏజంట్లకు పంపడం జరుగుతుంది.




పటం-1.1 : మల్లెల ఉత్పత్తిదారుల సంస్థ స్థలం

సౌమ్య వి. (రీసెర్చ్ ఫెలో) మరియు డా॥ కె.వి. రాజు, ప్రధాన శాస్త్రవేత్త, ఇక్రిశాట్ వారు రైతు ఉత్పత్తిదారుల సంఘాల గురించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్చించి ఈ రిపోర్ట్ తయారు చేయగా దీనిని ఆచార్య ఎన్.జి. రంగా విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలైన డా॥ కె. రాజారెడ్డి, డా॥ కె. గురవారెడ్డి, డా॥ ఎం.సురేష్ కుమార్ మరియు డా॥ కె. చిన్నం నాయుడు తెలుగులోకి అనువదించారు.

## పంట వివరాలు:

| | |
|---|---|
| మల్లెల భూమి కౌలు | 1,00,000 రూ॥/సం॥ |
| పంటకాలం | 2 సం॥ |
| ఒక్కొక్క మొక్క విలువ | 15 రూ॥ |
| 1 ఎకరం = 4000 గుంటలుగా విభజన | |
| 1 గుంటలో మొక్కలు | 3 |
| ఎకరానికి ఖర్చు | 4000×3×15=1,80,000 రూ॥ |
| నిర్వహణ ఖర్చు (ఎరువులు, పురుగు మందులు, కూలీ) | రూ॥ 20,000/ సం॥ |
| మొత్తం ఉత్పాదకాల ఖర్చు | 1,20,000/ రెండు సం॥ కి |
| 6-7 నెలలలో మల్లె పూత మొదలవుతుంది. అంటే 1-1½ఏళ్ల పాటు పూల దిగుబడి వస్తుంది. | |
| సీజన్ (వేసవిలో) దిగుబడి | 70-80 కేజీ/ ఎకరాకు |
| వర్షాకాలం/ చలికాలంలో దిగుబడి | <10 కిలో/ ఎకరాకు |
| సీజన్‌లో నెలవారీ ఉత్పత్తి | 1 టన్ను/ ఎకరాకు |
| సీజనులో సగటు ధర | 70-80 రూ॥/ కేజీ |
| అన్ సీజన్‌లో సగటు ధర | 300-400 రూ॥/ కేజీ |
| మొత్తం ఉత్పత్తి | 3.5-4.0 లక్షలు |
| పండగల్లో, పెళ్లిళ్లలో దీని ధర సుమారు రూ॥ 90/ కిలో వరకు వెళుతుంది. | |


## అమ్మే విధానం :

- రైతులు ప్రతిరోజూ ఉదయం 8 గం॥ కు స్థానిక గుడి దగ్గర ఉన్న సమీకరణ కేంద్రానికి మల్లెపూలు తీసుకువస్తారు.
- అక్కడ ఉన్న స్థానిక కమీషన్ ఏజంట్లు తూనిక యంత్రాల ద్వారా (వీరే రైతులు కూడా) వీటిని తూస్తారు.
- రైతులు తాము తెచ్చిన మల్లెల్ని తూయించి కమీషన్ ఏజంట్లకు అందిస్తారు. ఇదంతా నమ్మకం మీద జరుగుతుంది.
- ప్రతి ఏజంటుకు సుమారు 80-90 మంది రైతులు తమ ఉత్పత్తిని అమ్ముతారు.
- ఈ ఏజంట్లు రైతు వారీగా రోజువారీగా ఇచ్చినటువంటి ఉత్పత్తులను నమోదు చేసుకుంటారు.




**పటం-1.2 : మల్లెల అమ్మకము, నమోదు విధానము**

- ప్రతీ స్థానిక ఏజంటు, ఒకటికన్నా ఎక్కువ మంది కమీషన్ వ్యాపారులతో సంబంధం కలిగి తద్వారా మార్కెట్ కమిటీతో అనుసంధానం అవుతారు.




**పటం-1.3 : రైతులు వ్యాపారులకు పంపిణీ చేయు విధానం.**

- ఈ ఏజంట్లు గోనె సంచులలో పూలను నింపి. వాటిని నీటిలో ముంచి తాజాగా ఉంచుతారు.
- ఏజంట్లకు వర్తకుడితో ఉన్న సంబంధాన్ని బట్టి 1 లేదా అంతకన్నా ఎక్కువ సంచుల్ని మార్కెట్‌కు చేరవేయడం జరుగుతుంది. ఇవన్నీ టెంపో ద్వారా హైదరాబాదు మార్కెట్‌కు చేరవేయడం జరుగుతుంది.
- టెంపో డ్రైవర్ హైదరాబాదులో ఉన్న వ్యాపారులకు ఏజంట్లు ఇచ్చిన సూచన ప్రకారం అందవేయడం జరుగుతుంది.
- కమీషన్ ఏజంట్లు సీజన్‌ను బట్టి రూ॥ 10-60 వరకు కమీషన్ వసూలు చేస్తారు.
- ఇందులో కొంత రవాణా ఖర్చులకు కూడా మినహాయించడం జరుగుతుంది.
- దీని ద్వారా 3 రోజుల కొకసారి ఈ కమీషన్ ను ఏజంట్లకు ఏర్పాటు చేయటం జరుగుతుంది.




**పట్టిక-1.4 : మల్లెల వ్యాపారం జరుగు విధానం**

## గుడి మల్కాపూర్ మార్కెట్ యార్డ్ :

ఇది హైదరాబాదు, మెహిదీపట్నంలో వ్యవసాయ మార్కెట్ మండలి ద్వారా నడుపబడు పెద్ద మార్కెట్ యార్డ్. దీనికి వ్యాపారులు నెలవారీ అద్దె మరియు రోజువారీ ఆదాయంలో 1% కమీషన్ ను అందిస్తారు. ప్రతిరోజు ఉ.5.30 నుండి సాయంత్రం వరకు తెరచి ఉంటుంది. కానీ ఎక్కువ వ్యాపారం ఉ. 5.30 నుండి 11 వరకు జరుగుతుంది.

ఇక్కడ ఉండే వ్యాపారులు మల్లెలను స్థానికంగా శంషాబాద్ నుండి మరియు దూర ప్రాంతాలైన విజయవాడ, మైలవరం, కర్నూలు, ఖమ్మం నుండి సేకరిస్తారు. సీజన్‌లో రోజుకి 200-300 కిలోల మల్లెలు అన్ సీజన్‌లో 10-30 కిలోల మల్లెల వ్యాపారం జరుగుతుంది.

- అన్ సీజనులో దడ 200 రూ॥ వరకు ఉంటుంది.
- సీజన్‌లో దడ రూ॥ 20-60/-
- 1 కిలో ఖర్చు = 3 దడల ధర అంటే 900 గ్రా॥ మాత్రమే. 100 గ్రా॥ అదనపు వృధా.
- అన్ సీజనులో సగటు ధర రూ॥ 250-300/- కిలోకు


## మార్కెట్ యార్డ్ నుండి సరఫరా జరిగే విధానం :

- మల్లెల వ్యాపారం వెంటనే చెల్లుబాటు చేయబడుతుంది. టెంపో డ్రైవర్ సరుకు అందించి వెంటనే అదే రోజు స్థానిక ఏజంట్లకు సొమ్ము చెల్లించబడుతుంది.
- ఈ స్థానిక ఏజంట్లు స్థానికంగా ఉండే రైతుల వివరాలను తమ వద్ద ఉంచుకుని ఎప్పటికప్పుడు చెల్లింపు చేస్తారు.
- కొన్ని సార్లు కమీషన్ ఏజంట్లు రైతులకు పురుగు మందులు, ఎరువులు కూడా ఇవ్వడం జరుగుతుంది.
- దీని కోసం 4 శాతం లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని కమీషన్ గా వసూలు చేయడం జరుగుతుంది.
- ఈ మార్కెట్ యార్డ్‌లో 500 గ్రా॥ నుండి 200 కిలోల వరకు రైతును బట్టి అమ్మడం జరుగుతుంది. ఈ వ్యాపారులు వీధుల్లో అమ్మే చిరు వ్యాపారులకు కూడా సరుకు అందజేయడం జరుగుతుంది.
- వ్యాపారులను అనుసరించి సుమారు 50% వరకు అప్పు ఆధారంగానే ఈ వ్యాపారం జరుగుతుంది.
- 300 గ్రా॥ ఒక దడగా, 3 దడలు 1కిలోగా అనగా సుమారు నూరు గ్రాములు అదనపు వృధాగా గుర్తించి సరుకును నిర్ధారించడం జరుగుతుంది.

  **ఉదా :** ఒక దడ 20 రూ॥ అయితే 1 కిలో 60 రూ॥ అంటే 900 గ్రా॥ 60 రూ॥ మిగిలిన 100 గ్రా॥ అదనపు వృధాగా ఉంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఉద్దేశ్యం:** మల్లెల రైతు ఉత్పత్తిదారుల సంస్థ త్వరలో ఇక్కడ రిజిస్టర్ చేయబడుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం స్థానికంగా దళారులు దోచుకోకుండా చూడడం. రైతు ఉత్పత్తిదారుల సంస్థకు అనుబంధమైన దళారులందరూ సంచికి 10రూ॥ చొప్పున కమీషన్ తీసుకోవచ్చు.


## ఉద్దేశించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల నిర్మాణం :




**పటం-1.5 : ఉద్దేశించబడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిర్మాణం**

## 2. నోవీల్ కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్

| సందర్శన తేదీ | 17/11/16, 18/11/16 |
|---|---|
| ఉత్పత్తి | కొబ్బరి |
| అధ్యక్షుడు | డా॥ రామరాజు |
| బోర్డ్ డైరెక్టర్స్ | 10 నమోదు కాబడి ఇంకా 8 నమోదు చేయవలసి ఉంది. |
| సంఘ సభ్యులు | 13000 మంది రైతులు 15 మండలాలకు 250 సంస్థలు |
| విస్తీర్ణము | 30 వేల ఎకరాలు (20 లక్షల మొక్కలు) |
| సగటు విస్తీర్ణము | 5 ఎకరాలు |
| స్థలం | అమలాపురం |




**పటం-2.1 : కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ స్థలం**

**ముఖ్య ఉద్దేశ్యం:** ముడి సరుకుల ఖర్చు తగ్గించడం ద్వారా రైతు లాభాలు పెంచడం.

**పని చేయు విధానం:-** ప్రధానంగా 2 అంశాలు

**1) సమాచార సహకారం:** రైతు ఉత్పత్తిదారుల సంస్థ తరచుగా సమావేశాలు నిర్వహించి సభ్యులందరికీ సమాచారాన్ని సకాలంలో అందజేయడం. ప్రభుత్వ పథకాలకు సంబంధించి వివిధ ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించి ప్రతి చెట్టుకు రెండు దఫాలుగా 1 కిలో

యూరియా, 1 కిలో ఎస్. ఎస్. పి మరియు 2 కిలోలు ఎమ్. ఓ. పి, 500 గ్రా॥ మెగ్నీషియం సల్ఫేట్ మరియు 50 గ్రా॥ బొరాక్స్ ఇవ్వడం జరిగింది.


**2) కొబ్బరి కాయల కోత విధానంపై శిక్షణ:** దీర్ఘ విశ్లేషణ తర్వాత కొబ్బరి చెట్ల నుండి కాయలు వేరు చేయడంలో శిక్షణ అవసరంగా గుర్తించడం జరిగింది. శిక్షణ పొందిన కూలీల కొరత వలన నెలవారీ తీసుకోవలసిన పంట 2 లేదా 3 నెలలకు తీసుకోవడం జరుగుతుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అందుకే స్థానిక ఉద్యానవన పరిశోధనా స్థానం, అంబాజీ పేట వారి సహకారంతో కూలీలకు శిక్షణనిచ్చి కొబ్బరి బోర్డు ద్వారా ప్రధాన శిక్షకులు అభివృద్ధి చేయడం జరిగింది. సుమారు 6 రో॥ ఇచ్చే శిక్షణ ద్వారా 2015-16 లో 400 మంది, 2016-17 లో 340 మంది శిక్షణ పొందారు.



**పటం-2.2 : కొబ్బరి బోర్డు వారి శిక్షణా ఫారం**

## కొబ్బరి సంస్థలు మరియు ఫెడరేషన్‌ల నమోదు :


3 అంచెల వ్యవస్థీకృత విధానం ద్వారా ఈ కొబ్బరి అభివృద్ధి సంస్థలు మరియు ఫెడరెషన్స్ నమోదు చేయబడతాయి.




**పటం–2.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు**

## సంస్థ నిర్మాణం/నిర్వహణ:

కొబ్బరి అభివృద్ధి సంస్థ ద్వారా నమోదు కాబడిన ప్రతి కొబ్బరి ఉత్పత్తిదారుల కంపెనీకి 3 అంచెల నిర్మాణ వ్యవస్థ ఉన్నది.




**పటం–2.4 : కొబ్బరి సంస్థ నిర్మాణం**

ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిర్వహణ కొరకు అవసరమైన అన్ని రికార్డులను నిర్వహిస్తుంటుంది. వార్షిక సమావేశాల ద్వారా వారు నిర్వహించబోయే కార్యక్రమాలను గూర్చి చర్చించుకుంటారు. కానీ ప్రస్తుతం ఈ కంపెనీ ఇంకా అవగాహన దశలో ఉండి వివిధ కార్యక్రమాల ద్వారా రైతులందరిని సంఘటితం చేయడానికి ప్రయత్నిస్తుంది. మార్కెట్ కార్యకలాపాలు నిర్వహించడానికి కొంత సమయం పడుతుంది.

## పంట వివరాలు :

| | | | |
|---|---|---|---|
| రకాలు | | ఈస్ట్ కోస్ట్ టాల్ మరియు మరగుజ్జు- గంగ | |
| జీవిత కాలం: | | 65-70 సం॥ | |
| కోత సమయం: | | ప్రతి 30-40 రో॥ | |
| చెట్ల సంఖ్య/ ఎకరాకు | | 60 (7.5మీ× 8మీ/ 8మీ×8మీ ఎడం) | |
| 8-9లేత కొబ్బరి కాయలకు, 11 నెలలకు ముదురు కాయలకు కోత నిర్వహించడం జరుగుతుంది. | | | |
| ఈస్ట్ కోస్ట్ టాల్ | | మరగుజ్జు | |
| కాయల సంఖ్య/చెట్టు/సం॥ | 80-100 | కాయల సంఖ్య/చెట్టు/సం॥ | 60-70 |
| 6-8 సం॥ తరువాత పూత ప్రారంభం | | 3 సం॥ తరువాత పూత ప్రారంభం | |
| దిగుబడి | 80-100 కాయలు/చెట్టు/సం॥ | దిగుబడి | 60-80 కాయలు/చెట్టు/సం॥ |
| | సుమారు 7000 కాయలు/ఎకరాకు | | సుమారు 5400 కాయలు/ఎకరాకు |
| మొక్క ఖరీదు | 300 (3 సం॥ వయస్సు) | మొక్క ఖరీదు | 350 (1 ఏడాది వయస్సు కలది) |
| | | | |
| కూలీ ఖర్చు | | 80పై/ కాయ | |
| కురిడి కొబ్బరి ఖరీదు | | రూ॥ 3.50 పై (రూ॥ 10 వరకు వెళ్తుంది) | |
| కొబ్బరి నీరు/ బొండం ఖరీదు | | రూ॥ 4.50 | |
| సాగు ఖర్చు | | రూ॥ 25,000/ ఎకరాకు/ సం॥ | |
| కూలీల ఖర్చు తగ్గించుకోవడానికి ఎరువులు జల్లే ఖర్చు తగ్గించుకుంటారు | | | |
| కనీస ముడి సరుకు ఖర్చు | | రూ॥ 10,000/ ఎకరాకు/ సం॥ | |
| లాభం | | రూ॥ 8000-12,000/ ఎకరాకు/ సం॥ | |
| కోనసీమలో సాధారణ విస్తీర్ణం | | 3-10 ఎకరాలు | |
| కురిడి (ఎండు కొబ్బరి) | | | |
| తయారీ ఖర్చు | | రూ॥ 2/ కాయ | |
| అమ్మకం | | రూ॥ 6/ కాయ | |
| అంతరపంట | | కోకో | |
| కోకో పంట కాలం | | 40 సం॥ | |
| ఇతర అంతర పంటలు | | పసుపు, అరటి | |
| పొడవైన మరియు మరగుజ్జులో హైబ్రీడ్ రకాలు: గోదావరి మరియు గంగ | | | |
| కొబ్బరి వ్యాపారం కమీషన్ వ్యాపారం కాదు. వ్యాపారి నేరుగా రైతుల వద్ద కొనుక్కొని లాభం వేసుకొని వినియోడదారునికి అమ్ముతాడు. అతడు కేవలం రైతుకు వినియోగదారుడు మాత్రమే. | | | |
| క్షేత్రం తాలుకా స్థాయిని బట్టి కొబ్బరి కోత కూలీలు గుంపులుగా ఏర్పడి కొబ్బరి కోతకు వస్తారు. | | | |
| కొబ్బరి రైతులు నిర్ధారిత వ్యాపారులకు మాత్రమే అమ్మవలసి ఉంటుంది. ఎందుకంటే వారు సాగుకు అవసరమైన ముడిసరుకుల కోసం ఈ వ్యాపారుల వద్ద అప్పు చేస్తారు. రైతు కూడా వారికి అమ్మడానికే సుముఖత చూపిస్తారు. | | | |

## రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఆర్థిక వివరాలు :

**సమీకరించిన వ్యక్తిగత నిధి :** రూ॥ 50,00,000

**చెల్లింపు నిధి :** రూ॥ 1,00,000

## రైతు ఉత్పత్తిదారుల సంస్థల భవిష్యత్ ప్రణాళిక :

ప్రస్తుతం కొబ్బరి కోత బయట నుండి వచ్చే కూలీల ద్వారా జరుగుతుంది. దీనిని నివారించడానికి రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిరంతరంగా కురిడీలను ఎగుమతి చేయడానికి వీలుగా ఎండ ఆరబెట్టే కళ్ళాలను చేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు.


కొబ్బరి నీటిని పులియబెట్టి నీరు ద్వారా కూడా అధిక లాభాలు పొందడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## కొబ్బరి సరఫరా గొలుసు-విశ్లేషణ :

కొబ్బరి నుండి చాలా వరకు విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయవచ్చు. కానీ మన రాష్ట్రంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే కేరళ వంటి రాష్ట్రంలో చాలా వరకు నూనె తీయడం మరియు కొబ్బరి ఎండబెట్టడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా భారత్ 3 వ పెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు అయినప్పటికీ చాలా తక్కువ ప్రాసెసింగ్ జరుగుతుంది.




**పటం-2.5 : కొబ్బరి సరఫరా గొలుసు**




**పటం-2.6 : కొబ్బరి ప్రాసెసింగ్ గొలుసు**

## కొబ్బరి బోర్డు :

దీనికి సంబంధించిన వ్యవసాయ పరిశోధనా స్థానం అమలాపురానికి దగ్గరలో అంబాజీపేటలో ఉంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి మరియు కొబ్బరిబోర్డు సంయుక్తంగా నిర్వహించే సమీకృత పరిశోధనా కార్యక్రమం ద్వారా అభివృద్ధి చెందిన రకాలను అందజేయడం జరుగుతుంది. సుమారు 15-20 శాతం అధిక దిగుబడి ఇవ్వగలిగిన వంగడాలనుగుర్తించి మార్కెట్‌లోకి విడుదల చేయడం జరుగుతుంది.

రైతులు ఈ కొబ్బరి అభివృద్ధి బోర్డుతో మరియు పరిశోధనా స్థానంతో ఎల్ల వేళలా సంప్రదింపులలో ఉండి ఆధునిక, సాంకేతిక సమాచారం తెలుసుకుంటూ ఉంటారు.

## 3. గిరిజన్ వికాస్ ఎన్.జి.ఓ-నర్సీపట్నం

ఇది ఇంతవరకు మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న గిరిజన ప్రాంతంలో ఉంది. చాలా గ్రామాలకు సరైన రవాణా వ్యవస్థ కూడా లేదు. అందుచేత రైతులు సగటున 5 ఎకరాల పంట విస్తీర్ణం ఉన్న పంట క్షేత్రాలను మాత్రమే కలిగి ఉన్నారు. వారిజీవన ప్రమాణాలు కూడా తక్కువ స్థాయిలో ఉండి పొదుపు అలవాట్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయి. అందుచే రైతులు కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి మక్కువ చూపించరు. తద్వారా వారి పంట నాణ్యత పరంగా మరియు దిగుబడి పరంగా చాలా తక్కువగా ఉంటుంది.


సాంకేతిక పరిజ్ఞానం విషయంలో చాలా వెనుకగా ఉండడం వల్ల ఈ రైతులు ఎరువులు, పురుగు మందులు కూడా వాడలేరు. దీనిని గుర్తించి గిరిజన వికాస్ గత 15 సం॥ గా నర్సీపట్నం ప్రాంతంలో పనిచేస్తుంది. వీరు రైతు ఉత్పత్తిదారుల సంస్థ మారటానికి అవసరమున్న 3 వివిధ ప్రాజక్ట్‌లపై పనిచేస్తున్నారు. వీరి ముఖ్య ఉద్దేశ్యం ముందుగా ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలను సాంకేతికంగా బలపరచడం, అంతవరకు కమీషన్ ఆధారంగా వారితో కలిసి పనిచేయడం జరుగుతుంది.

### ఎ. ఆంధ్ర కశ్మీర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం

| | |
|---|---|
| సందర్శన తేదీ | 17/12/16 (రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇంకా నమోదు కావలసి ఉంది) |
| ఉత్పత్తి | పసుపు, అనాస, మిరియాలు, కాఫీ మరియు చిరుధాన్యాలు |
| అధ్యక్షుడు | శివ |
| బోర్డ్ డైరెక్టర్స్ | 10 మంది |
| సంఘ సభ్యులు | 1150 |
| గ్రామాల సంఖ్య | 29 |
| సగటు విస్తీర్ణము | 5 ఎకరాలు |
| విస్తీర్ణము | 5750 ఎకరాలు |
| స్థలం | తాజంగి, చింతపల్లి |





పటం–3.1 : గిరిజన వికాస్ ఉత్పత్తిదారుల సంస్థ యొక్క బ్యానర్




**పటం-3.2 : గిరిజన వికాస్ ఉత్పత్తిదారుల సంస్థ స్థలం**

**ఫీల్డ్ ఆఫీసర్ :** బాబు

**సంస్థ నిర్మాణం :** ప్రతి గ్రామానికి 10 మంది డైరెక్టర్లు, 1 అధ్యక్షుడు మరియు 6 మంది కమిటీ సభ్యులు. ప్రతి కమిటీ దాని గ్రామాన్ని సూచిస్తుంది.




**పటం-3.3 : సంస్థ నిర్మాణం**

**కార్యక్రమాలు :**

- పసుపు సాగులో మెళకువలు తెలుసుకోవడం కోసం పసుపు రైతులకు తమిళనాడులో ఈరోడ్‌కు అవగాహన యాత్ర చేపట్టడం జరిగింది.
- కోకో, మిరియాలు, మామిడి మరియు పసుపు అంతర పంటల నిర్వహణ
- అనాస పంట విస్తీర్ణాన్ని పెంచడం కొరకు ఉద్యానవన శాఖతో సమన్వయం చేసుకోవడం
    - ❖ ఉద్యాన శాఖ సహకారంతో 90 ఎకరాల అనాస పంటను అభివృద్ధి చేయడం
    - ❖ స్థానిక పరిశోధనా స్థానాలతో సమన్వయం చేసుకొని అనాస పంట సాగుకు అవసరమైన శిక్షణ ఇవ్వటం
    - ❖ ఉద్యాన శాఖ పథకాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను అందజేయడం
    - ❖ ఉడకబెట్టే మరియు పాలిషింగ్ యంత్రాలను పసుపు ప్రాసెసింగ్‌లో వాడటం

**2017 కు కార్యాచరణ ప్రణాళిక :**

- ❖ అనాస పంట నాణ్యతను పెంచడంలో శిక్షణ
- ❖ మామిడి, మిరియాలు మరియు పసుపులో నాణ్యతాప్రమాణాలు పెంచడం మరియు మార్కెట్ సమన్వయం పెంచడం
- ❖ మార్కెట్ చేయడానికి ముందు 100 కిలోల ముడి పసుపును బాయిలింగ్ మరియు పాలిషింగ్ చేయడం
- ❖ సేంద్రీయ సర్టిఫికేషన్

**పంట వివరాలు :**


| అనాస | | పసుపు | |
|---|---|---|---|
| పంటకాలం | 15 సం॥ | దిగుబడి | 5-6 ట/ ఎకరాకు |
| కోత | సంవత్సరానికి ఒకసారి జూన్-జూలై | జీవన కాలం | సామాన్యంగా 9 నెలలు. కానీ గిరిజనులు ఏడాది పాటు వదిలేస్తారు. |
| పూత | నాటిన 3 సం॥ తరువాత | | |
| దిగుబడి | 3000-4000 పళ్లు ఎకరాకు | ఒక టన్ను ఎండిన పసుపుకు 3-4 టన్నుల ముడి పసుపు కావాలి. | |
| సగటు ధర | రూ॥ 10/- కాయకి | | |
| ఆదాయం | రూ॥ 30,000 / ఎకరాకు | సరైన మార్కెట్ విధానం లేకపోవడం వల్ల దళారులు ముందుగా నిర్ణయించిన ధరకే దీనిని అమ్మాల్సి ఉంటుంది. | |
| ఎరువులు మరియు పిలక మొక్కలు ప్రభుత్వ పథకాల ద్వారా రావడం వల్ల ముడి సరుకు ఖర్చు తక్కువగా ఉంటుంది. | | | |
| గిరిజనులు ఒకరికి ఒకరు కలిసి సహకార వ్యవసాయం చేయడం వలన కూలీ ఖర్చు కూడా తక్కువగా ఉంటుంది. | | అందుచేత రైతులు తక్కువ లాభం పొందుతారు. | |
| | | సగటు ధర | రూ॥ 60-65/ కేజీ |
| నిల్వకాలం | 1 వారం | = రూ॥ 6000-6500/ క్వింటాకు | |

**మార్కెట్ సమన్వయం :**

ఆరోమాస్ అంతర్జాతీయ కంపెనీ, న్యూఢిల్లీకి చెందిన ముఖ్య కార్య నిర్వహణాధికారి మార్చి 5, 2017న దర్శించి తద్వారా పసుపు సేకరణలో ఉండే విధి విధానాలను చర్చించడం జరిగినది.

## బి. మనతోట రైతు ఉత్పత్తిదారుల సంస్థ


| | |
|---|---|
| సందర్శన తేదీ | 17/12/16 (రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇంకా నమోదు కావలసి ఉంది) |
| ఉత్పత్తి | మామిడి, లిచి, పసుపు, చిక్కుళ్లు, మిరియాలు, అనాస |
| అధ్యక్షుడు | చిన్నారావు |
| బోర్డ్ డైరెక్టర్స్ | 10 మంది |
| సంఘ సభ్యులు | 500 |
| గ్రామాల సంఖ్య | 23 |
| సగటు విస్తీర్ణము | 5 ఎకరాలు |
| విస్తీర్ణము | 2500 ఎకరాలు |
| స్థలం | గూడెం కొత్త వీధి |




**పటం–3.4 : మనతోట ఉత్పత్తిదారుల సంస్థ స్థలం**

### సంస్థ నిర్మాణం :

ముఖ్య కార్య నిర్వహణాధికారి ప్రధాన అధికారిగా 10 మంది బోర్డు డైరెక్టర్ల అధ్యక్షతన సంస్థ నిర్మించబడింది.




**పటం–3.5 : సంస్థ నిర్మాణం**

### కార్యక్రమాలు :

- ఈ కార్యక్రమం ఉద్యానవన శాఖ వారి మనతోట ద్వారా మామిడి పంట విస్తీర్ణం కోసం ఏర్పాటు చేయబడింది. 2.17 కోట్ల నాబార్డు వారి సౌజన్యంతో గిరిజన వికాస్ పేరు మీద 500 ఎకరాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.
- ప్రభుత్వ పథకం తరువాత ఈ ప్రాజక్టును రైతు ఉత్పత్తిదారుల కంపెనీగా నాబార్డు వారి రూ॥9,00,000 లక్షల సౌజన్యంతో గుర్తించడం జరుగుతుంది. మొదట మామిడి మరియు లిచి పంటలు 2017 వేసవిలో వస్తాయి.
- బాయిలర్లు, పాలిషింగ్ యంత్రాలను పసుపు ప్రాసెసింగ్ కోసం సేకరించడం జరిగింది.
- రోమా రకమునకు చెందిన పసుపు ఒక ఎకరంలో పరిశీలన కోసం వేయడం జరిగింది. దీనిలో 6% కర్క్యుమిన్ చొప్పున 2 టన్నుల దిగుబడిని సాధించడం జరిగింది. అదే పాత రకంలో 4% కర్క్యుమిన్ గుర్తించడం జరిగింది.



**పటం–3.6 : రోమా జాతి పసుపు ప్రయోగాత్మక పంట మరియు పంట కోత దగ్గరగా.**



పటం–3.7 : మనతోట మామిడి పెరడు.



పటం–3.8 : ఎ) మామిడి చెట్టు బి) లిచి చెట్టు

## 2017 లో కార్యక్రమ ప్రణాళిక :

1. రోమా పసుపు సాగును పెంచడం
2. మామిడి పండించే గదులను ఏర్పాటు చేయడం
3. రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా 100 కేజీల పసుపును సేకరించడం
4. సేంద్రీయ ధృవీకరణ
5. వరుసలలో పసుపు సాగును ప్రోత్సహించడం

## పంట వివరాలు :

| పసుపు | |
|---|---|
| దిగుబడి | 5-6 ట/ ఎకరాకు |
| పంటకాలం | 9 నెలలు |
| ముడి సరుకు ఖర్చు | గిరిజనులు సాధారణంగా ఎరువులు, పురుగుమందులు ఉపయోగించరు. వారు కేవలం విత్తనం ఖర్చు మాత్రమే భరిస్తారు. సాధారణంగా ముందు పంటల నుండి విత్తనాన్ని సేకరిస్తారు. |
| | ఒక టన్ను ఎండిన పసుపు పొందడానికి 3-4 టన్నుల పచ్చి పసుపు అవసరం. |
| | దళారులు ముందుగా నిర్ణయించిన రేటు ప్రకారం అమ్మకం జరుగుతుంది. |
| | కనుక రైతులు తక్కువ లాభాన్ని పొందుతున్నారు. |
| సగటు ధర | రూ।। 60-65/ కేజీ = రూ।। 6000-6500/ క్వింటాకు |

## మార్కెట్ అనుసంధానం :


పైన చెప్పిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలలో సేకరణ మరియు గ్రేడింగ్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారానే జరుగుతుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ సాధారణంగా మొదట మార్కెట్ ధర వద్దే సేకరించడం జరుగుతుంది. అమ్మిన తరువాత లాభంలో 50% రైతుకు, 10% నిర్వహణ ఖర్చుగానూ, 40% నాణ్యత అభివృద్ధి మరియు మౌళిక వసతుల నిర్వహణకు ఉపయోగిస్తారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థిరీకరించబడేంత వరకు 2-3 సం।। పాటు గిరిజన వికాస్ ఎన్.జి.ఓసభ్యులకు  శిక్షణ ఇవ్వడంలో, కార్యకలాపాలు నిర్వహించడంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. దీని కోసం పైన చెప్పిన 10%లాభాన్ని  సంప్రదింపు ఖర్చుల నిమిత్తం మినహాయించుకుంటుంది.

## ఇతర మార్కెట్‌లతో అనుసంధానం :

- గోపురం కంపెనీ వారు పసుపు సేకరణ కొరకు సంప్రదించడం జరిగింది.
- అదే విధంగా చెన్నై నుంచి విక్రయదారులు సందర్శించి పసుపు సేకరణ కొరకు ఆశక్తి చూపించారు

### సి. పాకలపాడు, పంతులపాడు కూరగాయల రైతు ఉత్పత్తిదారుల సంస్థ


| సందర్శన తేదీ | 17/12/16 (రైతు ఉత్పత్తిదారుల సంస్థ  ఇంకా నమోదు కాబడలేదు |
|---|---|
| ఉత్పత్తి | 13 రకాల కూరగాయలు |
| అధ్యక్షుడు | శ్రీహరి |
| బోర్డ్ డైరెక్టర్స్ | 5 మంది |
| సంఘ సభ్యులు | 650 |
| గ్రామాల సంఖ్య | 10పైన |
| సగటు విస్తీర్ణము | 3-3.5 ఎకరాలు |
| విస్తీర్ణము | 2000 ఎకరాలు |
| స్థలం | పాకలపాడు |




పటం-3.9 : పాకాలపాడు ఉత్పత్తిదారుల సంస్థ  స్థలం

**సంస్థ నిర్మాణం :**

సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారితో పాటు 5 మంది బోర్డు డైరెక్టర్లతో నియమితమైనది.




**పటం-3.10 : సంస్థ నిర్మాణం**

ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సరైన రవాణా వ్యవస్థ లేని మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేయడమైనది. ఇది లోయలో ఉండటం వల్ల దగ్గర్లో ఉన్న వాగుల నుండి నీటిని తీసుకోవడం కష్టమవుతుంది.

అయినా రైతులు మోటార్ల ద్వారా నీరు తోడి అధిక మొత్తంలో కూరగాయలు సాగు చేస్తున్నారు. కానీ వీరు సరైన మార్కెట్ సదుపాయం లేక తరుచుగా దళారుల దోపిడికి గురవుతున్నారు.

**కార్యక్రమాలు :**

- **విత్తనాభివృద్ధి :** ఇంతకముందు సరైన రోడ్డు సదుపాయం లేక రైతులకు మంచి విత్తనం అందేది కాదు. తరువాత ఒక బహుళ జాతీయ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఉద్యానశాఖ ద్వారా మంచి విత్తనాలు పొంది అధిక దిగుబడులు మరియు లాభాలు పొందడం జరిగింది.
- పంట పొలాలలో పురుగులను ఆకర్షించడానికి జిగురు ఆవర్షక ఎరలు రైతులకు అందజేయడం జరిగింది.

**రైతు ఖర్చులు :**

- ప్రధాన రహదారికి ఆటో ఖర్చు : రూ॥ 20/ బుట్టకు+ రూ॥ 10/ మనిషికి
- మార్కెట్‌లో అమ్మడానికి ఆసీలు : రూ॥ 10/-
- ఆదాయం రూ॥ 100/ బుట్ట అయితే కనీస లాభం రూ॥ 50/-

**ప్రతికూలాంశాలు :**

- దగ్గర్లో ఉన్న పట్టణంలో మార్కెట్ లేకపోవడం.
- దళారులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకోవడం.
- సరైన రవాణా సదుపాయం లేకపోవడం.
- అవసరానికి తగిన ప్రభుత్వ సబ్సిడీలు లేకపోవడం.

## 4. రైతుల జట్టు కూరగాయలు మరియు బెల్లం ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శన తేదీ | 19/12/2016 |
| పంట | 18 రకాల కూరగాయలు మరియు చెరకు(చెరకు పంట 9 నెలల కోత కోసిన తరువాత 3 నెలలు ఖాళీగా నేల వదలడం జరుగుతుంది). |
| అధికారి | దుత్తా అనిల్ కుమార్ |
| బోర్డ్ డైరెక్టర్లు | 5 |
| సభ్యులు | 440 |
| గ్రామాల సంఖ్య | 1 |
| విస్తీర్ణం | 700 ఎకరాలు |
| సరాసరి విస్తీర్ణం | 1-2 ఎకరాలు |
| స్థలం | వీర సాగరం |





**పటం-4.1 : రైతుల జట్టు ఉత్పత్తిదారుల సంస్థ స్థలం**

**నమోదు చేసిన తేదీ :** 22 జనవరి, 2016.

**అనుబంధ ఎన్.జి.ఓ :** దీక్ష మహిళా వెల్‌ఫేర్ సొసైటీ

**సంస్థ నిర్మాణం :** సంస్థ ఒక ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు 10 మంది బోర్డు మెంబర్లను రైతులు ఎన్నుకొని నిర్మించబడినది.




పటం-4.2 : సంస్థ నిర్మాణం

### రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిర్మించడానికి గల కారణాలు :

- దగ్గరలో రామభద్రాపురం మార్కెట్‌లో ఉన్న దళారులు సిండికేట్‌గా మారి రైతుల వద్ద లాభాలను దోచుకోవడం.
- 8 మంది రైతుల వద్ద నుండి 20 టన్నుల బెల్లం కొని దళారులు డబ్బు చెల్లించకపోవడం.

### కార్యక్రమాలు :


- బెల్లం మరియు కూరగాయల సాగుపై అవగాహణ కొరకు 10 మంది రైతులను అవగాహణ యాత్ర నిర్వహించడం జరిగింది.
- తక్కువ రసాయనాలు వాడి బెల్లం తయారు చేయడంపై అనకాపల్లి పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సలహాలతో శిక్షణా కార్యక్రమం
- 5 లక్షలకు గాను 2.7 లక్షలు వసూలు చేయడం జరిగింది.
- రైతులు ఎంతో కాలం నుండి తమ ఇళ్లలో బెల్లం తయారు చేస్తున్నారు.
- ప్రస్తుతం ఈ బెల్లం తయారీకయ్యే ఖర్చులను చెఱకు ధర నుంచి మినహాయించి మిగతాది సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది.
- హైదరాబాదుకు చెందిన కూరగాయల మార్కెట్ వారు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉత్పత్తి చేసిన బెల్లం 600 టన్నుల వరకు సేకరించారు.
- టోకు వర్తకులకు కాకుండా దగ్గర్లో ఉన్న గుడి మార్కెట్ వద్ద దీన్ని అమ్మడం జరుగుతుంది.

### కార్యక్రమ ప్రణాళిక :

- బెల్లం మరియు కూరగాయల నిల్వకు అవసరమైన షెడ్ల ఏర్పాటు.
- అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం.
- ఉద్యాన శాఖ వారి సహకారంతో వాహనం ఏర్పాటు చేసుకోవడం.
- వైజాగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్.జి.ఓ ద్వారా కూరగాయలు అమ్మడం.
- రైతు బజార్లలో మార్కెట్ చేయడం
- నిర్మాణంలో ఉన్న మార్కెట్ యార్డులలో అర ఎకరం స్థలం చొప్పున 10 సం॥ లీజుకు తీసుకొని వచ్చే ఏడాది జనవరి నాటికి షెడ్ల నిర్మాణం.

### బెల్లం తయారీ :

- ఒక టన్ను బెల్లం తయారు చేయడానికి 2 టన్నుల చెఱకు అవసరం.
- చెఱకు గడ నుండి తీసిన రసాన్ని మరిగించి కొద్దిగా సోడియం కార్బోనేట్ కలిపి గడ్డ కట్టేట్లు చేస్తారు. దీనిని వివిధ అచ్చులలో పోసి గట్టి బెల్లం గడ్డలను తీస్తారు.




**పటం-4.3 : చెఱకు తయారీ విధానం**

### బెల్లం ధర నిర్ధారించడం :

| | |
|---|---|
| బెల్లం ధర | 5000-6000/ టన్నులు |
| చెఱకు సాగు ఖర్చు | రూ॥ 50,000/- |
| సగటు దిగుబడి | 35-40 టన్నులు/ ఎకరానికి |
| ఫ్యాక్టరీలో చెఱకు అమ్మే ధర | రూ॥ 2300/ టన్నుకు |
| బెల్లం నుంచి ఆదాయం | లక్ష రూపాయలు |
| నికర లాభం | 50000/ ఎకరాకు |

### రైతు ఉత్పత్తిదారుల సంస్థల విశ్లేషణ :

ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ షెడ్ల నిర్మాణంలోనూ, ఇతర మార్కెటింగ్ వ్యవస్థలతో అనుసంధానం అవడంలో ఎంతో ముందుంది. కానీ ఖచ్చితమైన వ్యాపార ప్రణాళిక లేకపోవడం వల్ల వనరులను సరిగ్గా వినియోగించుకోలేక పోయేది. కూరగాయల మార్కెటింగ్‌లో ఒక సంస్థ సహకారం అందించినప్పటికీ ఖచ్చితమైన ప్రణాళిక లేకపోవడం వల్ల కూరగాయల మార్కెటింగ్ వ్యవస్థ నిలదొక్కుకోలేదు.


## 5. విజయ నగరం కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శన తేదీ | 21-12-2016 |
| ఉత్పత్తి | కొబ్బరి |
| అధ్యక్షులు | శ్రీనివాస్ |
| సంచాలకుల బోర్డ్ | 5 |
| సభ్యుల సంఖ్య | 1500 |
| పర్యటించిన గ్రామాలు | 15 |
| విస్తీర్ణము | 7500 ఎకరాలు |
| సరాసరి విస్తీర్ణము | 5 ఎకరాలు |
| ప్రాంతం | పుసపటిరీగ |




పటం-5.1 : పూసపాటిరేగ ఉత్పత్తిదారుల సంస్థ స్థలం

### కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ మూడంచెల నమూనా :




సంస్థ, సమాఖ్య మరియు కంపెనీల విధులు ఒకే విధంగా ఉంటాయి. విధి నిర్వహణ పరిధి మాత్రము మారుతుంది.

**నమోదు ప్రక్రియ :** సంస్థగా - 2013

సమాఖ్యగా - 2014

38 సంస్థల నమోదు-1200 మంది రైతులు. మరొక పది సంస్థలు నమోదుకు తయారుగా ఉన్నాయి.

**అధ్యక్షులు :** శ్రీనివాస్-జమీందారు కుటుంబానికి చెందిన ఈయన గత కొద్ది సంవత్సరాల నుండి కొబ్బరి విస్తీర్ణం పెరగటానికి చాలా వరకు దోహదపడ్డారు.

ఈ ప్రాంత రైతులు దాదాపు 1/2 ఎకరా నుండి 600 ఎకరాల వరకు విస్తీర్ణం కలిగి ఉన్నారు.

**కార్యక్రమాలు :**

- హుదూద్ తుఫాను ఈ ప్రాంతంలోని కొబ్బరి పంటను కోలుకోని నష్టం కలిగించిన తరువాత ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ నమోదు కాబడింది.
- కొబ్బరి అభివృద్ధికి అవగాహణ సదస్సుల నిర్వహణ
- కొబ్బరి అభివృద్ధి సంస్థ నుంచి రాయితీలు నేరుగా కొబ్బరి రైతులకు అందించుట.
    - o ప్రభుత్వ రాయితీలను నేరుగా రైతులకు అందించుట
    - o **వివిధ ఇన్‌పుట్లను రైతులకు ఉదారంగా అందించుట :** కొబ్బరి అభివృద్ధి సంస్థ ప్రతి రైతుకు ఉదారంగా 1 హెక్టారుకు సరిపడా ఎరువులను అందించుట. 18 సంస్థలకు నేరుగా అందించటం జరిగింది. ఇంకా 20 సంస్థలకు అందించాల్సి ఉంది.
    - o కొబ్బరి విస్తీర్ణం విస్తరణ

**కొబ్బరి మార్కెట్ :** ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లో ఈ మార్కెట్‌లు ఉన్నాయి. ఇక్కడ ధర 30 రూ॥కంటే ఎక్కువ లభిస్తుంది.

రాయిపూర్, కోల్‌కత్తా మరియు ముంబయి మార్కెట్‌లు దేశంలో పెద్ద మార్కెట్‌లు. ఇక్కడ ధర 26-30 రూ॥ వరకు ఉంటుంది.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుల అనుభవం ప్రకారం పుసపాటిరీగ మండలంలో దాదాపు 2700 ఎకరాల కొబ్బరి విస్తీర్ణం ఉంది. ఉద్యానశాఖ వారి రికార్డుల ప్రకారం 2371 అని ఉన్నప్పటికీ.

**పంట వివరాలు :** విజయనగరం కొబ్బరిని చాలా ఎక్కువగా నీళ్ళ బోండంగా ఆదరణ లభించింది, అమలాపురం కొబ్బరితో పోల్చి చూసినపుడు.

| | |
|---|---|
| **రకాల ఆదరణ** | ఈస్ట్ కోస్ట్ టాల్ |
| **ధర** | రూ॥ 8-10/ కాయ |
| **రైతు ఆదాయం** | రూ॥ 50,000/ ఎకరా/ సంవత్సరం |
| **మొక్కల ధర** | రూ॥ 280/ మొక్క |
| **ఎకరాకు కావలసిన మొక్కలు** | రూ॥ 50/- |
| దాదాపు ఎకరాకు, నెలకు 500 కొబ్బరిని రాయపూర్ మరియు మహారాష్ట్రకు పంపించడం జరిగింది. | |
| కూలీల కొరత కారణంగా కొబ్బరిని రైతులు కాకుండా వ్యాపారులు చెట్టు నుండి కోయటం జరుగుతుంది. | |

తక్కువ కూలీల అవసరం దృష్ట్యా వ్యవసాయ పంటల విస్తీర్ణం తగ్గి కొబ్బరి విస్తీర్ణం పెరుగుతుంది.

**భవిష్యత్తు అవరోధాలు :**

కొబ్బరి ద్వితీయ ఆదాయ వనరుగా ఉండటం వలన, రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించి దాని ఉత్పత్తిని పెంచే కార్యక్రమాలు అవలంబించే అవకాశం తక్కువ గనుక రైతులకు రాయితీలను మరియు ప్రభుత్వ పథకాలను అందించి కొబ్బరి దిగుబడులను పెంచవలసిన అవసరం ఉన్నది.

**కొబ్బరి పీచు యూనిట్ :**

రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు ఒక యూనిట్‌ను నడపటం జరుగుతుంది. దీనిలో 3 విభాగాలు ఉన్నాయి. ఇవి గత 12 సంవత్సరాలుగా పని చేస్తున్నాయి. 40 కి. మీ. వ్యాసార్ధంలో ఉన్న వివిధ గ్రామాలలోని రైతుల నుండి కొబ్బరి పీచుని సేకరించి దీని నుండి వివిధ ఉప ఉత్పత్తులు తయారు చేస్తున్నారు.

ఈ సంస్థ కొబ్బరి పీచును రూ॥ 0.25/- కాయ ధరకు సేకరించి దాని నుండి కొబ్బరి పీచుతో మాట్రిసెస్‌ను తయారు చేస్తారు. సరాసరిన ఒక రోజుకు 40,000 కొబ్బరికాయలను సేకరిస్తారు.

కొబ్బరి తాళ్ళు, మాట్రిసెస్ తయారు చేసిన తరువాత మిగిలిన కొబ్బరి పిప్‌ను ఇటుక తయారీకి వాడతారు. కొబ్బరి కాళ్ళ పట్టాలు అనేవి ప్రధానంగా తయారు చేసే ఉత్పత్తులైనప్పటికీ, ప్రస్తుత కాలంలో ఉన్న కూలీల కొరత కారణంగా దీనిని నిలిపివేయటం జరిగింది.

**ఈ మొక్క ఇండస్ట్రీ మొత్తం విలువ :** 1 కోటి


ఈ మొక్క అధ్యక్షులు గత నాలుగు సంవత్సరాలుగా కొబ్బరి నర్సరీని నడుపుతున్నారు. దీనిలో ప్రస్తుతం దాదాపు 30,000 వరకు కొబ్బరి మొక్కలు ఈస్ట్ కోస్ట్ టాల్ రకం లభిస్తున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ పథకాలైన MNREGS వంటి పథకాల కారణంగా కొబ్బరి కాయలు కోయటానికి కూలీల కొరత అధికంగా ఉన్నది.

**విశ్లేషణ :**

పంట అభివృద్ధి మరియు మార్కెట్ అనుసంధానం విషయంలో ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇంకా పూర్తిస్థాయిలో పని చేయవల్సిన అవసరం ఉన్నది. ఈ సంస్థ ఏ విధంగా నడపాలో అనే ప్రణాళిక లోపించినట్టు అనిపిస్తుంది. ప్రస్తుతం కొబ్బరి అమ్మకపు ధర లాభదాయకంగా ఉండుట వలన ప్రభుత్వ పథకాలను, సబ్సిడీలను రైతుకు అందించడంతో సరిపెట్టుకుంది. ఈ సంస్థ పూర్తిస్థాయి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. కొబ్బరి నాణ్యత, దిగుబడులను పెంచి కొబ్బరి సాగును లాభదాయకంగా చేయాలి.

## ౬. చేతన వేరుశనగ ఉత్పత్తిదారుల సంస్థ, కొత్తపట్నం.

| | |
|---|---|
| సందర్శన తేదీ | 17-01-2017 |
| ఉత్పత్తి | వేరుశనగ మరియు చేపలు |
| చైర్మన్ | యలమంద |
| అధ్యక్షులు | ఉమాదేవి |
| సంచాలకుల సంఘం | 6 |
| సభ్యుల సంఖ్య | 60 |
| గ్రామాల సంఖ్య | 3 |
| సరాసరి విస్తీర్ణం | 1-2 ఎకరాలు |
| విస్తీర్ణం | 100 ఎకరాలు |
| ప్రాంతం | కొత్తపట్నం, ఒంగోలు |




పటం–6.1 : కొత్తపట్నం ఉత్పత్తిదారుల సంస్థల స్థలం




**పటం–6.2 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క కార్యాలయం**

**అనుబంధ ఎన్.జి.ఓ:** ఎఫర్ట్ (Effort)

**స్వచ్ఛంద సంస్థ సమన్వయ కర్త:** ఉమాదేవి

## ముఖ్య ఉద్దేశ్యం :

పంటల మార్పిడి ద్వారా పంటల నాణ్యత పెంచడం మరియు మార్కెట్ అనుసంధానం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయం లాభసాటిగా చేయుట.

## సంస్థ విధినిర్వహణ స్ట్రక్చర్ :


చైర్మన్, 6 మంది డైరెక్టర్లు (10 మందికి ఒకరు), సి.ఇ.ఓ (డైరెక్టర్ల ద్వారా నియమించిన వారు), 12 ప్రోత్సాహకదారులు (ప్రతి 5 మందికి ఒకరు)




**పటం–6.3 : సంస్థ నిర్మాణం**

**విధులు మరియు బాధ్యతలు :**

- **చైర్మన్ :**
  - o అన్ని కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరిగే విధంగా పర్యవేక్షణ
  - o నెలవారీ జరిగే వివిధ కార్యక్రమాలకు అధ్యక్షత వహించి కార్యాచరణ రూపొందించటానికి సలహాలు తీసుకొనుట
- **డైరెక్టర్/ దార్శనికులు :** వివిధ కార్యక్రమాలలో పాల్గొనుట మరియు నిర్ణయాలు తీసుకొనుట, సమస్యను పరిష్కరించుట మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేయుట.
- **సి.ఇ.ఓ :**
  - o బోర్డు మరియు సభ్యుల నిర్ణయాలను అమలు చేయుట.
  - o నిర్దేశించిన నిర్ణయాల మేరకు వివిధ కార్యక్రమాలు చేపట్టుట.
- **ప్రోత్సాహకదారులు :** గ్రామాలలో రైతులతో కలిసి పని చేస్తూ, రైతు ఉత్పత్తిదారుల సంస్థను ప్రోత్సహించడం.
- **ఎఫర్ట్ (Effort) :** రైతు ఉత్పత్తిదారుల సంస్థకు సమన్వయ కర్తను అందించి సంఘానికి వివిధ కార్యక్రమాలలో సహాయం అందించుట.
- **ప్రాథమిక విధులు :** 3 ప్రధాన విధులు




**పటం-6.4 : విధులు**

**నాణ్యత అభివృద్ధి:** ప్రకాశం జిల్లాలో వర్షపాతం తక్కువ మరియు తక్కువ సారవంతం గల నేలలు కాబట్టి దిగుబడులు, ఆదాయం తక్కువ మాత్రమే లభిస్తున్నాయి. ఇసుక నేలలు కాబట్టి నీటిని తక్కువగా పట్టుకుంటుంది. గత 20 సంవత్సరాలుగా వేరుశనగను సాగు చేయటం జరుగుతుంది. కాబట్టి నేల కోత అధికంగా ఉన్నది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రస్తుతం సాంప్రదాయేతర పంటగా స్వీట్ కార్న్‌ను ప్రదర్శనా క్షేత్రాల ద్వారా నిర్వహించటం జరుగుతుంది. అదే విధంగా శాస్త్రవేత్తలతోచర్చించి మంచి రకాల విత్తనాలను రైతులకు అందించుట మరియు సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే విధంగా పని చేస్తుంది.

**నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్‌ను ప్రోత్సహించుట :**

రైతు ఉత్పత్తిదారుల సంస్థ నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్‌ను పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తుంది. పంచగవ్య మరియు బ్రహ్మాస్త్రం వంటి వివిధ ఉత్పత్తులను రైతులు ఉపయోగించే విధంగా ప్రోత్సహించటం జరుగుతుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ సి.ఇ.ఓ గారు ఈ ఉత్పత్తులను అమ్మే షాపులను స్వయంగా నిర్వహిస్తున్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆఫీసులోఈ ఉత్పత్తులను ఉంచి అమ్మినవారికి కమీషన్ కూడా ఇవ్వటం జరుగుతుంది. యన్.పి.యమ్. పద్ధతులపై ప్రదర్శనా క్షేత్రాన్ని స్వయంగా ఒక డైరెక్టర్ పొలంలో ఏర్పాటు చేయటం జరిగింది.




పటం–**6.5** : ఎన్.పి.ఎమ్ మరియు వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు సి.ఇ.ఓ చేత చార్టు మరియు బ్యానర్లు



పటం–**6.6** : రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎన్.పి.ఎమ్ డెమో ప్లాట్

**యంత్రాలు అద్దెకు ఇచ్చుట :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థకు 2 స్ప్రేయర్స్ అద్దెకు ఇచ్చేందుకు ఉన్నాయి. వీటిని సభ్యులకు రూ॥100 చొప్పున, సభ్యులు కాని వారికి రూ॥ 150 చొప్పున అద్దెకు అందించటం జరుగుతుంది. అదే స్ప్రేయర్ బయట దాదాపు 200 రూపాయల వరకు అద్దెకు లభిస్తుంది. ఈ సంస్థ వద్ద ఉన్న ప్లాస్టిక్ క్రీట్స్‌ను రైతులు అవసరమైనప్పుడు ఉచితంగా ఉపయోగించుకోవచ్చు. ఈ కార్యక్రమం 2016 రెండవ అర్ధ సంవత్సరంలో ప్రారంభించారు కావున 2017 ఆర్థిక సంవత్సరం చివరలో సంవత్సర కార్యక్రమాలను అంచనా వేయాలి.



**పటం–6.7 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా అద్దెకు ఇవ్వబడిన స్ప్రేయర్.**

## పంట వివరాలు :

| | |
|---|---|
| సమయం | సంవత్సరానికి రెండు సార్లు అక్టోబర్– ఫిబ్రవరి మరియు మే నుండి ఆగష్టు |
| దిగుబడి | 30–36 బస్తాలు/ ఎకరాకు |
| ఇన్ పుట్ల ఖర్చు | రూ॥ 50,000 (లాండు లీజుతో కలుపుకొని) |
| లాండ్ లీజు కాస్ట్ | రూ॥ 30,000 ఎకరాకు (రూ॥ 15000/ పంట కాలంనకు) |
| అమ్మకపు ధర | రూ॥ 1800/ బస్తా=54,000/ ఎకరాకు |
| గరిష్ట లాభం | రూ॥ 10,000/– |
| కనిష్ట లాభం | రూ॥ 4,000/– |

సమీప దూరంలో మార్కెట్ లేకపోవటం వలన దళారులు గ్రామాల్లోకి వెళ్లి ఉత్పత్తిని కొనటం జరుగుతుంది. రైతులు దళారులపై ఆధారపడటం వలన ఆ అవకాశాన్ని వినియోగించుకొని దళారులు అతి తక్కువ ధరకు ఉత్పత్తిని కొనుక్కొని మోసగించటం జరుగుతుంది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆర్థిక వివరాలు :

- **మూలధన భాగం మొత్తం :** రూ॥ 45,000/-
- **మూలధన వ్యయం :** రూ॥ 500-1000 ప్రతి సభ్యునికి
- **యంత్రాల అద్దె వలన ఆదాయం :** రూ॥ 8000 నెలకు

## భవిష్యత్తు అవరోధాలు :

- ఈ ప్రాంతంలో ప్రధానంగా సన్నకారు రైతులు ఎక్కువ. వారు పూర్తిగా వ్యవసాయమే బ్రతుకు తెరువుగా ఉన్నారు. వేరుశనగ పంటలో రిస్క్ తక్కువ కాబట్టి ఈ పంటను ఎంపిక చేసుకొని సాగు చేయటం జరిగింది. శాస్త్రవేత్తలు మరియు ఇతర భాగస్వాములు నిరంతరంగా సూచనలు ఇచ్చినప్పటికీ సాంకేతిక అవలంబన చాలా నెమ్మదిగా జరుగుతుంది.
- రైతులు చైతన్యవంతులైనప్పటికీ స్వచ్ఛంద సంస్థను నమ్మి మూల ధనం జమ చేయటంలో చాలా నెమ్మదిగా వ్యవహరిస్తున్నారు. అందువలన రైతులకు అవగాహన కల్పించటం అనేది కష్టతరంగా అవుతుంది.

# 7. ఆంజనేయ రైతు ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శన తేదీ | 23-01-2017 |
| ఉత్పత్తి | దానిమ్మ, వాటర్ మిలన్, మస్క్ మిలన్, ద్రాక్ష, అరటి మరియు టమోటా |
| అధ్యక్షులు | భాస్కర్ |
| డైరెక్టర్ల బోర్డు | 10 |
| సభ్యుల సంఖ్య | 600 |
| గ్రామాల సంఖ్య | 60 (జిల్లా అంతరంగా) |
| విస్తీర్ణం | 5000 ఎకరాలు |
| సరాసరి విస్తీర్ణం | 10 ఎకరాలు (నీటి వసతిని కారణంగా రైతులు కొంత భూ భాగం మాత్రమే సాగు చేస్తున్నారు) |
| ప్రాంతం | కట్నీ కాల్వ, అనంతపురం |




పటం-7.1 : అంజనేయ ఉత్పత్తిదారుల సంస్థల స్థలం





పటం-7.2 : ఎ) అనంతపురం రైతు బజారులో రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయం,

బి) కట్నీ కాల్వలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయం

**సరాసరి విస్తీర్ణం (డైరెక్టర్లది) : 50 ఎకరాలు**

**ముఖ్య ఉద్దేశ్యము :** రైతులను మార్కెట్‌తో అనుసంధానం చేసి అత్యధిక లాభదాయకం చేయటం. వనరులను అతి తక్కువ ధరకు అందుబాటులో ఉంచటం ద్వారా సాగు ఖర్చు తగ్గించటం.

**సంస్థ కార్యనిర్వాహక పటం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యక్రమాలను మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ల బృందం సహాయంతో పర్యవేక్షిస్తారు.




**పటం-7.3 : సంస్థ నిర్మాణం**

**విధులు :** 3 ప్రధాన విధులు

- **విజ్ఞాన యాత్ర :** 4 రైతులను చెల్డిగానిపల్లెకు విజ్ఞాన యాత్రగా తీసుకుపోవటం జరిగింది. ఈ నలుగురిని కోయంబత్తూరు కూడా తీసుకుపోవటం జరుగుతుంది.

- **మార్కెట్ అనుసంధానం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతు బజారులో ఒక షాపును ప్రారంభించారు. దీని వలన రోజు దాదాపు 20 రూ॥ వరకు రైతు ఆదా చేసుకొని వారి ఉత్పత్తులను వారే అమ్ముకొని అదనపు ఆదాయం సాధిస్తున్నారు. ఈ షాపును రైతుబజారు వారు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు ఎటువంటి రుసుము లేకుండా ఇవ్వటం జరిగింది.

  వాల్ మార్ట్, బిగ్ బాస్కెట్, స్పెన్సర్ వంటి పెద్ద సంస్థలు నేరుగా రైతుల నుండి ఉత్పత్తులను సేకరిస్తున్నారు. ఒక్కొక్కరు దాదాపు 250 కిలోల వరకు సేకరిస్తున్నారు. ఈ సంస్థలు అన్నీ కలసి ఒకేసారి దాదాపు 1 టన్ను వరకు సేకరించటం జరుగుతుంది. వారు తూనికలు, కొలతల విషయంలో జాగ్రత్తగానే వ్యవహరించి రైతులు మోసపోకుండా చూస్తున్నారు. అంతే కాకుండా వారు ఉత్పత్తి నాణ్యతను అభివృద్ధిపరచడానికి సూచనలు కూడా చేయటం జరుగుతుంది. కేవలం కూలీల ఖర్చు మాత్రమే రైతులపై అదనపు భారం పడుతుంది. ఈ సంస్థలు ఉత్పత్తులను సేకరించడానికి ముందు రైతు పొలంను సందర్శించి, నాణ్యతను తెలుసుకొని, కొనటానికి సమ్మతిని తెలియజేస్తారు. ఉత్పత్తిని అమ్మిన తరువాత నేరుగా రైతు ఖాతాలోనికి డబ్బు జమ చేయటం జరుగుతుంది.

  ఈ రకమైన వ్యవహారం గత కొంత కాలంగా కొనసాగుతుంది. దీనిని రైతు ఉత్పత్తిదారుల సంస్థ తరపున నడిపించవలసి ఉంటుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనుసంధాన సంస్థగా వ్యవహరించుట వలన అన్ని సంస్థలు రైతులతో సత్సంబంధాలను నెలకొల్పుట తేలిక అవుతుంది.

- **వనరుల విక్రయ కేంద్రం :** సాధారణంగా మార్కెట్‌లో వ్యవసాయ వనరులను అత్యధిక ధరకు అమ్మటం వలన రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పోవటం జరుగుతుంది. ఈ ఖర్చును తగ్గించే ఉద్దేశ్యంతోనే ప్రధానంగా ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థను స్థాపించటం జరిగింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇంకా లైసెన్సు మరియు ఒక స్టోరును స్థాపించవలసి ఉన్నది.

**పంటల వివరాలు :** అనంతపురం జిల్లాలో స్వల్పకాలిక పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. దాదాపు 40 శాతం నేలలో దానిమ్మ, అరటి మరియు ద్రాక్ష వంటి పంటలను పండిస్తున్నారు. 60 శాతం పంట భూమిలో వాటర్ మిలన్ మరియు టమోటా వంటి పంటలను పండించటం జరుగుతుంది. ఉద్యానపంటలకు వనరుల ఆవశ్యకత అధికంగా ఉండటం వలన, నీటి లభ్యత చాలా తక్కువగా ఉండటం వలన పూర్తిగా 100% ఇజ్రాయిల్ (డ్రిప్) సూక్ష్మ సేద్యం అవసరం.

- **పంట కాలం :** మార్చి–జనవరి

- **పంట మార్కెట్ :** ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగు అధికంగా ఉండటం వలన రిలయన్స్ మరియు వాల్‌మార్ట్ వంటి సంస్థలు రైతుల దగ్గర నుండి ఉత్పత్తులను సేకరిస్తున్నారు.

- **అరటి – అరటికాయ**

| | |
|---|---|
| సమయం | మార్చి– జనవరి |
| అమ్మకపు ధర | రూ॥ 17,000/ టన్ను (కమీషన్ ఏజంట్‌కు అమ్మటం, కమీషన్ మరియు రవాణా ధర కలిపి) |
| ఎకరాకు చెట్లు | 1200 |
| దిగుబడి | 35 టన్నులు/ ఎకరాకు |
| ఆదాయం | రూ॥ 5,95,000/ ఎకరాకు |

- **వాటర్ మిలన్:** ఇది 3 నెలల్లో పండే పంట. వాటర్ మిలన్‌కు మల్చింగ్ షీట్ కప్పి పండించటం వలన పురుగులు, తెగుళ్ల నుండి పంటను కాపాడటమే కాకుండా నీటిని ఆదా చేయటానికి ఉపయోగపడుతుంది.

వాటర్ మిలన్ వ్యాపారంలో మధ్యవర్తుల చేతివాటం కనిపిస్తుంది. ఈ ఉత్పత్తులను సాధారణంగా హైదరాబాదు గానీ, బెంగుళూరు గానీ పంపించటం జరుగుతుంది. మధ్యవర్తుల చేతివాటం కారణంగా రైతులక గిట్టుబాటు ధర లభించదు.

| | |
|---|---|
| అమ్మకపు ధర | రూ॥ 6/ కిలో |
| ఆదాయం | రూ॥ 90,000/ ఎకరాకు |
| దిగుబడి | 15 టన్నులు ఎకరాకు |
| వనరుల ఖర్చు | రూ॥ 60,000/ ఎకరాకు |

వాటర్ మిలన్ పంట నాటిన 55 నుండి 70 రోజుల తరువాత కాడలను ఇస్తుంది.

బెంగుళూరు, హైదరాబాద్ మరియు విజయవాడ అనేవి దగ్గరలో పెద్ద మార్కెట్లు. వాటర్ మిలన్ మరియు మస్క్‌మిలన్ ఎకరాకు 300 గ్రాముల విత్తనాలు సరిపోతాయి. వివిధ కంపెనీల విత్తనాలు రూ॥ 25,000 నుండి 1 లక్ష వరకు ధర ఉంటుంది. ఈ పంట సాగు ఖర్చు అధికం, అదే విధంగా ఆదాయం కూడా అధికంగానే ఉంటుంది.

- **మస్క్ మిలన్ (ఢిల్లీ రకం) :**

| | |
|---|---|
| దిగుబడి | ఎకరాకు 25 టన్నులు (ఈ పంట పూర్తిగా ఢిల్లీ పంపించబడుతుంది.) |
| రవాణా ఖర్చు | రూ॥ 15/ కిలో |
| ఈ పంటలో అధిక ఆదాయం రావటం లేదా నష్టం రావటం జరుగుతుంది. | |

- **టమోటా :** మార్కెట్లో టమోటాకి ఉన్న డిమాండ్ ఆధారంగా పంటను పండిస్తారు. ఈ ప్రాంతంలో వివిధ టమోటా సేకరణ కేంద్రాలు ఉండటం వలన ఎక్కువ మంది రైతులు ఈ పంటను పండిస్తారు. వేలం ద్వారా టమోటా విక్రయాలు జరిగినప్పటికీ వ్యాపారులు గుత్తగా మారి రైతులను నష్టపరచటం జరుగుతుంది.

| | |
|---|---|
| అమ్మకపు ధర | రూ॥ 17/ కేజీ |
| నారు ధర | రూ॥ 50 |
| ఎకరాకు కావలసిన నారు సంఖ్య | 12, 000 |
| ఎకరాకు ఖర్చు | రూ॥ 60000/ ఎకరాకు |
| కూలీల ఖర్చు | రూ॥ 50 |
| రవాణా ఖర్చు | రూ॥ 10 |
| వ్యాపారి కమీషన్ | రూ॥ 25 |
| ఎరువులు, పురుగు మందుల ఖర్చు | రూ॥ 50,000 |
| దిగుబడి | ఎకరాకు 50 టన్నులు |
| ఆదాయం | 17×1000×50=రూ॥ 8,50,000/- |
| నికర లాభం | రూ॥ 2,00,000/- |

- **ద్రాక్ష:** ద్రాక్ష మార్కెట్ ఈ ప్రాంతంలో పెద్ద సమస్య. దగ్గరలో ఉన్న బెంగుళూరు, హైదరాబాదు, చెన్నైలలో ద్రాక్షకు అంత గిరాకీ లేదు. కావున రైతులు ద్రాక్షను మధ్యవర్తులకు అమ్మటం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన పంటల మార్కెట్ పెద్ద సమస్య.

| | |
|---|---|
| జీవిత కాలం | 30 సంవత్సరాలు |
| అమ్మకపు ధర | రూ॥ 25-40/కిలో |
| పంట నాటిన 1½నుండి కాపు వస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కోత కోయాలి | |

- దానిమ్మ:

| | |
|---|---|
| జీవితకాలం | 30 సంవత్సరాలు |
| దిగుబడి | 4-6 టన్నులు |
| అమ్మకపు ధర | రూ॥ 400/ 10 కిలోలు |
| మధ్యవర్తులకు అమ్మినపుడు ఒక పండు కనీస బరువు 250 గ్రా॥ ఉండేటట్లు చూస్తారు | |

**చరిత్ర :** ఎరువులు, పురుగుమందుల వంటి వనరులను వ్యాపారులు 25% అధిక ధరకు అమ్మటం వలన చిన్న రైతులు చాలా వరకు నష్టపోవటం జరుగుతుంది. అదే వ్యాపారులు పెద్ద రైతులు అధిక మొత్తంలో కొన్నప్పుడు ధరలను తగ్గించి అమ్మటం వలన పెద్ద రైతులు లాభపడుతున్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో 40 మంది దానిమ్మ రైతులు కలిపి ఒకేసారి మార్కెట్‌లో ఈ వనరులను కొనటం వలన ధర తగ్గుతుంది. ఈ విధంగా రైతులు కో ఆపరేటివ్ వ్యవసాయం వైపు మొగ్గు చూపటం ప్రారంభమైంది.

తరువాత, రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతు బజార్‌లో ఒక కార్యాలయంను తెరిచినారు. అదే విధంగా ప్రధాన కార్యాలయంను అనంతపురం నుండి 7 కిలో మీటర్ల దూరంలోని కట్నీకాల్వలో 1 ఎకరా విస్తీర్ణంలో ప్రారంభించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతుబజారులోని ఒక విక్రయ కేంద్రం ద్వారా రైతుల ఉత్పత్తులను అమ్మటం ప్రారంభించారు. దీని వలన రైతులకు ప్రతిరోజు ఒక కిలోకు 2 రూపాయలు ఆదా అయ్యింది.

ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చాలా మంది పెద్ద రైతుల ద్వారా స్థాపించబడింది కాబట్టి అందరితో మంచి అనుసంధానం ఉన్నది. ఈ ప్రాంత నాయకుడు శ్రీ. దివాకర్ రెడ్డి గారు, పార్లమెంటు సభ్యులు మరియు ఎమ్.ఎల్.సి. గారికి ఈ సంస్థ పై ఆసక్తి ఉండటం వలన దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఈ సంస్థకు సహాయం అందించడానికి ఉత్సాహంగా ఉన్నారు.

అదే విధంగా నాబార్డ్, ఎ.జి.ఎమ్ గారు ఈ సంస్థలకు సహాయం అందించడానికి ఉత్సాహంగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సంస్థలు ప్రాథమిక దశలో ఉన్నాయి కాబట్టి భవిష్యత్తులో బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం పొందే ప్రణాళికలో ఉన్నాయి. ఈ సంస్థ మార్కెట్‌కి సంబంధించి చాలా పని చేసి ఉన్నది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆర్థిక విషయాలు :

భాగస్వామ్య పెట్టుబడిగా ఒక్కొక్క రైతు నుండి రూ॥ 1000 చొప్పున 300 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ షేర్ విలువ రూ॥ 10 చొప్పున అమ్మటం జరిగింది. కొంత మంది రైతులు రూ॥ 10000 వరకు కూడా పెట్టి షేర్‌లను కొనటం జరిగింది.

ప్రస్తుతం ఆ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉద్యాన శాఖ నుండి నిధుల విడుదల కోసం ఎదురుచూస్తున్నది.

## భవిష్యత్తు ప్రణాళిక :

- ప్రస్తుతం సభ్యులను నమోదు చేసుకొని గుర్తింపు కార్డులను ఇవ్వటం జరిగింది.
- ఒక ఎరువుల దుకాణం మరియు కూరగాయల విక్రయ కేంద్రం ఏర్పాటుకు మరియు పెద్ద కార్పోరేట్ సంస్థలతో పని చేయటానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నది.
- ఒక ఎకరా విస్తీర్ణంలో నెలకొల్పిన ఆఫీస్‌లో ఉత్పత్తుల సేకరణ మరియు గ్రేడింగ్ కొరకు ఒకషెడ్ నిర్మాణం చేసేందుకు ప్రణాళిక తయారు చేసారు.

## భవిష్యత్తు సవాళ్లు :


- అనంతపురం రైతులు నిర్ణయం తీసుకోవడానికి మరియు డబ్బులు ఖర్చు చేయడానికి వెనుకాడరు. అయినప్పటికీ ఆర్థిక స్థోమత తక్కువ.
- ఉద్యానశాఖ మరియు అధికారులు చాలా ఔత్సాహికంగా ఉన్నప్పటికీ గ్రామ స్థాయిలో పని చేస్తున్న అధికారులలో ఉత్సాహం మరియు అవగాహన లోపం వలన ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. కొంత మంది అధికారులు మాత్రం సహాయం అందిస్తున్నారు. కావున ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ నిధుల విడుదల నెమ్మదించింది.
- కోత సమయంలో దళారులు రైతులు చెప్పిన సమయంలో కాకుండా ఆలస్యం చేయటం జరుగుతుంది. తదుపరి ఆలస్యంగా రైతుల వద్ద నుండి ఉత్పత్తులను తక్కువ ధరకు స్వీకరిస్తారు.

# 8. చిన్న ఓగిరాల కూరగాయల రైతు ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శన తేదీ | 16/10/2016 నుండి 17/10/2016 |
| కూరగాయలు | దొండకాయలు, క్యాబేజీ, కంద |
| నిర్వహణ సంచాలకులు | శివాజీ |
| నిర్వాహక సంఘం | 10 |
| నిర్వహణ సభ్యుల సంఖ్య | శాశ్వత సభ్యులు-11, సమయానుగుణ సభ్యులు-250 |
| నిర్వహిస్తున్న సభ్యులు | 2 (చిన్న ఓగిరాల, పెద్ద ఓగిరాల) |
| రైతు ఉత్పత్తిదారుల సంఘంలో విస్తీర్ణం | శాశ్వత విస్తీర్ణం-40 ఎకరాలు, సమయానికి-300 ఎకరాలు |
| సరాసరి విస్తీర్ణం | 1 ఎకరా |
| ప్రదేశాలు | చిన్న ఓగిరాల |


**ముఖ్య ఉద్దేశ్యం :** రైతులు ఉత్పత్తులను అమ్ముటకు ఒక సుస్థిరమైన స్థలము/ ప్రదేశము ఏర్పాటు చేయడానికి మరియు రైతులకు నికర ఆదాయం పెంచుట.

**ప్రదేశము :** ఉయ్యూరు దగ్గర విజయవాడ నుండి మచిలీపట్నంనకు వెళ్ళే హైవే దగ్గర




**పటం-8.1 : చిన్న ఓగిరాల ఉత్పత్తిదారుల సంస్థల స్థలం**

**ప్రాథమిక విధులు :** రైతులు ఉత్పత్తులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యాలయంలో ఇస్తారు. ఇచ్చిన ఉత్పత్తులను తూకం వేసి విజయవాడలో గల రైతు బజార్లకు గానీ, మార్కెట్లలో వేలం వేయుట ద్వారా విక్రయించి వచ్చిన లాభాన్ని సభ్యులు అందరికీ సమానంగా పంపకం చేస్తారు.




**పటం-8.2 : రైతు చెల్లింపు విధానం.**

ప్రస్తుతం 4-5 గురు రైతులు తరచుగా దొండకాయలను కాలం కాని కాలంలో పండించి సుమారు 30 టన్నులు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు ఇస్తున్నారు. నూతనంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసినపుడు, మార్చి 2016లో ఎక్కువ మంది క్యాబేజీ పంట పండించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా అమ్మించడం జరిగింది. ఆ సమయంలో సుమారుగా 150 టన్నులు క్యాబేజీ మార్కెటింగ్ చేసి సుమారుగా 50,00,000 (యాభై లక్షల రూపాయలు) రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సంపాదించారు. ఇలా చేయడం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థకు కూడా సుమారుగా రూ॥ 50,000/- ఆదాయం వచ్చింది.

## రైతుల రశీదు :

10 బస్తాలు పంపించాడు

490 కిలోలు - 12/- కిలో (1 యూనిట్ = 10 కిలోలు)

మొత్తం : రూ॥5,880/-

రుసుము (10%) = రూ॥588/-

కూలీలు (10/ బస్తా) = రూ॥100/-

అనుబంధ ఖర్చు (రూ॥ 1.5/ బస్తా) : రూ॥15/-

ఆశీలు (6/ బస్తా) : రూ॥60/-

అద్దె (రూ॥ 30/ బస్తా) : రూ॥300/-

మొత్తం ఖర్చు : రూ॥1063/-

రైతుకి వచ్చే డబ్బు : రూ॥5880 - రూ॥1063 = రూ॥4817/-

## కాలానుగుణంగా చేపట్టిన కార్యక్రమము :

| సంవత్సరం | ప్రముఖ అంశాలు | సవాళ్ళు |
|---|---|---|
| 2015 | రైతు ఉత్పత్తిదారుల సంస్థ రిజిష్టరు చేయుట | రైతు ఉత్పత్తిదారుల సంస్థ పైన చాలా మంది రైతులకు విశ్వాసం లేదు. అలాగే ఈ సంస్థలోని వారు ఒక కమీషన్ ఏజంటుగా చేస్తున్నారు. అలాంటి ఉత్పత్తులకు విలువ జోడించలేకపోవుట |
| | చాలా మంది రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో చేరుటకు మొదటి వారం ఉత్సాహం చూపించారు | |
| | అందులో 10మంది రైతులు సభ్యులు అయ్యారు | |
| 2016 | 10 మంది శాశ్వత రైతులు నడుపుట | విశ్వసనీయత ఇప్పటికీ సందేశాత్మకం |
| | కాలానుగుణంగా 100 రైతులు వారి యొక్క ఉత్పత్తులను తెచ్చుట | |
| | మిగిలిన సమయంలో శాశ్వత సభ్యులు క్రియాశీలంగా ఉన్నారు. | |

**సవాళ్ళు మరియు అధిగమించే మార్గాలు :**

- చాలా మంది రైతులు పంట సమయంలో క్రియాశీలంగా వ్యవహరించి మిగిలిన సమయంలో అంతా క్రియాశీలంగా ఉండట్లేదు.
- రైతులకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ పైన విశ్వాసం లేకపోవుట అలాగే ఇది ఒక కమీషన్ వ్యాపారంగా ఉండటం.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా ఎక్కువ లాభం లేకపోవటం. మధ్యవర్తులకు ఈ పద్ధతులు కూడా ఉండటం వలన ఉత్పత్తులకు విలువ జోడించలేకపోవటం, అలాగే తక్కువ విలువ ఆధారిత రేటు రావడం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థతో తరచుగా వ్యాపారం చేయుటకు ఇష్టం చూపడం లేదు.

**చరిత్ర :** కూరగాయలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో 2015 లో రిజిస్టరు చేయించారు. మొదటి వారంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలో చాలా మంది సభ్యులు క్రియాశీలంగా వ్యవహరించారు. కానీ తరువాత రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా పెద్ద లాభాలు లేకపోవడం వలన అంత క్రియాశీలంగా వ్యవహరించుట లేదు. అంతే కాకుండా రైతులు ఉత్పత్తులు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు చేరవేయుటకు ప్రయాణ ఖర్చులు అవడంతో రైతులు ఇష్టం చూపడం లేదు.

**కార్య నిర్వాహక సభ్యుల ఉద్దేశ్యం :** పాలక మండలి అధ్యక్షత మరియు సభ్యులు అందరు భావ సంభేధకులు అయిన 11 మంది సభ్యులలో 4-5గురు మాత్రమే క్రియాశీలకంగా ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో వ్యవహరిస్తున్నారు. 2016 మొదటి సంవత్సర వేసవిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా చాలా ఎక్కువ అమ్మకాలు జరిగాయి. సుమారుగా రూ॥25 లక్షల అమ్మకాలు జరిగాయి. కానీ సభ్యుల అజ్ఞానం కారణంగా బ్యాంకుకు ఎటువంటి సంబంధం లేకుండా నగదు లావాదేవీలు జరిగాయి, అందులో రూ॥10 లక్షలు మాత్రమే రిజిష్టర్‌లో నమోదు అయినది. అందువలన చాలా మంది సభ్యులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో క్రియాశీలకంగా వ్యవహరించలేకపోవడం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థ సరిగ్గా పని చేయలేకపోవడం జరుగుతుంది. దీని వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యులకు తక్కువ లాభాలు వచ్చాయి. సరాసరి లాభం రూ॥ 5000-7500 ఒక నెలకు గిట్టుతుంది. మరలా దీనిలో రూ॥ 2000/- అద్దె, రూ॥ 500 కరెంటు ఖర్చులు అన్నీ పోగారూ॥ 2500-5000 రూపాయలు మిగులుతుంది.

**రైతుల ఉద్దేశ్యం :** రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ మీద ఒక వ్యాపారంగా నమ్మకం లేకపోవడం. రైతులు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఒక మధ్యవర్తిగా చూడటం. అందువలన రైతులు క్రియాశీలకంగా వ్యవహరించలేకపోతిరి. మొదట్లో చురుకుగా వ్యవహరించి తరువాత క్రియాశీలంగా వ్యవహరించడం మానేశారు. రైతులు ఎప్పుడైతే ఎక్కువ పండిస్తే అప్పుడు మాత్రమే రైతు ఉత్పత్తిదారుల సంస్థకు అప్పజెప్పేవారు. అందుకే 10 మంది సభ్యులలో 4-5 గురు సభ్యులు మాత్రమే క్రియాశీలకంగా వ్యవహరించి వారి ఉత్పత్తులు మాత్రమే రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా అమ్మకం జరుపుతున్నారు.

**పంట వివరాలు :**

- **దొండకాయలు :**

| | |
|---|---|
| పంట పండించుటలో అయ్యే ఖర్చు(పిండాన్స్ మరియు తెగులు ఖర్చులు కలుపుకొని) | రూ॥ 2,00,000-2,50,000 |
| పంట సమయం | 2-3 సంవత్సరాలు |
| మొదటి సంవత్సరంలో పంట దిగుబడి (12 నెలలు అయిన తరువాత) | 750 కిలోలు ఎకరాకు |
| రెండవ సంవత్సర పంట | 1 టన్ను/ ఎకరాకు |
| కూలీల ఖర్చు | రూ॥ 120/ మనిషికి=1200/ వారానికి |
| నిర్వహణ ఖర్చు | రూ॥ 1,00,000/- |
| 2014లో రైతు ఉత్పత్తిదారుల సంఘంనకు లాభం | రూ॥ 5,00,000/ ఎకరాకు |
| 2015లో రైతు ఉత్పత్తిదారుల సంఘంనకు లాభం | రూ॥ 4,00,000/ ఎకరాకు |
| లాభం | రూ॥ 2,00,000-2,50,000 |

- కంద పంట:

| | |
|---|---|
| సమయము | మే- నవంబరు (6 నెలలు) |
| విత్తన ఖర్చు | రూ॥ 1,00,000-1,40,000 ఎకరాకు |
| సాగు ఖర్చు | రూ॥ 20,000 ఎకరాకు |
| దిగుబడి | 18-20 టన్నులు ఎకరాకు |
| భూమి కౌలు | రూ॥ 35,000/- ఎకరాకు/ సంవత్సరానికి |
| అమ్మకం విలువ | రూ॥ 2,00,000-రూ॥ 3,00,000/ ఎకరాకు |
| లాభం | రూ॥ 80,000/ 6 నెలలకు |

- క్యాబేజీ:

| | |
|---|---|
| విత్తన కర్చు | రూ॥ 1500/ ఎకరాకు |
| మొదట్లో సాగు ఖర్చు | రూ॥ 3600/ ఎకరానికి |
| కూలీల ఖర్చు | రూ॥ 6000/ ఎకరాకు |
| భూమి కౌలు | రూ॥ 20,000/ ఎకరాకు |
| నారు మడి నుండి ప్రధాన పొలంలోనికి క్యాబేజీ ఉడుపు చేయుట | |
| సెప్టెంబరు-నవంబరు సాగు ఖర్చు | రూ॥ 1500/ ఉడుపుకు |
| | రూ॥ 2500/ కలుపు తీయుటకు |
| జనవరి- మార్చి సాగు ఖర్చు | రూ॥ 3000-5000 ఎరువులకి |
| | రూ॥ 5000 పురుగు మందులకు |
| మొత్తం సాగు ఖర్చు | రూ॥ 25,000 ఎకరానికి |
| | |
| అమ్మకం | రూ॥ 10,000-1,00,000/ ఎకరాకు |
| సాగులో నష్టం | 10% |
| పురుగుల వలన నష్టం | 20% |

**ప్రస్తుత స్థితి :** దొండకాయలు మార్కెట్‌కి సమయానికి తీసుకు రావడం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా ఎక్కువ లాభం చేకూరింది. మొట్ట మొదట సంవత్సరం రైతులు క్రియాశీలంగా వ్యవహరించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధి నిర్వహణలో ఉండేటపుడు క్యాబేజీకి, కందకి మంచి లాభాలు రావటం లేదు. కావున రైతులు క్రియాశీలకంగా వ్యవహరించలేదు.

**రైతుల ఉద్దేశ్యము :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక వ్యాపారవేత్తగా వ్యవహరించినట్లు చేయడం వలన రైతులు ఉత్సాహం చూపించడం లేదు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా కమీషన్ ఏజంట్ లాగా వ్యవహరించడం అలాగే చార్జీలు వసూలు చేయడం వలన రైతులు ఉత్సాహం చూపించడం లేదు. అందువలన చాలామంది రైతుసోదరులు ఇష్టం చూపక పోవడం, ఒక్కో మార్కెటింగ్ సమయంలో చూపించడం జరుగుతుంది.

**ప్రభావితం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థను పారదర్శకంగా చేద్దామనుకున్నారు కానీ అది నిజరూపం దాల్చలేదు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక కమీషన్ ఏజంట్‌గా వ్యవహరించడం, రైతులకు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం వలన రైతులు ఇష్టం


చూపలేదు. అలాకాకుండా రైతుల దగ్గర నుండి సభ్యత్వ నమోదుయ కొరకు రూ॥10 తీసుకోవడం వలన రైతులు వ్యతిరేఖంగా తీసుకున్నారు. కావున రైతు ఉత్పత్తిదారుల సంస్థ పారదర్శకంగా వ్యవహరించి రైతులకు భరోసా కల్పించి మరల విశ్వాసం పొందుటకు ప్రయత్నించాలి.

**భవిష్యత్తు లక్ష్యం మరియు మెరుగైన లాభదాయకత :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు లైసెన్స్ తీసుకొని తక్కువ లాభాలతో అమ్మకం చేసి రైతుల విశ్వసనీయత తెచ్చుకోవడం. ఇలా చేసి పారదర్శకత పెంచాలి. ఇలా చేయడం వలన ఎక్కువ మంది రైతులను/ సభ్యులను ఆకర్షించడానికి అవకావశం ఉంటుంది.

**విధులలో విశ్వసనీయత :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖ్య కార్యనిర్వాహక సభ్యులకి ముఖ్య ఉద్దేశ్యం ఉండటం ముందు చూపుతో ఎరువులు, పురుగు మందుల వ్యాపారం పారదర్శకతతో చేస్తూ రైతుల నమ్మకాన్ని చూరగొని రైతులను ఆకర్షించి పారదర్శకతతో వ్యాపారం చేయాలి.

**ముఖ్య విషయాలు :**కూరగాయల వ్యాపారం అనిశ్చితంగా ఉంటుంది కాబట్టి విలువ జోడింపు అమ్మకం చేయడం వలన రైతుకు మరియు కొనుగోలుదారులకు నష్టం జరగదు. ఎక్కువ లాభం మధ్యవర్తకులు తీసుకోవడం వలన ఎక్కువ నష్టం జరుగుతుంది. ఏదైనా ఉత్పత్తికి నష్టం జరిగిన రైతుకు నష్టం కలుగుతుంది మధ్యవర్తికి ఎటువంటి నష్టం కలగట్లేదు. కాబట్టి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎక్కువ చొరవ చూపించి రైతులకి ఎక్కువ లాభం చేకూర్చి రైతులలో విశ్వసనీయత పెంచుకోవాలి.

## కూరగాయల సరఫరా గొలుసు




పటం-8.3 : కూరగాయల సరఫరా గొలుసు

## 9. శ్రీ విఘ్నేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ


| | |
|---|---|
| సందర్శన తేదీ | 18/10/2016, 19/10/2016 |
| వర్తకపు సరుకు | అరటి (కర్పూర అరటి, చక్కర కేలి, పచ్చ అరటి, గ్రాండ్ నైనీ) |
| ప్రెసిడెంట్ | చంద్ర మోహన్ రెడ్డి |
| సభాధ్యక్షులు | శ్రీనివాస రెడ్డి మరియు అంజి రెడ్డి |
| సభ్యుల సంఖ్య | 216 |
| పర్యటించిన గ్రామాలు | 15 |
| విస్తీర్ణము | 220 ఎకరాలు |
| సగటు స్థల విభజన | 1 ఎకరా |
| ప్రదేశము | చాగంటిపాడు గ్రామం, ఉయ్యూరు మండలం, విజయవాడ |




పటం–9.1 : చాగంటిపాడు రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థలం

**ఉద్దేశ్యము :** స్వలాభం కోసం ఉపయోగించుకొను వ్యాపారుల చేతుల నుండి అరటి రైతులను కాపాడటం మరియు పూర్తి నిర్వహణ పద్ధతి ద్వారా రైతులకు మరింత లాభం చేకూర్చటం మరియు రైతులకు మరింత బేరము యొక్క సామర్థ్యం పెంచటం.

**వ్యవహార నిర్వహణ సంస్థ నిర్మాణం :** ఇద్దరు సభాధ్యక్షుల సహాయంతో నిర్వహణాధ్యక్షుడు రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షిస్తాడు.





**పటం–9.2 : సంస్థ నిర్మాణం**

## నిబంధనలు మరియు బాధ్యతలు :

- ఎమ్. డి
  - వేలమును సులభము చేయుట
  - జమా ఖర్చులను మరియు పన్నుల రాబడిని నిర్వహించుట
  - సభలు జరుపుట ద్వారా అధ్యక్షులలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ గురించి ముఖ్య అంశాలు చర్చించుట మరియు నిర్ణయాలు తీసుకొనుట.
- అధ్యక్షులు
  - వేలం ప్రక్రియను నిర్వహించడం
  - సభలలో పాల్గొనుట
  - రైతు ఉత్పత్తిదారుల సంస్థ గురించి జరిగే ముఖ్య అభివృద్ధి/అంశాల చర్చలలో పాల్గొనుట.
- సభ్యులు
  - రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యుడుగా నమోదు చేసుకొనుట
  - ఆపేక్ష మరియు అవసరం బట్టి వేలంలో పాల్గొనుట
  - రసీదును సేకరించడం మరియు పూర్తి మొత్తాన్ని రైతు ఉత్పత్తిదారుల సంస్థ నుండి సేకరించడం

**ముఖ్య విధులు :** ప్రతి వారానికి రైతులు అరటి ఉత్పత్తిని తీసుకొస్తారు మరియు వాటిని రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెట్‌యార్డ్‌లో పెడతారు. విభిన్న తరగతులుగా విభజించి ఒక్కొక్క రైతు వేలం చేయు వస్తువుల కొరకు వ్యాపారులు వేలంలో పాల్గొంటారు. ఈ వేలంపాట వారానికి రెండు సార్లు నిర్వహించబడును. ప్రతి సోమవారం మరియు గురువారం.

- అత్యధిక డిమాండు ఉన్న కాలంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ వేలం అనేది సుమారుగా 2000–2500 అరటి గెలలు/వేలానికి
- సరైన డిమాండు లేని కాలంలో సుమారుగా 1200–1500 అరటి గెలలు/వేలానికి వెళ్తాయి.




**పటం–9.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు**

## వేలం వేయు పద్ధతి :

- సగటు వ్యాపారస్తుల సంఖ్య / వేలం: 20
- సగటు రైతుల సంఖ్య / వేలం: 30
- సగటు అరటి గెలల సంఖ్య / వేలం: 1200
    - o రైతుల అరటి తోటలకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ వాహనాలు వెళ్ళి అక్కడి అరటి గెలలను సేకరిస్తారు.
    - o రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెట్ యార్డ్‌కు తెచ్చిన అరటి గెలలను రైతుల పేర్లను ఆధారంగా చేసుకొని గ్రూపులుగా ఏర్పాటు చేస్తారు. తర్వాత దానిని అరటి గెలల యొక్క పరిమాణం, బరువు, మరియు గుణగణాలను ఆధారంగా చేసుకొని వివిధ గ్రేడులుగా విభజించుట జరిగింది.

- గ్రేడ్ చేసిన ప్రతి గెలను దానికి సంబంధించిన రైతు వాటిని ఒక సమూహంగా వేలంలో పెడతాడు. అప్పుడువ్యాపారులు వేలంలో పాల్గొంటారు.
- ముఖ్య అధికారి ఎల్లప్పుడూ అధిక ధరను చెప్తుంటారు. అప్పుడు రైతులు కనిష్ఠ ధరకు వస్తారు. వేలం అనేది కనిష్ఠ (తక్కువ) ధర నుండి మొదలవుతుంది.
- అనుకున్న మంచి గ్రేడ్ గల గెలను పొందుటకు వేలం పాడేవాడు దాని కొరకు అధిక ధరను చెల్లిస్తాడు.
- రైతులు ఎప్పుడు ముఖ్య అధికారిపై దృష్టి సారిస్తుంటారు మరియు రైతులు ఎప్పుడు వారి ఆశక్తికి అనుగుణంగా గెలల అమ్మకాల యొక్క సమాచారాన్ని తెలియ పరుస్తుంటారు.
- ముఖ్య అధికారి ఎప్పుడూ తాను అనుకున్న ప్రత్యేకమైన గెల కొరకు కనిష్ట ధరను తన మనసులో ఉంచుకుంటాడు. ఒక వేళ వేలం ధర తాను అనుకున్న అంచనాలకు అందని యెడల వాటిని వేలానికి వేయడు మరియు వాటిని తదుపరి అమ్మకానికి ఒక ప్రక్కన ఉంచుతాడు.
- రైతు అరటి గెల వేలం తర్వాత పూర్తి ధరలో 6% రైతు ఉత్పత్తిదారుల సంఘం తగ్గింపు ధర పొందగా మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తాడు.
- వారానికి ఒకసారి వ్యాపారులు ఒక నిర్ధిష్ట కాలంలో అరటిగెలలను అమ్మిన తర్వాత రైతు ఉత్పత్తిదారుల సంస్థకు చెల్లిస్తారు.

**ఉదా :** ప్రతి రెండు రోజులకొకసారి, ప్రతి వారానికి ఒకసారి

- రైతులు రవాణాలో భాగమైన కూలీల ఖర్చులు కూడా వేరుగా చెల్లించడం జరుగుతుంది.
- వీరు ఒక అరటి గెలను ఎక్కించుటకు మరియు దించుటకు రూ॥ 2 చొప్పున చెల్లిస్తారు.
- అరటి గెలలు కోత కోయు స్థలం నుండి మార్కెట్ యార్డ్ గల రవాణా వేయు దూరం మీద వివిధ రకాలుగా చెల్లింపు ధర అనేది ఉంటుంది.
    - ఒకే గ్రామంలో జరిగితే: రూ॥ 6/- గెలకి
    - ప్రక్కనున్న గ్రామాలలో జరిగితే: రూ॥ 8/- గెలకి
    - 10 కి. మీ దూరం లోపు అయితే: రూ॥ 10/- గెలకి
    - వేరే జిల్లాలలో జరిగితే: రూ॥ 12/- గెలకి
- వర్తకులు కూడా గెలకు ఎక్కించుటకు మరియు దించుటకు రూ॥ 2 చెల్లించవలసి ఉంటుంది.
- వర్తకులు చేరవేయవలసిన స్థలంకు రవాణాకు సంబంధించి అన్ని సదుపాయాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థ సర్దుబాటు చేస్తారు. దీనికి వర్తకులు చెల్లింపు చేస్తారు.

**ఉదా :** ఒకవేళ 50 అరటి గెలలలో గ్రేడు 1-25, గ్రేడు 2-13, గ్రేడు3-12ఉండగా వాటిలో మొదటి 25 గెలలను ఒకసారిగా వేలం వేస్తారు మరియు 12 గెలలను ఒకసారిగా వేలం వేస్తారు. వాటన్నింటిని వేలం వేయగా వచ్చిన మొత్తం ధరలో 6% రుసుము చెల్లించగా మిగిలినది రైతుకు చెల్లిస్తారు.

**సేకరణ** → **వేలం** → **చెల్లింపు**

**సేకరణ**

- అరటి గెలలను రైతుల పొలం నుండి సేకరించి మార్కెట్ యార్డ్‌కు తరలిస్తారు.
- ప్రతి రైతు అరటి గెలలను వాటి గ్రేడ్,గుణాలు, పరిమాణం మరియు బరువు ఆధారంగా గ్రేడులుగా విభజిస్తారు.

**వేలం**

- ప్రతిగ్రేడ్ వరుసను ఆ రైతు వేలానికి పెడతాడు
- ముఖ్యాధికారి అధిక ధరను, వర్తకుడు తక్కువ ధరను వేలం వేయగా వేలం మొదలవుతుంది.
- వ్యాపారి గరిష్ట ధరకు గ్రేడ్ చేసిన గెలను పాడతాడు.


**చెల్లింపు**

- అత్యాధునిక వేలం ప్రక్రియ ద్వారా రసీదు అన్నది తక్షణమే పొందవచ్చు.
- రైతులు తన మొత్తం వేలం ధరలో 6% రుసుము రైతు ఉత్పత్తిదారుల సంఘంకి తక్షణమే చెల్లిస్తారు.
- వ్యాపారులు నిర్దిష్ట కాలంలో చెల్లింపు చేస్తారు.

**పటం-9.4 : వేలం జరుగు విధానం**




**పటం-9.5 : అరటి సమూహంపై గ్రేడ్ మరియు రైతుల గుర్తులు**



Sri Vignesawara FPO


Chagantipadu,Thotlavalluru Mandal, Krishna District

Phone: 9491585202,9000269190,9441519579

Auction Day Data

20-Oct-2016

| SNO | Farmer Name | Village | Total Bunches | Auction Amount | FPO Commission | Handling | Net Pay | Signature |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | A Satish Reddy | Chalivendrapalem | 55 | 6501 | 389 | | | |
| 2 | Alla Lakshminarayana Reddy | Chalivendrapalem | 40 | 4567 | 274 | | | |
| 3 | AV Pratap Reddy | Bhadrirajupalem | 1 | 244 | 15 | | | |
| 4 | B Sambasiva Rao | Guruvindapalli | 58 | 3124 | 187 | | | |
| 5 | B Sambi Reddy | Devarapalli | 12 | 1029 | 62 | | | |
| 6 | BH Parusurami Reddy | devarapalli | 55 | 6191 | 372 | | | |
| 7 | Boppudi AppaRao | Bhadrirajupalem | 5 | 305 | 18 | | | |
| 8 | Botta Srinivas Reddy | Bhadrirajupalem | 82 | 8980 | 538 | | | |
| 9 | CH Bose Reddy | Chagantipadu | 17 | 1900 | 114 | | | |
| 10 | Chaganti Sivareddy | Bhadrirajupalem | 3 | 432 | 26 | | | |



10/20/2016

"For demo only"

Sri Vigneshwara FPO

Chagantipadu, Krishna District


Phone: 9491585202,9000269190,9441519579

FARMER RECEIPT

Botta Srinivas Reddy (Bhadrirajupalem) 20-Oct-2016

| Item | Quantity | Unit Price | Total Price |
|---|---|---|---|
| Karpura | 16 | 73 | 1168 |
| Karpura | 24 | 89 | 2136 |
| Karpura | 24 | 126 | 3024 |
| Karpura | 12 | 146 | 1752 |
| Karpura | 6 | 150 | 900 |
| Total Quantity | | | 82 |
| Total | | | 8980 |
| FPO Comm (6%) | | | 539 |
| Handling | | | 0 |
| Net Amount | | | 8441 |
| Loading/Unloading Charges | | | ______ |
| Cutting Charges | | | ______ |
| Payable Amount | | | |

Signature of FPO Signature of Farmer



Sample

Sri Vigneshwara FPO

Chagantipadu, Thotlavalluru Mandal, Krishna District

Phone: 9491585202,9000269190,9441519579

TRADER RECEIPT

Vadhi Kasulu (Kosuru) 17-Oct-2016

| Item | Quantity | Unit Price | Total Price |
|---|---|---|---|
| Karpura | 14 | 74 | 1036 |
| Karpura | 12 | 178 | 2136 |
| Karpura | 1 | 130 | 130 |
| Karpura | 18 | 127 | 2286 |
| Karpura | 3 | 65 | 195 |
| Chakkarakeli | 14 | 63 | 882 |
| Total Quantity | | | 62 |
| Grand Total: | | | 6665 |

Signature of FPO Signature of Trader

**పటం–9.6 : ఎ) కన్సాలిడేటెడ్ వేలం నివేదిక బి) రైతు వేలం రసీదులు సి) ట్రేడర్ వేలం రసీదులు**

## ఇతర సదుపాయాలు :

- రైతు ఉత్పత్తిదారుల సంస్థకు ఒక మార్కెట్ యార్డ్ ఉంది. అక్కడ అందరి రైతుల అరటి గెలలను సేకరించి వేలం వేస్తారు. ఈ స్థలంకి నాబార్డ్ మూలధనమిచ్చారు. దీనిని సెప్టెంబర్ 2016 న ఆరంభించారు.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క వాహనం రైతుల తోట నుండి అరటి గెలలను రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెట్ యార్డ్‌కు తీసుకొస్తుంది.
- రైతు యొక్క వివరాలను మరియు అతని యొక్క అరటి గెలలను వేలం వేయటానికి ముందే ముఖ్యాధికారి నమోదు చేసుకుంటారు.
- వేలం జరిగేటప్పుడు ముఖ్యాధికారి గ్రేడ్ వరస తెచ్చిన వ్యాపారిని ఎన్నుకుంటారు. వేలం చివరి దశలో విధానాలు అన్నింటిని రసీదు రూపంలో రైతులకు/ వర్తకులకు ఇస్తారు.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెట్ యార్డ్ భవనం నందు పండించు గదికి త్వరలోనే నాబార్డ్ ఆర్థిక సహాయం చేస్తుంది.

**చరిత్ర :**

అధ్యక్షులు చాలా కృషితో మరియు అంకితభావంతో రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేసారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసేటపుడు దానిని ఆపటానికి చాలా దుష్ప్రచారణ చేసారు. ఈ సమస్య అన్నది ఇప్పటికీ ఉన్న కానీ చాలా కృషితో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖ్యాధికారులు 200కు పైగా రైతులను రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సంస్థలుగా చేయడానికి ఆదర్శవంతం చేశారు.

మొదటగా ముగ్గురు రైతు ఉత్పత్తిదారుల సంస్థను ఏర్పాటు చేయడానికి చురుకుగా పాల్గొన్నారు. వారు ముఖ్యాధికారి మరియు ఇద్దరు సభ్యులు, రైతులను తమకు స్థలం ఉందో లేదో అని ప్రశ్నించారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఇద్దరు సభ్యులు పండించే స్థలంను అద్దెకు తీసుకొని అక్కడ స్వయంగా అరటి తోటను పెంచారు. మరో ప్రక్కన రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘంతో కలవటం ఆపడానికి వర్తకులు అరటి గెలలను సాధారణం కన్నా ఎక్కువ ధరకు కొనేవాళ్ళు. ఎందుకనగా రైతు ఉత్పత్తిదారుల సంస్థకు అరటి గెలల తరలింపును తగ్గించడానికి. ఆ సమయంలో బోర్డు సభ్యులు వేరే రైతుల నుండి అరటి గెలలను కొని ఎటువంటి లాభం లేకుండా రైతు ఉత్పత్తిదారుల సంస్థ దగ్గర అమ్మారు. అలా మెల్లగా వ్యాపారులు వేలం చేయుటకు ఏర్పడ్డారు. తరువాత మెల్లగా దగ్గరలో ఉండే రైతులు కూడా రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యులుగా మారారు.

ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనేది ఉత్పత్తులను అమ్ముటకు ఏర్పడిన మార్కెట్‌లో స్వయంగా స్థానిక దుకాణాదురుడితో జోడించబడుతుంది. వారు స్వయంగా కూడా అరటి గెలలను శుభకార్యాలకు మరియు ఇతర కార్యాలకు వారి యొక్క ఆర్డర్ ప్రకారం పంపి చేస్తారు.

సెప్టెంబర్ 2016లో అరటి గెలలను వేలం వేయడానికి వారు స్వంతంగా దుకాణం ను నిర్మించడం జరిగింది. మరియు హైదరాబాదు మూలంగా చేసి మొదలు పెట్టిన “కిన్నా సొల్యూషన్” ను గణిత సంబంధిత వేలం ప్రక్రియను ఈ విధానాల ద్వారా అభివృద్ధి చెందేలా చేశారు.

**కాల చక్రం :**

| సంవత్సరం | పని నిర్వహణ | సవాలు |
|---|---|---|
| 2014 | రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేయడానికి ప్రణాళిక | బోర్డు డైరెక్టర్స్ పై తక్కువ నమ్మకం |
| | రైతులకు నమ్మకాన్ని కలిగించడానికి బోర్డు డైరెక్టర్స్ భూమిని గ్రామంలో లీజుకు తీసుకొని అరటి తోటను సాగు చేశారు. | రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎదుగుదలను తగ్గించాలని వర్తకులు అరటి గెలలను రైతుల దగ్గర నుండి ఎక్కువ ధరకు కొనేవారు. |
| | తెలిసిన రైతుల దగ్గర నుండి తెచ్చిన అరటి గెలలను వర్తకులు సమూహంగా కొనుగోలు చేసేవారు. | |
| 2015 | నేస్తమ్ ఎన్.జి.ఓ ను సహాయం కొరకు సంప్రదించారు. | |
| | రైతు ఉత్పత్తిదారుల సంస్థను నమోదు చేశారు | |
| | అద్దెకు తీసుకున్న స్థలంలో కార్యాలయం ఏర్పాటు చేశారు. | సేకరించిన ఉత్పత్తి కోసం అద్దె ప్రాంతంలో సరైన రక్షణ లేదు. |
| | పన్ను తగ్గింపు తర్వాత తరుగులు పోగా మిగిలిన ఆదాయం రూ॥ 24,000/- | |
| 2016 | అక్టోబర్‌లో ఆరంభించబడిన కార్యాలయాలు మరియు భవనాల నిర్మాణం కొరకు నాబార్డ్ నుండి నిధులు సేకరించారు. | |
| | వేలం ప్రక్రియ ఆధునికం కావడానికి విధులను అభివృద్ధి చేశారు. | |
| | అరటి గెలల రవాణా రైతు పొలం నుండి వేలం క్షేత్రం వరకు వాహనాలలో తీసుకొచ్చారు. | |

**పంట వివరాలు :** ఒక అరటి చెట్టు ఒకసారి మాత్రమే పంట ఇస్తుంది. కానీ మొదట పంట యొక్క వేరుల నుండి కొత్త అరటి మొక్కలు పుడతాయి. అది వేరులు పూర్తిగా నశించేంత వరకు జరుగుతుంది.

మొదటి పంట నాటు తర్వాత ఇది పంటను (పండ్లు) ఇవ్వడానికి 11 నెలలు సమయం తీసుకుంటుంది. రెండవ పంట నుండి పండ్లు 9 నెలల సమయంలోనే వస్తాయి. అరటి తోటలు రైతులకు 3 సంవత్సరాల వరకు అనుగనిస్తాయి. అంత వరకు దాని గుణగణాలలో ఎటువంటి మార్పు ఉండదు. 3 సంవత్సరాల కన్నా ఎక్కువైతే వాటి గుణగణాలలో లోపం రావచ్చు.

| | |
|---|---|
| కాలం (అక్టోబర్- మార్చ్) సగటు అరటి వేల సంఖ్య | 2000-2500 గెలలు/ వేలం |
| మంచి గ్రేడ్ గల గెలలు గరిష్ట కాలంలో సగటు ధర | రూ॥ 80-100/ గెల |
| సగటు గ్రేడు గల గెలలకు సగటు ధర | రూ॥ 40-60/- |
| అకాలంలో సగటు అరటి వేలం | 800-1000 గెలలు/ వేలం |
| అకాలంలో ధర స్థాయి | రూ॥ 15-రూ॥ 200/ గెలకు మరియు ఇది రూ॥ 300 /గెల వరకు పెంచవచ్చు. |
| పరిమిత కాలం | 3-5 రోజులు ఎండకి దూరంగా ఉన్నప్పుడు |
| బాడుగ పుచ్చుకున్న ధర | సం॥ కి రూ॥ 20,000/ఎకరా |
| చెట్లు నాటినందుకు అయిన ఖర్చు | రూ॥ 30,0000-35,000/ ఎకరా |
| రెండవ సంవత్సరం నుండి పోషణకు అయిన ధర | రూ॥ 1,10,000-1,17,000 |
| సగటు ఆదాయం రూ॥ 90/ గెల 3 సం॥ కి | రూ॥ 2,43,000 |
| 3సం॥ కి వచ్చిన ఆదాయం(లాభం) | రూ॥ 1,26,000-రూ॥ 1,33,000/ఎకరా |
| సం॥ కి వచ్చిన లాభం | రూ॥ 42,000-43,000 |

**పలు రకాల అరటి పంటకు వచ్చిన ఉత్పత్తి మరియు దాని యొక్క పరిమిత కాలం**

| రకం | మొక్క ఎదుగు కాలం | ఉత్పత్తి |
|---|---|---|
| కర్పూర అరటి | 5 సంవత్సరాలు | 900 గెలలు/ ఎకరా, 1 సంవత్సరానికి |
| చక్కెర కేళీ | 2 సంవత్సరాలు | 1100 గెలలు/ ఎకరా, 1 సంవత్సరానికి |
| పచ్చ అరటి | 1 సంవత్సరం | 25 -30 టన్నులు/ ఎకరాకి (1గెల:25-30 కేజీ) |

**సవాళ్ళు మరియు అధిగమించడానికి చర్యలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు చేయవలసిన పనులు ఇప్పటికీ కొంత అవసరం ఉంది. ఎందుకనగా సంఘం ఏర్పరచిన మరియు అందులో అధకారం వహించిన రైతుల కొరకు. మరియొక ఎదురు ప్రశ్న ఏమనగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ వ్యతిరేకదారులు ఇలా ప్రచారం చేస్తున్నారు, అదేంటంటే సంఘంలో పాల్గొనని వారు ఆయా చుట్టు ప్రక్కల వారు దానిని నడుపుతున్నారు కాకపోతే ఇప్పటికీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు డిజిటలైజేషన్ పద్ధతి ద్వారా చాలా ప్రయత్నాలు చేస్తున్నారు ఎందుకంటే అంధత్వం వహించిన రైతుల కొరకు.

**ప్రభావం మరియు రైతు తృప్తి :** పూర్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో పాల్గొన్న రైతులకు బేరం ఆడే శక్తి లేదు. వ్యాపారి అరటి గెల యొక్క రకానికి మరియు సైజును ఉద్దేశించి దానికి తగిన ధరను ప్రత్యేకించి పెట్టినారు మరియు దానిని మార్చకుండా ఉండేలా. ఒకవేళ గెల చిన్నవైనచో రెండు గెలలు ఇచ్చేవారు ఆ ధరకు. ఒక గెలకు సగటు ధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు రూ॥ 70-100/- వరకు అని నిర్ధారించారు. మరో ప్రక్క వ్యాపారి, రైతుకు అరటి గెలలు అమ్మిన తరువాత డబ్బును అందజేసేవాడు. మిగిలినపోయిన అరటి పండ్లను తను అమ్ముకుని ఆ డబ్బును తీసుకునేవాడు. అందువల్ల రైతుకు నష్టం వచ్చేది. దాని కారణంగా రైతుకు సమస్యలు పెరుగుతూ పోయేవి.

కాని ఇదంతా చూశాక రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు తరగతులుగా విభజించి వాటిని వేలం వేయడం వల్ల రైతు యొక్క సగటు ఆదాయం ఒక గెలకు ముందు కన్నా ఇప్పుడు పెరిగింది. సీజన్ అనగా అరటి సాగు కాలంలో అక్టోబరు నుండి మార్చి సగటు ధర ఒక గెలకి తరగతులుగా విభజించిన తరువాత రూ॥100–120/– వరకు అదనంగా జోడించబడింది. ఇంత కన్నా మంచి గెలలకు రూ॥50–70/– వరకు అదనంగా అందుకుంటారు. అరటి సాగు లేని సమయంలో కూడా రూ॥ 300/– గెల వరకు ఉండేటట్లు చేశారు. ఈ పద్ధతి ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు రైతుకు 20% లాభం వచ్చేటట్లు చేయగలిగింది.

వ్యాపారి విషయానికొస్తే వ్యాపారి పాడైపోయిన అరటి గెలలకు డబ్బు కట్టే అవసరం లేకుండా దానిని అమ్మనివ్వకుండా వ్యాపారికి మరియు రైతుకు కలిగే నష్టాన్ని రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు తన భుజాలపై వేసుకున్నారు. ఇందుమూలంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులకు ఆటంకం కలగనివ్వకుండా ఉండేందుకు సహాయపూర్వకంగా ఉంటుంది.

మరో ప్రక్క రైతు ఉత్పత్తిదారుల సంస్థతో రైతులకు ఇప్పుడు బేరం ఆడే శక్తి కూడా లభించింది. ఒక వేళ వేలం పాట పాడినప్పుడు వేలం వేసినవాడు అనుకున్నంత వరకు డబ్బు చేతికి రాకపోతే అతను వేలం వేయకుండా సరాసరి ఆ అరటి ఉత్పత్తిని రైతులు మార్కెట్టులో అమ్మేయవచ్చు.

**డిజిటలైజేషన్ వల్ల ప్రభావాలు :** డిజిటలైజేషన్ ద్వారా వేలంపాట పాడగా వచ్చే ఆదాయం, వ్యవహరించు పద్ధతి అతి త్వరగా అవుతుంది మరియు ప్రదర్శించు పద్ధతి రూపుదిద్దుకుంది. వేలం వేయక ముందు రైతు యొక్క పేరు మరియు అరటి గెలలు ప్రతికి లెక్కిస్తారు. వేలం వేయు సమయంలో వ్యాపారి ఎన్ని గెలలు కొంటాడు అనేది ఒక రిపోర్టు అనుసరించి రాసుకుంటారు. వేలం పాడేసిన తర్వాత దానంతట అదే రైతుకి మరియు వ్యాపారికి రసీదును అందజేస్తారు.

వ్యాపారి ఒకసారే డబ్బు రూపంలో మొత్తం అంతా కట్టేస్తాడు. అలా కట్టిన డబ్బు మొత్తం రైతు యొక్క బ్యాంకు అకౌంటులో వేస్తారు. లేకపోతే రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు రైతులకి డబ్బును అందజేస్తారు.

### వ్యాపారి నిలువుకోత పటం మరియు లాభాలు :

దాదాపు చాలా వ్యాపారులు వేలంలో పాల్గొనుటకు వచ్చి మారుధరకు కొనేస్తున్నారు. మారు ధరకు అమ్మే వారి వద్ద వివిధ దుకాణాల్లో కొని వచ్చే వేలంపాటకు వారి పంట కింద సిద్ధంగా అమ్మడానికి చూస్తారు. వ్యాపారులు తెచ్చిన గెలల యొక్క ఉత్పత్తి 15–20 గెలల వరకు ఉంటుంది. అదే చిన్న వ్యాపారితో పోల్చితే 150 గెలలు. వ్యాపారులు వివిధ రకాలుగా బయటకు విడిచి పెట్టిన ద్వారకములలో గెలలు ఇలా సేకరించి లాభాన్ని పొందుతున్నాడు. దాదాపు వ్యాపారుల చేతికి వచ్చిన గెలలు 4–5 రోజులలోపే అమ్మకం చేయబడతాయి.

పూర్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద వ్యాపారి అరటి సాగు ఎలా ఉన్నా కూడా కొనేసేవాడు. దాంతో వచ్చిన లాభం కానీ, నష్టం కానీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారికి నష్టం, వ్యాపారికి లాభం వచ్చేది. కాని ఇప్పుడు వేలం వేయు పద్ధతి ద్వారా వ్యాపారికి కావాల్సిన గెలను మాత్రమే ఎంచుకుని రవాణా వల్ల అమ్మకానికి పంపేవారు. ఇలా పంపకం చేయుట ద్వారా రైతు కన్నా, వ్యాపారికి ఎక్కువ ఆదాయం వచ్చేది. మొత్తం మీద వ్యాపారికి 80 రూ/– ఒక గెలకు మిగిలేది.

### సుమారు ఏటాకు వచ్చు ఆర్ధిక దత్తాంశములు :

- సంవత్సరానికి సంస్థ వెనక్కి తీసుకున్న డబ్బు : 5,00,000–6,00,000 రూ/–
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ మనువృత్తి (వాహనము, విద్యుత్, ఇతర పరికరములు) : రూ॥ 2,00,000–2,50,000
- మిగిలి పోయిన అరటి అమ్మకపోవడం వలన వచ్చిన నష్టం : రూ॥ 2,00,000–2,50,000
- లాభం వచ్చినది 2015 సంవత్సరంలో రూ॥ 24,000, పన్ను, బ్యాంకులో లోను వడ్డీ కట్టడం వలన వచ్చిన మొత్తం రూ॥24,000

### రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి దృష్టి రాబోయే కాలంలో మరియు వారి యొక్క ప్రభావాలు :

ఇప్పుడు రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు కూరగాయల మీద తన దృష్టిని మళ్లించింది. అవి ఏమనగా బెండకాయ, మిరపకాయ, కాలిఫ్లవర్, అనపకాయ, బీరకాయ, సొరకాయ, వంగకాయ. కూరగాయల్లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు ఒక కలెక్షన్ సెంటర్‌ను ఏర్పరచడానికి మరియు సేకరించిన కూరగాయలను నేరుగా స్థానిక రైతుబజార్లు మరియు మార్కెట్లకు కమీషన్ ట్రేడర్‌తో కలిపేలా సరఫరా చేస్తుంది.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు పునఃప్రారంభించాలనుకుంటూ తక్కువ ధరకు వివిధ మార్గాల చేత ఉయ్యూరు అను ఊరులో విజయవాడ యందు నిర్మించినారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క అధికారి, మిస్టర్ చంద్రమోహన్ రెడ్డి అను ఒక రైతుకు సొంతంగా 2 ఎకరాల అరటి చేను ఉంది. ఇతనికి నాబార్డ్ సహకారంలో రిపెనింగ్ ఛాంబర్ అందించబడినది. దీని వలన రైతులు హానికరమైన కెమికల్స్‌ను ఉపయోగించవలసిన అవసరం లేదు. ఇటువంటి నూతన విధానాల వలన రైతులు మరియు వ్యాపారులు ఆకర్షించబడతారు.

### నేర్పు పద్ధతులు మరియు విశ్లేషణ రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారిపై :


రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క చర్యలు నెట్ కన్నా మంచిగా పనిచేస్తున్నాయి మరియు రైతులకి నష్టాల నుండి దూరపరుస్తున్నాయి. డిజిటల్‌లో వేలం వేయుట వలన రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థను నమ్మి ముందుకు సాగుతున్నారు. కాని ఈ విధానం రైతులకు ఎక్కువగా లాభాలను పెంచట్లేదు. ఇది మాత్రం నిజం అదేమనగా ఒకే రీతిలో మరియు మంచి శిక్షణలో ముందుకు సాగితే తప్పకుండా రైతులకు ప్రభావం పెరుగుతుంది. అంటే వారికి కొంత లాభం ఉంటుంది.

### అరటి సరఫరా పద్ధతి :




**పటం-9.7 : అరటి సరఫరా పద్ధతి**

### వర్తకుల రకాలు :




**పటం-9.8 : వేలంలో వ్యాపారుల రకాలు**

## 10. మంగళాద్రి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శించిన తేదీ | 16 నవంబరు 2016 |
| వర్తకపు సరకు | పసుపు |
| అధ్యక్షుడు | గౌతిమ్ రెడ్డి |
| ఎం.డి | భీమి రెడ్డి |
| సభాధ్యక్షులు | బి.హెచ్ సాంబిరెడ్డి, కేసమనేని శ్రీనివాసరావు, పి. భాసిక చార్యులు, ఆరుమల్ల శేషిరెడ్డి, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, ఒక ఆడమనిషి (బిఓడి) కింద చేరినారు. |
| సభ్యుల సంఖ్య | 500 నుండి 26 గ్రామాలు (420-కట్టిన సంఖ్య 80-ఇంకా కట్టవలసినది). |
| విస్తీర్ణం | 1000 ఎకరాలు |
| సగటు విస్తీర్ణం | 2 ఎకరాలు |
| స్థలం: | రావేంద్రపాడు, నూతక్కి మధ్య మంగళగిరి మరియు తెనాలి, విజయవాడ |




**పటం-10.1 : మంగళాద్రి రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థలం**

**ముఖ్య ఉద్దేశ్యం :** ఉత్పత్తిని చక్కదిద్ది మార్కెట్లో సరఫరా చేసి ఆదాయం పొందటం.


### పాత్రలు మరియు బాధ్యతలు :

**అధ్యక్షుడు :** అధ్యక్షుడి యొక్క ముఖ్య బాధ్యత ఏమనగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క సమస్యలను నిర్మూలించించడం. మీటింగ్స్‌లో సభాధ్యక్షులు రైతు ఉత్పత్తిదారుల సంస్థను సరిదిద్దానికి, చెప్పిన పనులను చేయడంలో సి.ఇ.ఓ ముఖ్య పాత్ర వహిస్తుంది.

**ఎం.డి :** పై విచారణ మేరకు, సి.ఇ.ఓ క్రింద వారి యొక్క బాధ్యత, ఏమనగా ఎం.డి గారు నమునాను అనుసారంగా తీసుకొని ముఖ్యమైన ఉద్దేశాలు మరియు రూపు రేఖలు దిద్దడంలో సహాయం పడుతుంది.

**డైరెక్టర్స్:** ప్రతి బోర్డు డైరెక్టర్ అతని ప్రాంతం ప్రతినిధి, సభ్యుల సమస్యలను పరిష్కరించడానికి మరియు వారి లాభదాయకతను మెరుగుపర్చడానికి బోర్డుల సమావేశాల అవసరాలను అర్థం చేసుకోవడానికి మరియు వాటిని సమావేశాలలో ఉంచడానికి మరియు పరిష్కారాల గురించి చర్చించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క తీర్మానాలు మరిన్ని సూచనలను గురించి చర్చించడానికి డైరెక్టర్ల బోర్డు బాధ్యత వహిస్తుంది.

**సంస్థ నిర్మాణం :** కంపెని అనేది ఎం.డి ద్వారా మరియు అతని ఆధ్వర్యంలో నడుస్తుంది. సి.ఇ.ఓ నుండి చూడబడుతుంది. ఉద్దేశాలు కంపెని ఆదేశించిన మేరకు 6 సభాధ్యక్షులు వల్ల ఆదేశిస్తారు.





**పటం-10.2 : సంస్థ నిర్మాణం**




పటం-10.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు

### పెట్టుబడి తగ్గించుటకు మరియు నాణ్యత మెరుగుదల :

పసుపు ఎగుమతి చేసేటప్పుడు దాని నాణ్యతను అందులోని కర్క్యుమిన్ (పసుపులోని ఒక పదార్థం) శాతం ద్వారా కొలుస్తారు. కనుక రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్వాలిటీ అభివృద్ధి ప్రోగ్రామ్ కర్క్యుమిన్ కంటెంట్ పెంచడానికి సాయపడుతుంది. ఎగుమతికి కనిష్ఠ పరిమాణము 3% ఉండాలి. అదే రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులు ఉత్పత్తి సుమారుగా 1.9% కి దగ్గరగా ఉంది. కనుక రైతు ఉత్పత్తిదారుల సంస్థ మూడు రకాల విత్తనాలను పరీక్షించగా 2 రకాల విత్తనాలు కావలసిన స్థాయిలో ఉత్పన్నమయ్యాయి. ఈ రెండు రకాల ఉత్పత్తులు 70,000 పరిసర ప్రాంత రైతులకు పంపిణీ చేయబడ్డాయి. ప్రస్తుతం రైతు ఉత్పత్తి దారుల సంస్థ 9 రకాల విత్తనాలు, అందులో కొన్ని కొత్తవి, కొన్ని పాతవి, ఒక ఎకరాకు వ్యవసాయ పరిశోధనా ఫారంలో పరీక్షిస్తోంది. ఈ 9 రకాలు అంతర్జాలం నుండి సేకరించిన సమాచారం మరియు సుగంధాల బోర్డు అధికారుల సలహా మరియు వివిధ ఇతర శాస్త్రవేత్తల ఆధారంగా ఎంపిక చేయబడ్డాయి.




పటం-10.4 : డెమాన్‌స్ట్రేషన్ ప్లాట్ నమూనా వివిధ రకాలైన వంగడాలు



**పటం–10.5 : డెమో ప్లాటు పంట**

### మంచి (లేదా) ఉత్తమైన పద్ధతులు :

పసుపు విత్తనాలు నాటేటప్పుడు పుట్లు పరిమాణంలో నాటుతారు. ఒక్క పుట్లులో సుమారుగా 225 కేజీల విత్తనాలు వేస్తారు. సాధారణంగా రైతులు 6 పుట్లు /ఎకరాకు విత్తనాలుగా వాడుతారు. కాని రైతు ఉత్పత్తిదారుల సంస్థ సూచనల మేరకు దానిని తగ్గించమంటుంది. దీని వల్ల పంట సాంద్రత తగ్గుతుంది మరియు మొక్క అనేది 2.5 –2.5 పుట్లు/ఎకరము దగ్గరకు ఉండటం వలన విత్తన ఖర్చు తగ్గుతుంది. అదే విధంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇంకా తన రైతులను పసుపు కొమ్ములను చాలా చిన్న ముక్కలుగా చేయమంటుంది. దీని వల్ల తక్కువ విత్తన ఖర్చుతో సమర్ధంగా విత్తనాలను వాడుకోవచ్చు.

### బిందుసేద్యము :

రైతు ఉత్పత్తిదారుల సంస్థ బిందు సేద్యమును రైతులు వాడుకునే పద్ధతులను, మెలకువలను కూడా తెలియచేస్తుంది. బిందు సేద్యమునకు ప్రభుత్వము పూర్తి సబ్సిడి ఇస్తుంది. దీని వల్ల పంట దిగుబడి 2–3 క్వి/ఎకరాకు పెరుగుతుంది. ఇంకా, బిందు సేద్యంలో రసాయనిక మిశ్రమాలను సైతం మనం పంటకు అందించవచ్చు. దీని వలన కూలీ ఖర్చు తగ్గుతుంది సుమారు 450 రూ./– రోజుకు. అదే విధంగా గ్రామాలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులకు 70% బిందుసేద్యం దగ్గర చేసింది.

### శాస్త్రవేత్తలకు మరియు క్షేత్ర స్థాయి రైతులకు అనుబంధం :

రైతు ఉత్పత్తిదారుల సంస్థ రకరకాల స్థాయిలో శాస్త్రవేత్తల సహాయంతో దిగుబడిలో క్వాలిటీని పెంచడానికి తోడ్పడుతుంది. అదే విధంగా విత్తన జాతిని మరియు పంటను పెంచే పద్ధతులను కూడా అభివృద్ధి చేస్తుంది. ఇంకా రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులను, శాస్త్రవేత్తలను అనుసంధానించడం వల్ల రైతుకు తగిన సలహాలు మరియు సూచనలు, పంటకు అవసరమైయ్యే విధంగా మరియు చీడ, వ్యాధులు బారిన పడకుండా సహాయం చేస్తుంది. అదే విధంగా ప్రతి నెల రైతులకు క్షేత్రస్థాయిలో వారికి పంట నిర్వహణ పద్ధతులపై దృష్టిసారిస్తుంది.

ఈ క్షేత్ర స్థాయి విధానం ద్వారా దశ, దిశలను మొక్క పెరుగుదలకు ఉపయోగపడటానికి సహకరిస్తుంది. చీడ, వైరస్‌ల ద్వారా పంట అభివృద్ధి స్థాయిలో తెగుళ్ళ బారిన పడకుండా తగు నివారణ, ముందు స్థాయిలో పరిమాణాలకు ఉపయోగిస్తున్నారు. ఇంకా రసాయనిక ఎరువులు ఎక్కడ, ఎప్పుడు వాడాలో మరియు తరువాత పంటకు ఎటువంటి విత్తనాలను ఎంచుకోవాలో

ఉపయోగడుతుంది. ఈ క్షేత్ర స్థాయి విధనాలను కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) తాడేపల్లి గూడెం వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంలో పనిచేస్తుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా తగు సంస్థలను నడుపుతుంది. అందులో భాగంగా అగ్రి కోసాక్ ఇది ఒక వ్యవసాయ సేవ పోర్టల్ ఇందులో ప్రతి రైతు తన ప్రొఫైల్ సమాచారమును ఇందులో పొందుపరుస్తున్నారు. ఎప్పుడైతే రైతుకు సలహాలతో పంటకు కావలసిన సమాచారం తెలుసుకోవచ్చు. అదే విధంగా ఈ పోర్టల్ ద్వారా కరపత్రం ద్వారా అందరికి చేరవేస్తున్నారు. ఇందులో భాగంగా ఆ కరపత్రంలో పంటను పాడు చేసే చీడ, వ్యాధుల బారిన పడుకుండా తగిన విధానాలను ఇంకా పంటను ఆశించే వ్యాధులను గుర్తించుట, దానికి తగిన నివారణ మార్గాలను అన్వేషిస్తుంది.




**పటం-10.6 : పసుపు పంటలో వివిధ తెగుళ్ళ గురించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ విడుదల చేసిన కరపత్రం**

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రచురించుకునే కరపత్రికలో పేర్కొనబడిన చీడ పురుగులు ఆశించిన పసుపు పంట జీవన ఎరువులు మరియు చీడ :

రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా జీవన ఎరువులను మరియు చీడపురుగులు నివారింపచేయడానికి తగిన ఒప్పందాలు చేసుకుంటుంది. అందులో ముఖ్యంగా **పంచగవ్యం:** ఇది ఒక జీవన ఉత్పత్తి, దీనిని మొత్తం 5 రకాల ఆవు ఉత్పత్తుల నుంచి తయారు చేస్తారు. అందులో ఆవు పేడ, పాలు, గోమూత్రం పెరుగు మరియు వెన్న. వాళ్ళు జీవన – ఎరువుల ఉత్పత్తులు కూడా తయారు చేసి అమ్ముతారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా చాలా శిక్షణలు ఇస్తుంది. ఎలా జీవన ఎరువులతో పంట పండించాలి మరియు జీవన చీడ నివారణలు. ఇందులో భాగంగా ఒక రైతు పేరు అశోక్ కుమార్ అనే సేంద్రీయ రైతు ద్వారా తగిన మెలకువలను పేర్కొనడం జరిగినది.

అదే విధంగా క్షేత్రస్థాయిలో ఇద్దరు రైతులను 13 గ్రామాలలో వ్యవసాయ సమాచార మార్పిడి శిక్షణను అందజేసారు. అదే విధంగా వాళ్ళ సొంత గ్రామములలో కూడా శిక్షణ ఇస్తారు. ఇదే విధంగా, ఈ సంవత్సరం జీవన ఎరువులను 100 ఎకరాల సాగు భూమిలో ఉపయోగించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులను జీవన ఎరువులను వాడకంలో వారికి కూడా చేర్చింది మరియు అదే విధంగా తరువాత వచ్చే మొక్కజొన్న పంటకు ఇది శ్రేయస్సుకరం.

**ఉడకపెట్టడం మరియు నగిషీ ఇవ్వడం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూడా ఉడకపెట్టె యంత్రం మరియు నగిషీ యంత్రాలను గలదు. ఇది రైతులకు కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ పూర్తి యాంత్రంగాన్ని రైతు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ ఆధ్వర్యంలో వాడకం అనేది జరుగుతుంది. వాడిన యంత్రాంగానికి తగిన నగదును రైతు, మేనేజర్‌కు అందజేస్తాడు. ఈ ఉడక పెట్టే యంత్రం మరియు నగిషీ యంత్రం పూర్తిగా ట్రాక్టర్‌కు బిగించి పని చేస్తుంది. ఈ యంత్రాంగాన్ని ముందుగా కోరుకున్నట్లుగా అయితే రైతు ఉత్పత్తిదారుల సంస్థ మేనేజర్ ఆధ్యర్యంలో వాడకం అనేది జరుగుతుంది.

ఈ ఉడకపెట్టే యంత్రం మరియు నగిషీ యంత్రం ద్వారా రైతుకు దాదాపు రూ. 500 ఒక ట్రక్కు లోడ్‌కి గాను లబ్ధి పొందుతున్నాడు. ఇంకా, ఈ ఉడక యాంత్రంగం మరియు నగిషే యంత్రాంగం ఒక సామర్థ్యం 2.5 టన్నులు. ఇది దాదాపు పనిని ఒక గంటలో పూర్తి చేస్తుంది. అదే ఎండకాలంలో బయట ఉష్ోగ్రతలు వలన ఇది కేవలం 40 నిమిషాలలో ఉడకపెట్టడం అనేది జరుగుతుంది. అదే విధంగా రెండు ఎకరాల గల రైతు 4–5 ట్రక్కులోడ్ అనేది ఉత్పత్తి చేస్తాడు. దీని వలన ఆ రైతుకు రూ.2000 నుండి 3000 వరకు ఆదా చేయవచ్చు.

- రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక క్వింటాల్ ప్రాసెసింగ్‌కు రూ.50
- కూలీ ఖర్చుకు రూ. 30–40
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ లాభం రూ.10–20

అదే, మనిషిని ఉపయోగించి ప్రాసెసింగ్ చేస్తే రూ.70/క్వింటాల్‌కు, అదే విధంగా, రైతు ఉత్పత్తిదారుల సంస్థ 20/క్వింటాల్ ఆదా చేస్తుంది. అది రూ.500 కి 25 క్వింటాల్ = 25 టన్నులు.

క్రిందట ఏడాది రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉడకపెట్టే యంత్రం మరియు నగిషీ యంత్రమును ఏప్రిల్ చివరిలో అంటే దాదాపు పంట కోత సమయములో ఉపయోగించడం జరిగినది. అదే విధంగా పంట కోత సమయం అంటే పసుపు కోత సమయము మార్చి 3వ వారం నుంచి మొదలుకుని 40 రోజులు ఏప్రిల్ వరకు కొనసాగును. ఇందులో భాగంగా ఉడకపెట్టేడం కూడా పూర్తి అగును. కావున రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఈ సంవత్సరం అంటే పంట కోత సమయంలోనే ఉపయోగించుకోవడం జరగాలని భావిస్తుంది.

నగిషీ యాంత్రాంగం వాడకం వలన నగిషీలో ముఖ్యముగా ఖర్చు, సమయం తక్కువ తీసుకోవడం వలన రైతులకు మేలు జరుగుతుంది. దీనితో పాటు మంచి నగిషీ చేయడం కోసం సాధారణంగా ఎక్కువ ఖర్చుతో కూడకున్నది. యంత్రం ఉపయోగించడం వలన రూ.200 ఎక్కువ ఖర్చు జత అవ్వడం జరుగుతుంది.

ఉడకపెట్టే యంత్రం మరియు నగిషీ యంత్రాంగం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యునికి దాదాపు రూ. 100 ఖర్చు తగ్గుతుంది. ఈ విధంగా అనేక ప్రయోజనాలతో రైతు ఉత్పత్తిదారుల సంస్థలో రైతులు తమ ప్రొఫైల్‌ను రిజిస్ట్రార్ చేసుకుంటున్నారు.




**పటం–10.7 : బాయిలర్ భాగాలు : స్టీమర్ మరియు పసుపు కంటైనర్.**

**అవగాహన యాత్రలు** : రైతు ఉత్పత్తిదారుల సంస్థ తన రైతులను రెండు పరిశోధన సంస్థలకు పంపించడం జరిగినది. మొదట Erodeకి పంపించి, తరువాత నిజామాబాద్ పంపించారు. నిజామాబాద్ అనేది నాబార్డ్ క్రింద పనిచేస్తుంది. ఒకసారి తమిళనాడు నుంచి కొంత మంది రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు అవగాహన యాత్రలకు వచ్చారు. ప్రస్తుతం రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులను కాలికట్‌కు బహిరంగ పర్యటన చేయటానికి నిధుల కోసం చూస్తున్నది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరీక్షించాలని యోచిస్తున్న కొత్త రకాల విత్తనాలను సేకరించేందుకు బీహారుకు ఒక బహిరంగ పర్యటన కూడా జరగనుంది.

**మార్కెట్ సంబంధాలు :** సుగంధ ద్రవాల బోర్డు సహాయంతో రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెట్ కాంట్రాక్ట్‌లను కంపెనీలో ఒప్పందం కుదర్చాలనీ అనుకుంటుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతుల నుంచి కాకుండా వర్తకుల నుంచి 1 కేజికి 0.75–1 రూ. సేకరిస్తుంది.

**ఎగుమతి కాంట్రాక్ట్ :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ సింగపూర్‌లో కంపెనీతో 100 టన్నుల పసుపు ఎగుమతి చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో 27 రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతు సభ్యులు పాల్గొంటున్నారు.

కాంట్రాక్ట్ ప్రకారం కంపెనీ వారు కొంత మంది సిబ్బందిని నియమిస్తారు. వారు 27 రైతుల యొక్క పంట పర్యవేక్షించి ఫిబ్రవరి నెలాఖరులో పరీక్షిస్తారు. అంటే కొంత కాలంలో కంపెనీ వారు 100 టన్నుల పసుపుకి నాణ్యత బట్టి వెల కడతారు. వెల కట్టడం అనేది రైతు ఉత్పత్తిదారుల సంస్థ మరియు సింగపూర్ కంపెనీల మధ్య అవగాహన బట్టి జరుగుతుంది.

**పొడిగింపు యూనిట్ :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఉత్పత్తులను సేకరించేందుకు పరిమళాల వెలికితీత అనే యూనిట్లతో వెలుగులోకి వచ్చింది. కర్క్యుమిన్ అనే ద్రవాన్ని వేరు చేసి దానిని సౌందర్య సామాగ్రిలో మరియు మందుల వాడకంలో వాడుతారు. ద్రావణ కొలమానము అనేది కర్క్యుమిన్ అనే పదార్థము ఉపయోగించడము వలన మనకు సౌందర్యసామాగ్రితో

పాటు ఔషధాలు లభించును. కనుక మనము వినియోగించుకున్న ఆ ద్రవణ శాతమునే కర్క్యుమిన్ తిరిగి పొందు శాతము అంటారు. ఇది 40% తక్కువను గ్రహిస్తుంది. అదే రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులయితే తిరిగి పొందు శాతము 45% గాను నమోదయ్యింది. ఒకవేళ మనము చివరిగా ఉత్పత్తి చేసే ఉత్పత్తి మంచి దిగుబడి వస్తే దాని వలన కేజికి 100-120 రూపాయలు లాభము వచ్చును. ఇది బయట మార్కెట్ కన్నా అధికము.

**చరిత్ర :** మొదటిగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనేది వర్మీ కంపోస్టింగ్ మరియు పసుపు సూక్ష్మ రుణాలకు నీలగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పడింది. దీని వలన రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో తమ ఉత్పత్తులను నమోదు చేసుకోవడము జూలై 9, 2015లో జరిగింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ మొదటిగా పదిమంది రైతులకు ఒకరు లేదా ఇద్దరు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, మెలకువలను తెలిసినవారిని ఒక గ్రామము చొప్పున కేటాయించడము జరిగింది. అప్పుడు, ఆ పది మంది, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను, మెలకువలు నేర్చుకొని రైతు ఉత్పత్తిదారుల సంస్థను అభివృద్ధి మార్గం వైపుకు నడుపుతున్నారు. ఆ విధముగా ఇప్పటివరకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ విస్తరిస్తుంది. ప్రస్తుతము రైతు ఉత్పత్తిదారుల సంస్థలో ఆరుగురు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 5 పురుషులు+1 మహిళ ఉన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖ్య ఉద్దేశ్యము ఏమనగా మార్కెటింగ్‌లో ఎగుమతిని ఎంచుకుంటుంది. కావున ఎగుమతి మార్కెట్‌లో పసుపు ఎగుమతికై కొన్ని ప్రమాణాలు కలిగి ఉన్నాయి. ముఖ్యముగా పసుపులో కర్క్యుమిన్ పరిమాణం కలిగి ఉన్న దాన్ని బట్టి పసుపు నాణ్యతను కొలుస్తారు. కాబట్టి రైతు ఉత్పత్తిదారుల సంస్థ మొదటిగా పసుపులో నాణ్యతను పెంచడానికి అడుగులు వేస్తుంది. దీనిని ముఖ్య ఉద్దేశ్యముతో వాళ్ళు సేలం, చెన్నైలో నుండి మూడు రకాల విత్తనాలను తీసుకోవడము జరిగింది. దీని వలన పసుపు నాణ్యత పెరిగి ఎగుమతికి ఉపకరిస్తుంది.

ముందుగా ఈ మూడు రకాలను పరిశీలించారు. అందులో రెండురకాల విత్తనాలు మంచి నాణ్యతతో ఉత్పత్తిని ఇచ్చాయి. 2016లో ఈ విత్తనాలను 70,000 రైతులకు అమ్మకము జరిగింది. ఆ విత్తనాలు దాదాపు 100 ఎకరాలకు విత్తనాలకు సరిపోతాయి. ఈ విత్తనాల జాతుల సంఘముతో చాలా రకాల వ్యాపారాలు మరియు ఒక ఎగుమతి చేసే కాంట్రాక్ట్‌ను 100 టన్నుల పసుపు సింగపూర్ కంపెనీకు 27 రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతుల ఆధ్వర్యములో నిర్వహణ జరిగింది.

ఈ కాంట్రక్ట్ ఆధారముగా ఆ కంపెని కొంతమందిని సలహాదారులుగా ఈ 27 రైతులను ఫిబ్రవరి చివరలో అవగా పంట కోత సమయంలో ఆ కంపెనీ 100 టన్నుల పసుపును ఫిబ్రవరి నెల పసుపు ధరతో కొన్నది. ఈ ధర రైతు ఉత్పత్తిదారుల సంస్థ మరియు సింగపూర్ కంపెనీ మధ్య అవగాహన ఏర్పడును.

## కాలచక్రం :

| సంవత్సరం | నెల | సంభవించినది | సవాలు |
|---|---|---|---|
| 2015 | సెప్టెంబరు | నమోదు చేయించుకోవడము మరియు ఆఫీసు ప్రారంభం | |
| | సెప్టెంబరు | ఈ రోడ్ నుంచి తెచ్చిన మూడు విత్తనాలు పరిశీలించుట | |
| 2016 | ఫిబ్రవరి | పంటకోత సమయంలో పరిశీలన | |
| | మార్చి | వ్యాపారము కోసము పంపినది మొదటి సారి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉత్పత్తి పరాజయం పొందింది | సరైన సమయానికి ఉత్పత్తి పంపకపోవడము ఈరోడ్ మరియు తక్కువ ధరకు అమ్మడము వలన 10,000 నష్టము చవిచూసింది. |
| | మార్చి | నిజామాబాద్ వేలం పాట ప్రదేశము పరిశీలన | |
| 2016 | సెప్టెంబరు | ఈరోడ్ నుంచి తెచ్చిన 2 విత్తనాలు ద్వారా మంచి ఫలితము, 70,000 రైతులకొచ్చింది | |
| | అక్టోబర్ | ఒక కంపెనీ కాంట్రాక్ట్ ద్వారా ఉత్పత్తి పంపడానికి ఒప్పందం జరిగింది. | |

### పంట వివరాలు :

| | |
|---|---|
| రైతులు ఎకరానికి 6 పుట్లు ఉపయోగిస్తున్నారు. కానీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ తన సభ్యులకు పంట సాంద్రతను తగ్గిస్తే ఎకరానికి 2.5 పుట్లు సరిపోతుంది అని సలహా ఇచ్చింది. | |
| విత్తనం ఖర్చు | 5,000 రూ/పుట్లు = 20 రూ/కేజి |
| రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరిధిలో విత్తుటకై ఖర్చు | 15,000 రూ/ఎకరానికి |
| | |
| రైతు ఉత్పత్తిదారుల సంస్థ పరిధిలో కాకుండా విత్తుటకై ఖర్చు | 30,000 రూ./ఎకరానికి |
| కౌలుకి అయ్యే ఖర్చు | 40,000 -50,000రూ./ఎకరానికి/సంవత్సరానికి |
| సగటు దిగుబడి | 3 క్వింటాలు/ఎకరానికి=3 టన్నులు |
| రసానికి ఎరువులు+ క్రిమిసంహారముల ఖర్చు | 20,000-25,000రూ./ఎకరానికి |
| కూలీ ఖర్చు క్రోత కోయడం, దున్నడం మరియు ప్రాసెసింగ్ | 20,000 రూ./ఎకరానికి |
| మొత్తం 9 నెలలకు పెట్టబడి | 1,20,000రూ./ఎకరానికి |
| సగటు అమ్మవెల | 7,000 రూ./క్వింటాకు |
| సగటు ఆదాయం | 30-3000=2,10,000రూ./ఎకరానికి |
| రైతుకు అత్యధిక లాభం చేకూర్చే ధర | 9,000 రూ./ఎకరానికి కన్నా ఎక్కువ |
| పంట మార్పిడి పంటలు | అరటి / కంద |
| రకములు వాడినవి | కడప మరియు సెలమ్ |
| కడప రకము ఎక్కువ దిగుబడి ఇస్తుంది. సెలమ్ రకము తక్కువ దిగుబడి ఇస్తుంది. కాని దాని మంచి నాణ్యత వల్ల వెల ఎక్కువ. ప్రతి రకములో బల్బ్ రకము విత్తనాలు మరియు ఫింగర్ రకము విత్తనాలు ఉంటాయి. బల్బ్ రకము బల్బ్ ఆకారంలో ఉన్న పసుపుని ఉత్పత్తి చేస్తుంది. ఫింగర్ రకము పల్చని మరియు పొడవు వేలు ఆకారంలో ఉత్పత్తి చేస్తుంది. | |
| పంటకాలం ముగిసిన తర్వాత ఆకులు వాటి అంతట అవి ఎండిపోతాయి. అప్పుడు రైతులు పొలంలో ఉన్న నీరుని, అలాగే తొలగించి పసుపు వేర్లుని తవ్వుతారు. | |

### మార్కెట్ యార్డ్‌లు మరియు వెలకట్టుట :

**ఈరోడ్ :** దేశంలో అతి పెద్ద పసుపు వేలం మార్కెట్లో ఇది ఒకటి. ఈ మార్కెట్ యార్డ్‌లో వర్తకం మొత్తం పూర్తిగా డిజిటలైజ్‌డ్‌గా ఉంటుంది. ప్రతి ఉత్పత్తి యొక్క ఒక చిన్న నమూనానికి సంఖ్య ఇచ్చి ఒక ట్రేలో ఉంచబడుతుంది మరియు మార్కెట్ యార్డ్‌లో ప్రదర్శన కోసం ఉంచబడుతుంది. వేలం ప్రక్రియ జరిగే సమయంలో వర్తకులు చేతిలో ట్యాబ్స్ పట్టుకుని మార్కెట్ యార్డ్ చుట్టూ తిరుగుతుంటారు, ఎందుకంటే ప్రదర్శన కోసం ఉంచిన వివిధ నమూనాలుకు అనుకున్న ధరబిడ్ చెల్లుతుందా లేదా అని ప్రతి వర్తకుడికి ఇతర వర్తకుల యొక్క బిడ్ తెలియదు. కోతకాలంలో సుమారు 10 నుండి 15 లక్షల క్వింటాల ఉత్పత్తికి వేలం జరుగుతుంది. ఎందుకంటే ఈ పెద్ద సంఖ్యల వ్యాపారుల సంస్థ స్థాపించుకోవడం మరియు ఏ ముందస్తు ఆలోచన ప్రణాళికలు వ్యక్తిగతంగా బయటికి బిడ్ తెలియచెయ్యవు. ఎందుకంటే రైతుల ఉత్పత్తులకు ఉత్తమ ధర పొందడం ముగిస్తుంది. ఒక వేలంలో వాణిజ్య వర్తకుల వద్ద ఉత్పత్తి నిల్వ ఉంటే అతను వ్యాపారంలో ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నాడని వేలం నిర్ణయిస్తుంది. ఒక వేలం ముగింపులో మంచి ధర కోసం, వ్యాపారులు ఇతర రోజులు కూడా ఉంటారు. భారతదేశంలో అతి పెద్ద పసుపు మార్కెట్ ఈరోడ్ (తమిళనాడు) మరియు సంగళి (మహారాష్ట్ర).

### నిజామాబాద్ మరియు దుగ్గిరాల :

నిజామాబాద్ మరియు దుగ్గిరాల మార్కెట్లు ఈరోడ్ మార్కెట్లతో పోల్చితే కొంచెం చిన్నవి. దుగ్గిరాల మార్కెట్ రైతు ఉత్పత్తిదారుల సంస్థకి దగ్గరగా ఉంటుంది మరియు మార్కెట్‌లో ఎక్కువగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు వేలం ప్రక్రియ

ఉత్పత్తిలో పాల్గొంటారు. నిజామాబాద్ మార్కెట్‌లో సుమారు 150 మంది వ్యాపారులు వేలం ప్రక్రియలో పాల్గొంటారు మరియు సుమారు దగ్గరగా 9 లక్షల క్వింటాలకు ఉత్పత్తికి వేలం ప్రక్రియ జరుగుతుంది. దుగ్గిరాల మార్కెట్‌లో దగ్గరగా 3 నుంచి 4 వరకు వ్యాపారులు పాల్గొంటారు మరియు 3.5 -4.5 లక్షల క్వింటాల ఉత్పత్తికి వేలం ప్రక్రియ జరుగుతుంది.


వ్యాపారులు సంఖ్య మరియు వేలం ఉత్పత్తులకై మొత్తం నుండి పెద్ద మార్కెట్లో, రైతులు దోపిడి అంతర్గత ఒప్పందాలకోసం ఇక్కడ వర్తకులతో పోలిక చాలా తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఉత్పత్తులకు మంచిధర కోసం లేదా మొత్తం పరిమితులకు వేలం ముందు బిడ్ ఇవ్వరు.

దుగ్గిరాల మార్కెట్‌లో వెలకట్టుట అనేది దాని యొక్క ఉత్పత్తి చేసే నాణ్యత మీద ఆధారపడి ఉంటుంది. ఈ మార్కెట్‌లో నాణ్యత అనేది కర్‌క్యూమిన్ కంటెంట్ బట్టి చూడరు, కానీ అందుకు విరుద్ధంగా దాని యొక్క పరిమాణం, మందం, రంగు మొదలైన వాటితో చుస్తారు. ఉత్పత్తిదారులైన రైతులు వాటి ధరలను మామూలుగా వాటి యొక్క ఎక్కువ నాణ్యత బట్టి,సగటు నాణ్యత బట్టి, తక్కువ నాణ్యత బట్టి సూచిస్తారు.

ప్రస్తుతానికి ఎక్కువ నాణ్యత ఉన్నవాటికి సుమారు ధర 7150 రూ. సగటు నాణ్యత ఉన్న వాటికి ధర 7100 అలాగేతక్కువ నాణ్యత ఉన్నవాటికి ధర 6700 రూ. కోతకాలంలో సగటు అమ్మె వెల దగ్గరగా క్వింటాకు రూ. 7,500 వరకు ఉంటుంది. రైతులు ఎక్కువగా లాభం ఎప్పుడు పొందుతారంటే క్వింటా వెల వచ్చి 9000 రూ కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు.

### నమోదు ప్రక్రియ మరియు కార్య కలాపాలు :

1000 రూ. వాటా పెట్టుబడి. సభ్యులకి బాండ్లు ఇస్తారు. కాని తిరిగి వాపసు అప్లికేషన్ రుసుము 300 రూ. సేకరిస్తారు. బోర్డు యొక్క డైరెక్టర్లు క్రియాశీల సభ్యుల చేత ఎన్నుకోబడతారు. కొత్త సభ్యుల నమోదు రూపం మీద కోసం3-5 డైరెక్టర్లు సంతకం చేయాలి. రూపం మీద 45 రైతులు గరిష్టంగా నమోదు చేయవచ్చు.



MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED

CIN: U01400AP2015PTC096967

Address: D.No.5-273, Z.P.High School Road, Nutakki Post, Mangalagiri Mandal, Guntur - 522303, Andhra Pradesh, INDIA.

Email: mangaladhriagripcltd@gmail.com

Ph. No: 9491011113

Table A

| | |
|---|---|
| Name of the Company | MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED |
| Date of Allotment | 10.09.2016 |
| Type of Shares Allotted | Equity Shares |
| Nominal Amount Per Share (in Rs.) | 10 |
| Premium (Discount) amount Per Share (in Rs.) | 0 |
| Total Number of Allottees | 45 |
| Brief Particulars in respect of terms and conditions, voting rights etc., | The new equity shares rank pari passu with the existing Equity Shares of the Company. |

For MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED

BHIMIREDDY SAMBI REDDY
DIRECTOR
(DIN: 07165361)

DONTHIREDDY SAMBIREDDY
DIRECTOR
(DIN: 07165363)

KESAMNENI SRINIVAS RAO
DIRECTOR
(DIN: 07165370)

ARUMALLA SESHIREDDY
DIRECTOR
(DIN: 07165358)

PARUCHURU BHASHIKACHARYULU
DIRECTOR
(DIN: 07165374)

MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED

CIN: U01400AP2015PTC096967

Address: D.No.5-273, Z.P.High School Road, Nutakki Post, Mangalagiri Mandal, Guntur - 522303, Andhra Pradesh, INDIA.

Ph. No: 9491011113

Email: mangaladhriagripcltd@gmail.com

Table A

| | |
|---|---|
| Name of the Company | MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED |
| Date of Allotment | 29.08.2016 |
| Type of Shares Allotted | Equity Shares |
| Nominal Amount Per Share (in Rs.) | 10 |
| Premium (Discount) amount Per Share (in Rs.) | 0 |
| Total Number of Allottees | 45 |
| Brief Particulars in respect of terms and conditions, voting rights etc., | The new equity shares rank pari passu with the existing Equity Shares of the Company. |

For MANGALADHRI AGRI PRODUCER COMPANY LIMITED

BHIMIREDDY SAMBI REDDY
DIRECTOR
(DIN: 07165361)

DONTHIREDDY SAMBIREDDY
DIRECTOR
(DIN: 07165363)

KESAMNENI SRINIVAS RAO
DIRECTOR
(DIN: 07165370)

ARUMALLA SESHIREDDY
DIRECTOR
(DIN: 07165358)

PARUCHURU BHASHIKACHARYULU
DIRECTOR
(DIN: 07165374)

**పటం-10.8 : సభ్యత్వ నమోదు పత్రం**

ఖాతాలు తరచుగా నాబార్డ్ చేత పరిక్షించబడతాయి. అది కూడా లోతుగా నెలవారీ స్థితి నివేదికలు మరియు ద్వైయానిక సమీక్షలు పర్యవేక్షిస్తుంది.

ప్రతి మూడు నెలలకు ఒకసారి రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు మీద మరియు దాని యొక్క భీమా ఒప్పందముల పైన బిఓడి సదస్సులు పెట్టి చర్చిస్తుంది. ఈ సమావేశాలు సమీక్ష కోసం నమోదు చేయబడుతాయి.

ఒక లాగ్ నిర్వహించడానికి సంస్థల చట్టం చేత శిక్షణ అనేది ఇవ్వబడుతుంది.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆర్థిక వివరాలు :

- చైతన్య గోదావరి బ్యాంక్ నుండి తీసుకొన్న ఋణం – 3,6,00,000 రూ.
- బాష్పీభవన యూనిట్ + సానపెట్టే యూనిట్ ధర – 24,00,00 ధర రూ.

బోర్డు సభ్యులు + క్రియాశీల సభ్యుల చేత వడ్డీ తిరిగి చెల్లింపబడింది. బ్యాంక్ ఋణం మొత్తం కోసం భద్రతా అనుషికంగా 1 కోటి విలువైన ఆస్థిని ఉంచారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముందు కంటే ఈ సంవత్సరంలో పెద్ద మొత్తంలో చెల్లింపు చేద్దాం అనుకుంటుంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆదాయం :** బాష్పీభవన మరియు సాన పెట్టుట నుంచి సుమారు 1,00,000 రూ.

## నీలగిరి ఎన్.జి.ఓ నుండి అందుకున్న మద్దతు :

**రైతుల ఒప్పందము**

- సి.ఇ.ఓలకు మరియు డైరెక్టర్ల శిక్షణ + నమోదు సహాయం
- నాబార్డ్ నుండి వచ్చిన నిధులను రైతు ఉత్పత్తిదారుల సంస్థ అందుకుని మద్ధతు తీసుకుంటుంది.
- మొదటి సంవత్సరం జీతాలు 1,20,000 రూ.
- రెండువ సంవ్సతరం 1,00,000 రూ.
- మొత్తం మూడు సంవత్సములకు మరియు స్థాపించుకోవడానికి అంతే అయ్యిన ఖర్చు 8,00,000 రూ. స్వీయ స్థిరత్వం 3వ సంత్సరం లక్ష్యం
- ఇది రైతు ఉత్పత్తిదారుల సంస్థకు రెండవ సంవత్సరం. ఇది స్వీయ స్థిరత్వం సాదించింది. ఇది నలుగురితో ప్రారంభించినప్పటికీ వడ్డీతో పాటు అద్దె కూడా ప్రస్తుత ఆదాయం నుండి కట్టుకుంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థ యొక్క అవసరం :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ దాని కార్యనిర్యాహణ కోసం, అవగాహన సందర్శనలు మరియు సామర్థ్యం, భవనాల కార్ఖానాలు, విధానాలు నిర్ణయించడంలో క్రియాశీలక పాత్ర పోషించే బోర్డు సభ్యుల యొక్క అవసరం తెలుసుకుంటారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక పసుపు విత్తనం యొక్క కొత్త రకం గురించి చదివి దాని సమాచారం, సరైన లభ్యత లేకపోవడం గురించి తెలుసుకుంటుంది. అధిక కర్క్యుమిన్ కంటెంట్ ఉత్పత్తి కాని వారు సమీప శాస్త్రవేత్తలు లేదా కె.వి.కె. కేంద్రాన్ని కలిసి మరింత సమాచారాన్ని కనుగొంటారు. నీటి నిర్వహణ కూడా పసుపు పంటకు ముఖ్య ఆవశ్యకత. అంతకు ముందు ప్రకాశం బ్యారేజ్ ద్వారా నీరు అందించేవారు. కానీ ఇప్పుడు నీరు అందించడం ఆలస్యం అవ్వటం వలన పంట యొక్క దిగుబడికి నష్టం జరుగుతుంది. వేరే నోటు మీద రైతు ఉత్పత్తిదారుల సంస్థ లాగ్ పుస్తకాలు మరియు అవసరమైన అన్ని రికార్డులను, సామర్ధ భవన అవసరాలకు కంపెనీల చట్టం ద్వారా నిర్వహిస్తారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రభావం విస్తరించేందుకు దశలు :

- ఇ–మార్కెట్ సంబంధాలు
- వెబ్‌సైట్/బ్లాగ్/ఎఫ్.బి పేజి ద్వారా ఆన్‌లైన్ ఉనికిని అభివృద్ధి చేయుట
- ఈరోడ్ మార్కెట్ వద్ద ఉత్పత్తి అమ్మకంలో మంచి లాజిస్టిక్స్ ప్రణాళిక మరియు రిటైల్.

**రైతు ప్రభావం మరియు సంతృప్తి :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ సంబంధ గ్రామాల్లో రైతులు ఒక చెప్పుకోతగ్గ ప్రభావాన్ని అలాగే మొత్తం వ్యవసాయ వాతావరణంలో ఉంటుంది. మంచి నిర్వహణ పద్ధతుల ద్వారా గణనీయంగా పెట్టుబడి ఖర్చు తగ్గించగలిగింది. మంచి విత్తనాల రకాలను ఉపయోగించి మరియు ప్రాసెసింగ్ ఆదాయాన్ని పెంచుతుంది. రైతులు సుమారు 15% లాభాన్ని పొందుతారు.


విజయాద్రి

పటం–10.9 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ గురించి వార్తా పత్రిక కథనం.

**భవిష్యత్తు లక్ష్యం :** పసుపు పొడిని యధాతథంగా మార్కెటింగ్ చేయడం వలన దానికి ఎక్కువ వెల వస్తుందని రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక ప్రణాళికను అనుకుంది. అలాగే వారు వర్తకులను సంప్రదించి సొంత వేలాన్ని ప్రారంభించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వేలంలో ఉత్పత్తులను కొనడానికి సహకరిస్తుంది. పసుపు బాష్పీభవనం నుంచి పొడిచేయడం వరకు కొత్తగా చైన్ ప్రాసెసింగ్ పద్ధతులను తీసుకొచ్చింది. ప్రస్తుతం కేరళలో బాష్పీభవనం చేయకుండా చైన్ ప్రాసెసింగ్ పద్ధతని ఉపయోగించి పసుపు పొడిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ చైన్ ప్రాసెసింగ్ పద్ధతి ద్వారా కూలీ ఖర్చు తగ్గుతుంది. అలాగే రైతుకి సుమారు ఎకరానికి 25,000 రూ. ఆదా అవుతుంది.




పటం–10.10 : పరీక్షించని ప్రయోగాత్మక పనుల్లో వండని పసుపు గుళికలు.

### రైతు ఉత్పత్తిదారుల సంస్థ విశ్లేషణ మరియు తెలుసుకొన్న ముఖ్యమైన విషయాలు :

రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతుల ఆదాయం ఒక వైవిధ్య సామర్థ్యంతో కూడి ఉంటుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ మార్కెటింగ్‌లో, ఉత్పత్తిలో కొత్త పద్ధతులను అలాగే కొత్త ప్రయోగాలను చేసింది. ఇది విజయాలనే కాకుండా కొన్ని ఓటములను రుచి చూసింది. కాని ఈ ఓటముల నుంచి రైతు ఉత్పత్తిదారుల సంస్థ చాలా నేర్చుకుంది. రైతు ఉత్పత్తిదారుల సంస్థ సరైన మార్గదర్శకత్వంలో రైతుల మార్కెట్ వాటా విస్తరించింది.

### పసుపు సరఫరా గొలుసు :




**పటం-10.11 : పసుపు సరఫరా గొలుసు.**

## 11. శ్రీ సిద్ధేశ్వరా రైతు ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శన తేదీ | 20/1/2017 |
| పంట | మామిడి |
| అధికారి | జి. రాజేంద్ర |
| కార్యదర్శి | చిట్టిబాబునాయుడు |
| బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ | 10(గ్రామానికి ఒక్కడు) |
| సభ్యులు | 350 |
| గ్రామాలు | 10 |
| విస్తీర్ణం | 6000-7000 ఎకరాలు |
| సగటు విస్తీర్ణం | 5-20 ఎకరాలు |
| స్థలం | గడ్డంవారి పల్లె, వై.వి. పాలెం మండలం, చిత్తూరు జిల్లా |

13.10.2015న రైతు ఉత్పత్తిదారుల సంస్థగా రిజిష్టర్ కాబడినది కాని 2012 నుండి సహకార సంస్థగా విధులు నిర్వహిస్తుంది.




**పటం-11.1 : రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థలం**

## ప్రాచుర్యం పొందిన రకాలు :


తోతాపూరి (రసం రకం),

బేనీషా (ఎగుమతి రకం), కదరు, నీలం, సింధూర

**మొత్తం విస్తీర్ణం (మామిడి సాగులో) :** 18000 ఎకరాలు


**ఉద్దేశ్యము :** సహకార సంస్థ ఏర్పాటు ద్వారా రైతులకు సూక్ష్మ రుణాలు అందజేసి అధిక లాభాలు పొంది దళారుల దోపిడీకి గురికాకుండా కాపాడటం ద్వారా ఒక మంచి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడం.

**కార్యాలయ పటం :** ప్రతీ గ్రామంలోను ఒక బోర్డ్ డైరెక్టర్ ఉంటాడు. వీరు సెక్రటరీ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్ గారికి జవాబుదారీగా ఉంటారు. మేనేజింగ్ డైరెక్టర్ కంపెనీ యొక్క కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటాయి. వీరు కంపెనీ ప్రెసిడెంట్ గారి సూచనలను అనుసరించి విధులు నిర్వహిస్తారు.




**పటం-11.2 : కార్యనిర్వాహక పటం**

**విధులు** : రైతు ఉత్పత్తిదారుల సంస్థ 3 విధులు నిర్వహిస్తుంది.




**పటం-11.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు**

**సహకార పెట్టుబడి :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ మొదట ఒక పొదుపు సంస్థగా ప్రారంభింపబడి ఇంకా ఆ కార్యకలాపాలను ఇప్పటికీ నిర్వహిస్తోంది. ప్రస్తుతం సుమారు 7,00,000 రూపాయలు రైతులకు ఋణ సదుపాయం కోసం అందుబాటులో ఉంది.

**నాణ్యతా ప్రమాణాలు పెంచడం :** మామిడి సుమారు 100 సం॥ ల పంట. మొక్క నాటిన తరువాత 5–6 సం॥లకు పండ్లు కాసే దశకు వస్తుంది. ఈ మధ్య కాలంలో అంతరపంటలుగా బొప్పాయి, టమాటాను వేయటం జరిగింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ దగ్గరలో ఉన్న కె.వి.కె మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారాలతో మంచి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తుంది.

**మార్కెట్ అనుబంధాలు :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్రింద 24 ఫాక్ హౌసెస్ ఉన్నాయి. వీటిలో సభ్యులు మార్కెట్‌కి పంపడానికి ముందు తమ ఉత్పత్తులను నిలువ చేసుకుంటారు.

**స్థానిక మార్కెట్ :** చాలా వరకు బొంబాయి. పూణే మార్కెట్‌లకు కొంత వరకు చెన్నై, బెంగుళూరు, తిరుపతి మరియు హైదరాబాదు మార్కెట్‌లకు పంపడం జరుగుతుంది.

**ఎగుమతి మార్కెట్ :** తిరుపతిలోని శ్రీనిధి అనే సంస్థ ద్వారా నమోదు కాబడిన రైతుల నుంచి సేకరించిన మామిడి పండ్లను గ్రేడింగ్ చేసి అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తారు. దీనికి పండ్ల సైజు, రంగు, పండ్లపై మచ్చలు వంటి వాటిని పరిగణలోనికి తీసుకొని ఆన్‌లైన్ విధానం ద్వారా అమ్మడం జరుగుతుంది.

**చరిత్ర :** ఏడాదిలోపు తీర్చేసిన రుణాలకు వడ్డీ లేకుండా ఏడాది కంటే ఎక్కువ కాలం పడితే బ్యాంకు నియమాలననుసరించి వడ్డీ వసూలు చేయడం జరుగుతుంది. ఈ పద్ధతి ద్వారా 2010లో ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థాపించబడింది.

దీంతో పాటు ఇది వరకు రైతులు దగ్గరలో ఉన్న చిత్తూరు మార్కెట్‌కు పంటను పంపించడం వలన దళారుల నిర్వాకం వలన 50 శాతం కంటే తక్కువ ధరకే అమ్ముకోవలసి వచ్చేది. తరువాత కాలంలో ఈ రైతు ఉత్పత్తిదారులందరూ సొసైటీగా ఏర్పడి 2011లో తోతాపూరి రకాన్ని ఎగుమతి చేయడం జరిగింది. తరువాత మరో 2 సంవత్సరాలకి (2015) ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ పూర్తిస్థాయి ఎగుమతి సంస్థగా నిర్దేశింపబడింది. తదనంతరం ప్రెసిడెంటు మరియు కార్యదర్శి కలసి "ఉన్నతి" అనే కార్యక్రమం ద్వారా జైన్‌కంపెనీ వారి సహకారంతో ఎకరానికి 620 మొక్కలు నాటి అధిక లాభాలు పొందడానికి ప్రయత్నించడం జరిగింది.

## పంట వివరాలు :

| | | | |
|---|---|---|---|
| చెట్లు ఎకరానికి | | 60 చెట్లు 7×7 మీ॥ విస్తీర్ణంతో | |
| మొక్క ధర | | రూ॥ 120–150 | |
| నాటుటకు కూలీ ఖర్చు | | రూ॥ 15,000/ ఎకరానికి | |
| నాటిన ఏడాదిలో ముడి సరుకుల ఖర్చు ఎక్కువగా ఉంటుంది మరియు మొదటి 3సం॥ ఎక్కువ నీరు అవసరం అవుతుంది. | | | |
| పంట 3 సం॥ తరువాత పూత దశకు వస్తుంది. 5 సం॥ దిగుబడి స్థిరీకరించబడుతుంది. | | | |
| 5 సం॥ తరువాత దిగుబడి | | ఎకరానికి 5 టన్నులు | |
| జీవిత కాలం | | 100 సం॥ | |
| ప్రముఖ రకాలు | | ఖరీఫ్ (ఎగుమతి): తోతాపురి (రసం) | |
| బేనీషా (ఎగుమతి రకం) | | తోతాపురి (రసం రకం) | |
| ఎగుమతి ధర | రూ॥ 30000 –35,000/– టన్నులు | ధర | రూ॥ 10,0000–16,000/– టన్నుకు |
| 2016లో అమ్మిన సరుకు | 500 టన్నులు | 2016లో అమ్మిన సరుకు | 3000 టన్నులు |
| | | మొత్తం ఉత్పత్తి | 10000 టన్నులు |
| తొలినాళ్ళలో అంతర పంటలు | | బొప్పాయి, టమాటా | |
| దళారీల ద్వారా 2014 ముందు అమ్మినపుడు ఆదాయం | | రూ॥ 2000/– టన్నుకు | |
| ఒక టన్ను = 2000–3000 పళ్ళు | | | |

మామిడి రకాల్లో బేనీషా రుచికి, కదెరు వాసనకు మరియు రంగుకు, తోతాపురి రసానికి మరియు నిల్వకు ఉపయోగ పడతాయి. జనవరి 19, 2017 న రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రెసిడెంటు ఒక టన్ను బెంగుళూరు రకానికి చెందిన పచ్చి కాయల్ని టన్ను రూ॥15000/- అమ్మడం జరిగింది. ఇందులో 10 శాతం కమీషన్, 2% పాడైపోయిన ఖర్చు, సుమారు వెచ్చించటం జరిగింది. అదే మార్కెట్ యార్డ్ అవతల టన్నుకి రూ॥ 20000/- ఉంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థ పెట్టుబడులు :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘం తొలినాళ్ళలో సహకార సంస్థగా ఉర్పడడం వల్ల వీటికి పెద్ద మొత్తంలో పొదుపు తాలుకా డబ్బు సమకూరుతుంది. దీనికి తోడు స్థానిక గ్రామీణ బ్యాంకు, ఉద్యానవన శాఖ, రాస్ అనే సంస్థల సహకారం అందడం వలన ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ టర్నోవర్ 2016 నాటికి రూ॥ 4 లక్షలకు చేరుకుంది. దీని ద్వారా వీరు 24 పాక్‌హౌస్‌లు (గోడౌన్‌లను) నిర్మించుకుని పంటను నిలువ చేసుకుంటున్నారు.

**ఫలితం :** 2013 కు ముందు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు వ్యక్తిగత రైతులుగా దళారుల దాడికి బలై 50% కంటే తక్కువ ధరకు అమ్ముకోవలసి వచ్చేది. కానీ ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు వల్ల వారి లాభాలు 20 శాతం వరకు పెంచడం జరిగింది.

**భవిష్యత్ ప్రణాళిక :** వీరు భవిష్యత్తులో ఒక కార్యాలయం మరియు పండించే గదులు ఏర్పాటు చేసుకోవడం అలాగే ఎగుమతి లైసెన్స్‌ను సంపాదించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలనుకుంటున్నారు.

## 12. కిసాన్ సువిధ రైతు ఉత్పత్తిదారుల సంస్థ

| | |
|---|---|
| సందర్శించిన తేదీ | 20/1/2017 |
| పంట | మామిడి |
| అధికారి | సహదేవరెడ్డి |
| బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ | 7 |
| సభ్యులు | 70 |
| విస్తీర్ణం | 100 ఎకరాలు (3 మండలాల్లో) |
| సగటు విస్తీర్ణం | 5 ఎకరాలు |
| స్థలం | బాకర పేట, సి.జి. గల్లు మండలం, చిత్తూరు జిల్లా. |

మే 2016 రిజిస్టర్ అయినప్పటికీ కార్యకలాపాలు 2007 నుంచి జరుగుచున్నవి.




**పటం-12.1 : కిసాన్ సువిధ రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థలం**

**ప్రముఖ రకాలు:** తోతాపురి, బంగినపల్లి


**సహాయకుడు :** షేక్ అబ్దుల్ ఆలీ

సభ్యత్వ నియమం : ప్రతి సభ్యుడు 20 నియమాలు పాటించవలసి ఉంటుంది. ఇందులో ముఖ్యమైనవి

- వర్గ వర్ణాలకు అతీతంగా సభ్యులందరినీ సమానంగా చూడాలి.

**సహకార సంస్థలు :** నోవా క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాన్‌సూన్ గ్రీన్ ఎర్త్ ఫార్మర్స్ అండ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

**ఉద్దేశ్యం :** వినియోగదారులకు, ఎగుమతి మార్కెట్‌లకు నేరుగా రైతులను అనుసంధానం చేయుట ద్వారా అధిక లాభాలు పొందేలా చేయడం.




పటం-12.2 : సంస్థ నిర్మాణం

## విధులు మరియు బాధ్యతలు :


**మేనేజింగ్ డైరెక్టర్ :**

- మార్కెటింగ్, ఆర్థిక మరియు కార్యనిర్వాహక విధులు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు సంబంధించినవి నిర్వహించడం
- సహకార కంపెనీలతో కలసి రైతులు నాణ్యమైన ఉత్పత్తులు పెంచేలా చేయడం

**బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ :** క్లస్టర్ స్థాయిలో నెలకు ఒకసారి కలిపి సమీక్షించుకోవటం. ఏటా సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించి ఆర్థిక ప్రణాళిక మరియు విధి విధానాలను నిర్దేశించుకోవడం. అలాగే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవడం. అలాగే స్వయం నిర్ణయాధికారాన్ని కలిగి ఉండడం. అలాగే రైతు సభ్యులతో కలిసి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవడం.

**నోవా ఫుడ్స్ అండ్ ఎమ్.జి.ఇ ఫామ్స్ :** వీరు రైతు ఉత్పత్తిదారుల సంస్థతో కలిసి పంట ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్‌లో ప్రముఖ పాత్ర వహిస్తారు. అదే విధంగా రైతుకు అధిక లాభం వచ్చేటట్టుగా పంటను సేకరిస్తారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు :




పటం-12.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు.

- **రెయిన్ ఫారెస్ట్ సర్టిఫికేషన్ :** ఇది 100 అంశాల మీద ఆధారపడి, ఇచ్చే అంతర్జాతీయ ధృవీకరణ సంస్థ. దీని ద్వారా పంట తక్కువ రసాయన అవశేషాలతో కూడిన పంటగా ధృవీకరింపబడుతుంది.
- **కిసాన్ సువిధ రైతు ఉత్పత్తిదారుల సంస్థ** అనేది భారతదేశంలో మొట్ట మొదట ఈస్థాయి ధృవీకరణ పొందిన సంస్థ. దీని వలన సుమారు 20% అధిక లాభాలు పొందడానికి వీలు పడుతుంది. దీనికి కావలసిన అన్ని రకాల పత్రాల సమీకరణ షేక్ అబ్దుల్ ఆలీ నిర్వహిస్తారు.
- **మార్కెట్ అనుబంధాలు :** మామిడి పళ్ళు, గుత్తగా అమ్మకం దారులకి ప్రమేయం లేకుండా అమ్మడం జరుగుతుంది. కొనుగోలుదారుడు రైతు ఉత్పత్తిదారుల సంఘం పంట క్షేత్రాలకు వచ్చి, పంటను పరిశీలించి, బేరసారాలు పొడిగించిన తరువాత ఒక ధరను నిర్ధారించడానికి నాణ్యతా ప్రమాణాల అందుకోవడం జరుగుతుంది. పండ్ల బరువు, రంగును బట్టి వాటిని గ్రేడింగ్ చేయడం.
    - **స్థానిక మార్కెట్ సంబంధాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థానికంగా ఉండే హెరిటేజ్, మదర్ డైరీ, ట్రోపికానా వంటి సంస్థలకి పండ్లను అమ్మడం జరుగుతుంది. హెరిటేజ్, మదర్ డైరీ బంగినపల్లి రకాన్ని, ట్రోపికానా తోతాపురి రకాన్ని ఎక్కువగా తీసుకుంటాయి. వీటితో పాటు అబ్దుల్ నిర్వహించే మామిడి గుజ్జు యూనిట్ ద్వారా గుజ్జు సేకరింపబడి వివిధ ఐస్‌క్రీమ్ మరియు శీతల పానీయాల పరిశ్రమకు అందజేయడం జరుగుతుంది.
    - **ఎగుమతులు :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ తన పంటని మొత్తం నోవా క్వాలిటీ ఫుడ్స్ ద్వారా ఎగుమతి చేస్తుంది.
- **నాణ్యతా ప్రమాణాలు పెంచడం :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్షేత్ర నిర్వాహకుల ద్వారా పంట క్షేత్రాలను పర్యవేక్షించడం జరుగుతుంది. వీరు బోర్డ్ డైరెక్టర్స్‌కి మరియు సభ్యులకు రైన్ ఫారెస్ట్ సర్టిఫికేషన్‌సంస్థ నాణ్యతా ప్రమాణాలకు తగినట్టు పంట పండించడానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తారు.

**చరిత్ర :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ షేక్ అబ్దుల్ ఆలీ అనే ఎన్.ఆర్.ఐ చే ఒక గుజ్జు తీయు యూనిట్‌గాను మరియు ఎగుమతి కంపెనీగా 2016లో స్థాపించబడింది. ఇది కార్మికంగా 70 మంది సభ్యులతో పగడ్బందీ విధి విధానాల ద్వారా రైన్‌ఫారెస్ట్ ధృవీకరణకు తగినట్టు నిర్వహించబడింది. ప్రస్తుతం ఇది 350మంది సభ్యులను చేర్చుకునే దిశగా ప్రణాళికను తయారు చేస్తుంది.

**కాల చక్రం :**

| సంవత్సరం | కార్యక్రమం |
|---|---|
| 2015 | రైన్ ఫారెస్ట్ ధృవీకరణకు అనుగుణంగా నిర్దేశించిన రైతులతో కార్యక్రమాలను నిర్వహించడం |
| 2016 | రైతు ఉత్పత్తిదారుల సంస్థ నమోదు, రైన్ ఫారెస్ట్ ధృవీకరణ, ప్యాక్ హౌస్ కట్టడం, 5000 టన్నుల మామిడిని అమ్మడం |
| జనవరి 2017 | ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకోవడం |
| మే 2017 | రూ॥ 10/- ఒక షేర్ చొప్పున ఎకరానికి 200 షేర్‌ల చొప్పున 50 లక్షల షేర్ క్యాపిటల్‌ను వసూలు చేసే ప్రణాళిక |

**పంట వివరాలు :** 5 మండలాల్లో సుమారు 3 మండలాలు రైతు ఉత్పత్తిదారుల సంస్థ కు సంబంధించినవి. ఇందులో 80% నేల మామిడి పంట క్రింద ఉంది. అందులో 99% డ్రిప్ ఇరిగేషన్ క్రింద ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| ప్రముఖ రకాలు | | బంగినపల్లి, తోతాపురి | |
| చెట్లు/ ఎకరానికి | | 40-50 | |
| కోత సమయం | | మే. జూన్ | |
| 3 సం॥ తరువాత పూత మొదలవుతుంది. | | | |
| దిగుబడి 5 సం॥ తరువాత | | 5 టన్నులు/ ఎకరానికి | |
| ముడి సరుకు ఖర్చు | | ఎకరానికి రూ॥ 10,000/- | |
| బంగినపల్లి | | తోతాపురి | |
| ఎగుమతి ధర | రూ॥ 35-40/ కిలో | గుజ్జు తీయు ధర | రూ॥ 17/కిలో |
| స్థానిక మార్కెట్ ధర | రూ॥ 28-30/ కిలో | ఇతర గుజ్జు తీయు ధర | రూ॥ 15/ కిలో |

## రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆర్థిక వివరాలు :

- 2016లో టర్నోవర్: రూ॥ 5 లక్షలు
- అమ్మిన ఉత్పత్తి ధర: రూ॥ 1.5 కోట్లు
- 2016లో అమ్మిన ఉత్పత్తి: 5000 టన్నులు

2017లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ, 2016లో అమ్మిన ఉత్పత్తికి 4 రెట్లు అమ్మే ప్రణాళిక చేస్తుంది. దీని ద్వారా సుమారు 5 కోట్లు జమీకరించడం జరుగుతుంది. వారి ఉద్దేశ్యం ప్రకారం పైనాపిల్ వంటి ఇతర పంటలను కూడా కలుపుకున్నట్లయితే టర్నోవర్ రూ॥ 10 కోట్లకు చేరుతుంది.

**ఫలితం :** 2016లో ప్రాథమికంగా కార్యక్రమాలు నిర్వహించడం వలన ఫలితం ఆశించిన మేరకు రాలేదు. తొలుత రైతులు ఎకరానికి రూ॥ 8000/- సంపాదిస్తే దళారులు రూ॥ 60,000 వరకు లాభం సంపాదించారు. కానీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ పెట్టిన తరువాత రైతులకు 20% వరకు అధిక ధర లాభించడం వలన ప్రస్తుతం రైతులకు లాభాలు రూ॥ 60,000 వరకు పెరిగాయి.

**భవిష్యత్ ప్రణాళిక :** 2017లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ రూ॥ 5 కోట్ల మార్కెట్ ఉత్పత్తిని పెంచాలని ఆశిస్తుంది. జనవరి 2017లో విశాఖపట్నంలో గుజ్జు, రసం మరియు ఇతర ప్రాసెసింగ్ విధానాలకు అవసరమైన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. పైన తెలిపిన విధంగా మే 2017 నాటికి రూ॥50 లక్షల షేర్ క్యాపిటల్ వసూలు చేయడం. అగ్రీ క్లీనిక్స్ ఏర్పాటు చేయటం ద్వారా 20% ఖర్చు తగ్గించుకోవడం. మామిడిలో అంతరపంటలను సాగు చేయటంతో పాటు పైనాపిల్, ద్రాక్ష వంటి ఇతర పంటలను కూడా ప్రాసెస్ చేయటం. 2020 నాటికి 5000 మంది రైతులతో కలిసి పని చేయటం. సుమారు రూ॥7 కోట్ల వ్యయంతో శీతలీకరణ గోదాములు మరియు గదులు ఏర్పాటు చేయటం ద్వారా మౌళిక సదుపాయం చేకూర్చడం.

## 13. చెల్దిగాని పల్లె రైతు సహకార సంస్థ సహకారంతో చైతన్య రైతు మిత్ర సంస్థ

| | |
|---|---|
| సందర్శించిన తేదీ | 21/1/2017 |
| వస్తువు | కూరగాయలు మరియు పూలు |
| అధికారి | ఉమాపతి |
| కార్యదర్శి | చంద్రశేఖర్ రెడ్డి |
| బోర్డ్ డైరెక్టర్స్ | 4 |
| సభ్యులు | 145 |
| గ్రామాలు | 10 (వి. కోట, రామ కుప్పం, శాంతిపుర కుప్పం మండలాలు) |
| విస్తీర్ణం | 450 ఎకరాలు |
| సగటు విస్తీర్ణం | 3-4 ఎకరాలు |
| స్థలం | చల్దిగాని పల్లె, కుప్పం మండలం, చిత్తూరు జిల్లా |

2006 లో ముడి సరుకుల సరఫరాకు గాను ప్రాధామిక సంఘంగా గుర్తింపబడింది. 2011 నుండి రై.ఉ.సా. విధులను నిర్వహిస్తుంది.





**పటం-13.1 : చల్దిగానిపల్లె రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థలం**

**సభ్యత్వ రుసుం :** రు. 1133/- (రు.. 1000/- షేర్ కాపిటల్ + రు. 133 ప్రవేశ రుసుము)

**రైతు మిత్ర గ్రూపునకు ప్రవేశ రుసుము :** రూ. 2500/-

**ముఖ్య ఉద్దేశ్యం :** కొనుగోలుదారులతో నేరుగా కాంట్రాక్టు కుదుర్చుకుని రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేటట్లు చేయడం

**సంస్థ నిర్మాణం :** సంస్థ తాలుకా ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో కూరగాయల సేకరణ కూలీల ద్వారా జరుగుతుంది. సంస్థ విధివిధానాలను అనుసరించి అన్ని నిర్ణయాలు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు ప్రెసిడెంటు కలిసి సంయుక్తంగా తీసుకుంటారు.




**పటం-13.2 : సంస్థ నిర్మాణం**

### విధులు మరియు బాధ్యత :

**ప్రెసిడెంట్ :** సభ్యులందరితోటి మంచి సంబంధాలు ఏర్పరచుకోవటం.

- కొత్త వినియోగదారులతో ఒప్పందాలు కుదుర్చుకుని మార్కెట్‌ను విస్తరించుకోవడం
- ఆర్థిక ప్రణాళిక తయారు చేయటం
- డైరెక్టర్స్ నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవటం

**కార్యదర్శి :**

- విధి నిర్వహణలో ప్రెసిడెంట్‌కు సహకరించడం
- ఆఫీసు సిబ్బందికి దిశ, దశ నిర్దేశించడం


**డైరెక్టర్స్ :**

- నెలవారీ సమావేశాల్లో రై.ఉ.సా.కు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం
- రైతు ఉత్పత్తిదారుల సంస్థకి లక్ష్యాలు నిర్దేశించడం
- రైతు ఉత్పత్తిదారుల సంస్థఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడం.

**ఆఫీసు సిబ్బంది :**

- కూరగాయల సమీకరణ మరియు పంపిణీలో ఉండే అన్ని విధులు నిర్వహించడం.

**విధులు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ ముఖ్యంగా 5 విధులను నిర్వహిస్తుంది.




**పటం–13.3 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ విధులు**

**1. అవగాహనా యాత్రలు :** గడచిన 8 సం॥లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ వ్యవసాయంలో మెళకువ మరియు జీవ సముపార్జన కొరకు ఎన్నో అవగాహనా యాత్రలు చేపట్టింది.

- **చండీఘర్, పంజాబ్ :** 2008లో బంగాళదుంప వ్యవసాయ విధానాలు నేర్చుకోవడానికి
- **కోయంబత్తూర్, తమిళనాడు :** 2017లో తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి జైన్ సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న అధిక సాంద్రత మామిడి సాగు విధానాన్ని
- **మైసూర్, కర్నాటక :** 2017లో కూరగాయల సాగులో మెళకువలను
- **తిరుచూర్, తమిళనాడు:** అరటిసాగులో మెళకువల కోసం ఒకసారి మరియు ఇగ్‌జారా పూలసాగుకోసం ఒకసారిగా, రెండుసార్లు సందర్శించుకోవడం జరిగింది.
- **క్రోసూరు, కర్నాటక:** ఖచ్చిత వ్యవసాయ విధానాల మీద, ఉద్యాన శాఖ వారి సహకారంతో రెండు మూడు దఫాలుగా సందర్శించడం జరిగింది.
- **సిమ్లా, హిమచల్‌ప్రదేశ్ :** 2016లో బంగాలదుంప చిప్స్ కోసం సందర్శించడం జరిగింది.

ఇవన్నీ కూడా ఉద్యానవనశాఖ సహకారంతోను మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారు పొదుపు చేసుకున్న వనరులతో కలిపి సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ జిల్లాలోనే పేరొందింది కావడం చేత నెదర్లాండ్, దక్షిణాఫ్రికా వంటి దేశాల నుంచి కూడా రైతులు దీనిని సందర్శించడం జరిగింది.



**పటం 13.4 : ఫార్మర్స్ వసతి ఫ్రమ్ నెదర్లాండ్**



**పటం–13.5 : ఫార్మర్స్ వసతి ఫ్రమ్ సౌత్ ఆఫ్రికా**

**నాణ్యతా ప్రమాణాల పెరుగుదల :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ బెంగుళూరుకు చెందిన 3 విశ్రాంత శాస్త్రవేత్తలు (తక్షణం స్పందించే) సహకారంతో తగిన నాణ్యతా ప్రమాణాలను పాటిస్తోంది. వివిధ శిక్షణా కార్యక్రమాలు, వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన కొత్త రకాల విత్తనాలను క్షేత్ర పరిశీలన ద్వారా నిర్ధారించుకుని తోటి రైతులకు అందజేసి సాగు చేయడం జరుగుతుంది. ఇది ముఖ్యంగా మామిడి, బొప్పాయి, బంగాళాదుంప, ద్రాక్షా, గులాభి మరియు కూరగాయల వంటి పంటల్లో జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమాలు నాబార్డు వారి ఆర్థిక సహకారంతో "అధునాతన సాగు విధానాలు, నాణ్యత ప్రమాణాలపై" జరుగుతాయి.





**పటం–13.6 : ఎ) చిప్స్ బంగాళదుంప సేద్యం మీద శిక్షణ కార్యక్రమం,**
**బి) డా॥ ప్రకాశ్ చేత ద్రాక్ష మరియు అరటి సేద్యం మీద శిక్షణ కార్యక్రమం–సీనియర్ సైంటిస్ట్ ఐ.ఐ.హెచ్.ఆర్. బెంగుళూరు,**
**సి) వై.టి.ఎన్. రెడ్డి చేత మామిడి సేద్యం మీద శిక్షణ కార్యక్రమం–సీనియర్ సైంటిస్ట్ ఐ.ఐ.హెచ్.ఆర్. బెంగుళూరు**
**డి) ఐ.ఐ.హెచ్.ఆర్. బెంగుళూరు శాస్త్రవేత్తల ద్వారా బొప్పాయి సేద్యంపై శిక్షణ కార్యక్రమం**

**మార్కెట్ సంబంధాలు మరియు టి.టి.డి. కాంట్రాక్ట్ :** ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సుమారు 8 టన్నులు కూరగాయలను టి.టి.డి.కు సంబందించిన 22 సంస్థలకు రెండు రోజులకొకసారి, 400 కిలోల పూలను మరియు నెలకు సుమారు 5టన్నులబంతిపూలను సరఫరా చేస్తాయి. సంస్థలు నిర్దేశించిన ప్రకారం కూరగాయలు సరఫరా చేయటం జరుగుతుంది. వీటి ధర స్థానిక రైతు బజారు రేట్లను బట్టి నిర్ధారించబడుతుంది. టి.టి.డి. కి సంబంధించిన 22 సంస్థలే కాక బెంగుళూరు, చెన్నై వంటి ఇతర నగరాల్లోని విద్యా సమూహాలకు కూడా వీరు కూరగాయలను సరఫరా చేస్తారు.

### కూరగాయల సరఫరా విధానం :

- ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతు సభ్యులందరికీ అందుబాటులో ఉన్న సరుకు గురించి తెలియజేస్తుంది.
- కొనుగోలు సంస్థ అవసరమైన సరుకు వివరాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థ కు ఫోను ద్వారా గానీ, మెయిల్ ద్వారా గాని తెలియజేస్తుంది.
- అన్ని ఆర్డర్లు సేకరించిన తరువాత రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక టన్ను సామర్థ్యం ఉన్న ట్రక్కులలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ యార్డుకు సరుకును చేరవేస్తుంది. తగినంత సరుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యుల దగ్గర లేకపోయినట్లయితే తోటి రైతుల నుంచి (సభ్యులు కానివారు) సేకరిస్తుంది.


Off.: 08153-267221,
Cell: 9704932600, 9966173339, 9966173393, 9908662866.
నెం. 3931 తేది 20/1/2017
చెల్దిగానిపల్లి ఉద్యాన రైతుల పరస్పర సహాయక సహకార సంఘం (రి)
చెల్దిగానిపల్లి, రామకుప్పం మండలం, చిత్తూరు జిల్లా (ఆం.ప్ర)
పేరు NVK
అడ్రసు CGP

| వివరములు | క్రేట్ల సంఖ్య | తూకం | కిలో ధర | మొత్తం |
|---|---|---|---|---|
| Ridge Gurd | | 125x | 25 | 3125 |

B.B.W-3

**పటం–13.7 : రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఇచ్చిన రైతు రసీదు**

- రైతు ఉత్పత్తిదారుల సంస్థ వద్ద యున్న తూనిక యంత్రం ద్వారా ప్రతి రైతుకు సంబంధిత రసీదు ఇవ్వబడుతుంది.
- ఇలా సేకరించిన కూరగాయలను గ్రేడింగ్ చేసి పెట్టెలలో పెట్టి పైన తెలిపిన (తిరుపతిలో) సంస్థకు సరఫరా చేయటం జరుగుతుంది.
- తిరుపతిలో కూలీలు వీటిని అన్ని సంస్థలకూ అందజేస్తారు.
- టి.టి.డి. రైతు ఉత్పత్తిదారుల సంస్థకు నెలవారీ గాను, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులకు రోజువారీగా గానీ, నెలవారీగా గానీ చెల్లింపులు చేస్తుంది.


**పూల సరఫరా విధానం:** పూలు ప్రతిరోజు సాయంత్రం బస్సులో టి.టి.డి. కు పంపబడతాయి.

- రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఉద్యోగి సమక్షంలో ప్రతిరోజూ ప్రొద్దునే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూలు సేకరింపబడి ట్రక్కుల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘం యార్డుకు చేరవేయబడతాయి.
- బంతిపూలు స్థానిక మహిళలచే దండలు గాను, ఇతర పూలు విడిగానూ సేకరించబడతాయి.
- ఇలా సేకరించిన పూలను తడిగోనే సంచులలో ప్రతి రోజు తిరుపతికి, అక్కడ నుండి తిరుమలకు చేరవేయడం జరుగుతుంది.
- టి.టి.డి. రవాణా ఖర్చులో సగాన్ని డెలివరీ చార్జీలుగా అందజేస్తుంది.
- ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం మూడు రోజులకొకసారి చెల్లింపు చేయవలసి ఉన్నప్పటికీ నెలవారీ చెల్లింపులే జరుగుతున్నాయి.
- రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూరగాయలకి రూ. 2/– కిలో చొప్పున, పూలకు రూ. 5/– చొప్పున కమీషన్ వసూలు చేస్తుంది. ఇందులో కొంత రవాణా ఖర్చుగాను, మిగిలింది రై.ఉ.స. నిర్వహణ ఖర్చుగానూ ఉపయోగపడుతుంది.


కొన్ని సందర్భాల్లో కూరగాయల మార్కెట్ రేటు రైతు బజార్లు రేటు కన్నా అధికంగా ఉన్నప్పుడు ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా టి.టి.డి. కు అమ్మడానికి ఇష్టపడరు. అటువంటి సంధర్భాలలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ స్థానిక మార్కెట్ ధరకు కూరగాయలు కొని టి.టి.డి.కు రైతుబజారు రేట్లకు నష్టానికి అమ్ముతుంది. ఇలా చేయటం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థ కూరగాయల ధరల హెచ్చు తగ్గులను నియంత్రించడమే కాక రైతుకి ధర గ్యారంటీ కూడా ఇస్తుంది.



**పటం−13.8 :** బంతిపూల దండలను తయారు చేస్తున్న మహిళలు




**పటం−13.9 :** కూరగాయల సరఫరా పట్టిక




**పటం–13.10 : పూల సరఫరా పట్టిక**

**టి.టి.డి. సంస్థలు (కూరగాయలు సరఫరా చేయబడునవి)**

| వ.సం. | సంస్థ పేరు |
|---|---|
| 1 | శ్రీ వెంకటేశ్వర వేద పాఠశాల, తిరుమల |
| 2 | ఎస్.వి. ఉద్యోగుల క్యాంటిన్, తిరుమల |
| 3 | ఎస్.వి. విశ్రాంతి గృహ క్యాంటిన్, తిరుమల |
| 4 | ఎస్.వి. నిత్య అన్నదానం, తిరుచానూర్ |
| 5 | ఎస్.జి.ఎస్. ఆర్ట్స్ కాలేజ్ హాస్టల్, తిరుపతి |
| 6 | శ్రీనివాస కాంప్లెక్స్, తిరుపతి |
| 8 | శ్రీ వెంకటేశ్వర పేదల గృహం, అక్కరాంపల్లి, తిరుపతి |
| 9 | శ్రీ వెంకటేశ్వర క్యాంటీన్ (పరిపాలన భవనం), తిరుపతి |
| 10 | ఎస్.వి. ఒరియంటల్ కాలేజి హాస్టల్, తిరుపతి |
| 11 | ఎస్.వి. వికలాంగుల శిక్షణా కేంద్రం, తిరుపతి |
| 12 | ఎస్.వి. స్కూల్, జూ.కాలేజి డిప్లమా హాస్టల్, తిరుపతి |
| 13 | ఎస్.వి. ఆయుర్వేద కాలేజ్ (పురుషుల విభాగం), తిరుపతి |
| 14 | ఎస్.వి. ఆయుర్వేద కాలేజ్ (మహిళా విభాగం), తిరుపతి |
| 15 | ఎస్.వి. జూనియర్. కాలేజ్ హస్టల్, తిరుపతి |
| 16 | ఎస్.వి. ఆర్ట్స్ కాలేజ్ హస్టల్, తిరుపతి |
| 17 | ఎస్.వి. వేదిక్ యూనివర్సిటీ, తిరుపతి |

18 ఎస్.వి. విశాంత్రి గృహ క్యాంటీన్, తిరుపతి

19 ఎస్.వి. మహిళా డిగ్రీ కళాశాల హస్టల్, తిరుపతి

20 ఎస్.వి. మహిళా జూ॥ కళాశాల హస్టల్, తిరుపతి

21 ఎస్.వి. మహిళా పాలిటెక్నిక్ హస్టల్, తిరుపతి

22 ఎస్.వి. మహిళా సంగీత నృత్య కళాశాల హస్టల్, తిరుపతి

**ముడి సరుకు విక్రయ కేంద్రం :** రైతు ఉత్పత్తి దారుల సంస్థ స్థానిక రైతు మిత్ర గ్రూపులతో కలసి ముడిసరుకు విక్రయ కేంద్రం నిర్వహిస్తుంది. వీటిలో రైతులకు ఇతర సభ్యులకు, సభ్యులు కాని వారికి సమంగా ఒకే ధరకు వస్తువులు అమ్మడం జరగాలి.




**పటం-13.11 : ఇన్పుట్ రిటైల్ స్టోర్ రైతు మిత్ర గ్రూపు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థచే సహకారంగా నడుస్తుంది.**

**సహకార రుణాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ సహకారంతో రైతుమిత్ర గ్రూపులు సుమారు 5లక్షల వరకు రైతులు పొదుపు చేసుకున్న మొత్తం నుంచి రుణాలు ఇవ్వడం జరుగుతుంది.

**రైతు ఉత్పత్తి దారుల సంస్థ చరిత్ర :** 1997లో 1600 ఎకరాల్లో సూక్ష్మ సేద్య ప్రాజెక్టుగా ప్రారంభించబడింది. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు తరచుగా వస్తుండటం వలన ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎంతగానో అభివృద్ధి చెందింది. 23.06.2003 న 17 మంది సభ్యులతో శ్రీ చైతన్య రైతు మిత్ర సంఘం ప్రారంభించబడినది. 2006లో తొలుత ముడిసరుకుల దుకాణం తెరచి వ్యాపారం ప్రారంభించారు. ఈ గ్రూపు దగ్గర రూ.1,25,000 పొదుపు సొమ్ము మరియు ప్రతీ సభ్యుడు రూ.25,000/- చొప్పున రూ.4,25,000/- క్యాపిటల్‌గా సేకరించడానికి బ్యాంకులో జతచేసి, మొత్తం రూ.6,50,000/-తో 20.01.2007న పురుగు మందులు మరియు ఎరువుల రిటైల్ దుకాణాన్ని ప్రారంభించారు. దీనిని ముందుగా చల్దిగానిపల్లె ఉద్యాన రైతుల పరస్పర సహకార సంఘంగా 4 మండలాల నుంచి 143 మంది రైతులతో రిజిస్టర్ చేయటం జరిగింది. దీనికి తోడు మరో రూ.2 లక్షలు జత చేసి విత్తనాల వ్యాపారం కూడా నిర్వహించడం జరిగింది.

శ్రీ ఎమ్.కె.సింగ్ అనే టి.టి.డి. విజిలెన్స్ అధికారి రైతు బజారు హెడ్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థకు టి.టి.డి.కు అనుసంధానం చేశారు. హైదరాబాదు, పలమనేరు మరియు తిరుపతిలో జరిగిన వివిధ దఫాల సమావేశాల తరువాత ఈ రై.ఉ.స. 22 టి.టి.డి. అనుబంధ సంస్థలకు 1 నెలపాటు సరఫరా చేయటానికి అంగీకారం కుదుర్చుకున్నాయి. నెల తరువాత 2 సంఘాల సంతృప్తి మేరకు ఈ కాంట్రాక్టు ఒక ఏడాదికి పొడిగించడమైనది. స్థానిక రైతులు సరైన పూల సరఫరా చేయకపోవడం వల్ల 2015లో ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థతో పూల సరఫరాకు కూడా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. తొలుత బంతితో ప్రారంభించి గులాబీ, లిల్లీ, పన్నీరుకు మరియు గన్నేరు, కనకాంబరం తదితర పూలను సరఫరా చేయడం జరిగింది. రాజకీయాలకు దూరంగా ఉండడం కోసం రైతులను కేవలం సభ్యులుగా మాత్రమే గుర్తించడమైనది.

సుమారు 50 మంది రైతులను సభ్యులుగాను అందులో 20 మంది గట్టి పాత్ర పోషిస్తూ సర్వ సభ్య సమావేశాల్లో నిర్ణయాధికారం కలిగి రైతు ఉత్పత్తిదారుల సంస్థ అభివృద్ధి చెందడానికి దోహదపడుతున్నారు.

**కాల చక్రం :**

| సంవత్సరం | కార్యక్రమం |
|---|---|
| 2006 | పరస్పర సహకార సంఘంగా నమోదు చేయబడింది. |
| 2008 | చండీగడ్, పంజాబ్‌లకు బంగాళదుంపల అవగాహన యాత్ర. |
| 2009 | తిరుచూర్ అరటి సాగు |
| 2011 | హొసూర్ ఖచ్చిత వ్యవసాయం |
| 2012 | కోయంబత్తూరు, తమిళనాడు వ్యవసాయ విశ్వ విద్యాలయం |
| 2013 | మైసూర్ కూరగాయల సాగు |
| 2014 | అర ఎకరంలో ఆఫీసు నిర్మాణం |
| 2014 | టి.టి.డి. కు కూరగాయల సరఫరా |
| 2014 | తిరుచూర్, ఇజారా పూల సాగు |
| 2015 | టి.టి.డి. కు పూల సరఫరా |
| 2015 | మైసూర్ ఖచ్చిత వ్యవసాయం |
| 2016 | సిమ్లా బంగాళదుంపల సాగు |

**పంట వివరాలు :** రైతు ఉత్పత్తిదారుల సంస్థ 38 రకాల పళ్ళు మరియు కూరగాయలు టి.టి.డి. కు సరఫరా చేస్తుంది.

| | | | | |
|---|---|---|---|---|
| టమాటా | బూడిద గుమ్మడి | బెండ | కాకర | బీర |
| పచ్చిమిర్చి | కొత్తిమీర | అరటి | బఠాణి | చిక్కుళ్ళు |
| గోబీ పువ్వు | క్యాబేజీ | క్యారెట్ | దొండ | బంగాళదుంప |
| ఉల్లి | గోరు చిక్కుళ్ళు | దోస | అనప | పొట్ల |
| అరటికాయ | బల్ల చిక్కుడు | చేమదుంప | ములక్కాడ | ఆకు కూరలు |
| పుదీనా | కంద | బీట్‌రూట్ | క్యాప్సికమ్ | ముల్లంగి |
| బెంగుళూరు వంకాయ | వంగ | అల్లం | కరివేపాకు | ధనియాలు |
| మామిడి | తీపి గుమ్మడి | కోల్ కోల్ | | |

ఇందులో తరచుగా లభించని కొన్ని కూరగాయలను స్థానిక మార్కెట్లలో కొనుగోలు చేసి టి.టి.డి. కు సరఫరా చేయటం జరుగుతుంది. వీటితో పాటు కాలానుగుణంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ పూలను కూడా టి.టి.డి. కు సరఫరా చేస్తుంది.

**రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆర్థిక వివరాలు:** రైతు ఉత్పత్తి దారుల సంస్థ సుమారు మూడు కోట్ల విలువైన ఉత్పత్తులను టి.టి.డి.కు సరఫరా చేసింది. దీని ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థ సంవత్సరానికి రూ. 2 లక్షల నికర లాభాన్ని ఆర్జించింది. ఈ రైతు ఉత్పత్తి దారుల సంస్థలో 13 మంది శాశ్వత ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. శ్రీ ఎమ్.కె.సింగ్, టి.టి.డి.తో కాంట్రాక్టు కుదుర్చుకున్న తరువాత రూ. 5 లక్షల మూలనిధిని వడ్డీ లేని రుణంగా ఇవ్వడం జరిగింది. దీనితో పాటు కూరగాయల పెట్టెలను కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ నెలకు సుమారు రూ. 2 లక్షలను కూలీల కొరకు మరియు రవాణా ఖర్చులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో కొంత మొత్తాన్ని బ్యాంకు నిర్వహణ కోసం కూడా వాడటం జరిగింది.

దీనితో పాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఒక ఉద్యోగిని పూల నిర్వహణకు, ఇద్దరు ఉద్యోగులను రైతు ఉత్పత్తి దారుల సంస్థ యార్డు నిర్వహణకు ఉపయోగిస్తున్నారు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ తమ వద్ద ఉన్న మొత్తాన్ని తమ 1/2 ఎకరం భద్రతగా చూపించి సుమారు రూ. 10 లక్షలను స్థానిక బ్యాంకు నుండి తీసుకోవటం జరిగింది. తమ ఖర్చులన్నీ పోను 2014-15 సంవత్సరానికి రూ. 3 లక్షలు నికర లాభం ఆర్జించటం జరిగింది. వీటితో పాటు ఉద్యానవన శాఖ నుంచి రూ. 25,000 నిధిని, 45 హెచ్.పి. ట్రాక్టర్‌ను రూ. 6 లక్షల విలువైన సీడ్ డ్రిల్ మరియు మల్చింగ్ యంత్రాన్ని, రూ. 1.5 లక్షల విలువైన మిని ట్రాక్టర్‌ను 50 శాతం సబ్సిడీ పైన సేకరించడం జరిగింది. వీటితో పాటు రెండు ఒక టన్ను కెపాసిటీ ట్రక్కులను 50 శాతం సబ్సిడీ ద్వారా ఉద్యానవన శాఖ నుండి సంపాదించారు.




**పటం-13.12 : 45-హెచ్.పి. ట్రాక్టర్**



**పటం 13.13 : మల్చింగ్ మిషన్**



పటం-13.14 : ఒక టన్ను కెపాసిటి గల ట్రక్కు

**ఫలితం :** శాస్త్రవేత్తలతోనూ మరియు సిబ్బందితోను తరచుగా కలుస్తుండటం వల్ల, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంను అందిపుచ్చుకుంటున్నారు. టి.టి.డి.తో వ్యాపార లావాదేవీలు నిర్వహించడం వలన రైతులకు 20 శాతం వరకు అధిక లాభాలు ఆర్జించటానికి వీలు పడింది. అలాగే రైతులు నాబార్డు మరియు ఉద్యానవన స్కీములను సద్వినియోగం చేసుకోగలిగారు.

### గ్రూపు ద్వారా నిర్వహించిన సంక్షేమ కార్యక్రమాలు :

1. పశు సంరక్షణ క్యాంపుల ద్వారా టీకాలు వేయించడం.
2. 60 మంది స్కూలు విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ.
3. వాణిజ్య పంటపై ఒక పుస్తకాన్ని ప్రచురించి, సభ్యులకు ఉచితంగాను, సభ్యులు కాని వారికి 50% సబ్సిడీతోను ఇవ్వడం జరిగింది.
4. 50 మంది రైతులకు డ్రైవింగ్ లైసెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.
5. రైతులకు, శాస్త్రవేత్తల ద్వారా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.
6. సభ్యులందరికీ “అన్నదాత” సభ్యత్వం ఏర్పాటు చేయడం జరిగింది.
7. గ్రామస్తులకు ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది.

### భవిష్యత్తు ప్రణాళిక :

- సేంద్రీయ ఉత్పత్తుల వాడకం పెంచి రసాయన ఉత్పత్తుల వాడకం తగ్గించడం.
- సహకార వ్యవస్థను బలోపేతం చేయడం.
- కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను మెరుగు పరచడం.
- దళారుల దోపిడికి గురి కాకుండా మార్కెట్ సంబంధాలు మెరుగుపరచడం.
- మంచి వ్యవసాయ విధానాలపై నెలవారీ కార్యశాలలు నిర్వహించటం.

**అవార్డులు :**





పటం–13.15 : చిత్తూరు రైతు సంస్థ ద్వారా ఉత్తమ రైతు సేవా అవార్డు



పటం–13.16 : తిరుపతి రైతు బజారు ద్వారా ఉత్తమ రైతు అవార్డు

**విశ్లేషణ :** ఈ రై.ఉ.స. నిజంగా నేరుగా వినియోగదారుని చేరుకునే కూరగాయల సరఫరా వ్యవస్థలో ఒక మంచి మార్గదర్శి. వీరు సాధ్యమైనంత ఎక్కువ మంది వినియోగదారులను చేర్చుకొనవచ్చు. తమ విధి విధానాలను నిర్ధారించుకోవాలి. కానీ వారు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ప్రస్తుతం రై.ఉ.స. 20% మంది రైతుల అవసరాలనే తీరుస్తుంది. కోల్డ్ స్టోరేజ్ సదుపాయం కూడా వచ్చినట్లయితే ఈ శాతాన్ని కూడా పెంచవచ్చు.




**పటం-13.17 : కూరగాయల సరఫరా గొలుసు**

## 14. రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పర్యావలోకనం

పట్టిక 14.1: రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రధాన లక్షణాలు

| క్ర.సం. | రైతు ఉత్పత్తిదారుల సంఘం | ఉత్పత్తి | సభ్యులు | టర్నోవర్ 2016 (రూ॥) | పరిమాణం 2016 | సభ్యుల మొత్తం ఉత్పత్తిలో నిర్వహించబడిన శాతం | లబ్ధి పొందిన రైతులు 2016 | లబ్ధి పొందిన వారి శాతం | జత చేయబడిన విలువ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | చంద్రగూడెం | మల్లె | 250 | ఈ 9 రైతు ఉత్పత్తిదారుల సంఘం లు ఇప్పటి వరకు ఉత్పత్తి నాణ్యత పెంచడానికి మరియు పని చేయు విధానాన్ని ఏర్పాటుపై ప్రధానంగా దృష్టి సారించాయి. | | | | | |
| 2 | నోవీల్ | కొబ్బరి | 13000 | | | | | | |
| 3 | ఆంధ్ర కశ్మీర్ | పసుపు, అనాస | 1150 | | | | | | |
| 4 | మన తోట | పసుపు, మామిడి, లిచి | 500 | | | | | | |
| 5 | పాకలపాడు | కూరగాయలు | 650 | | | | | | |
| 6 | రైతుల జట్టు | కూరగాయలు, చక్కెర | 440 | | | | | | |
| 7 | విజయనగరం | కొబ్బరి | 1500 | | | | | | |
| 8 | చేతన | వేరుశనగ | 60 | | | | | | |
| 9 | ఆంజనేయ | పండ్లు | 600 | | | | | | |
| 10 | చిన్న ఒగిరాల | కూరగాయలు | 250 | 70,000 | 200 టన్నులు | 10% | 80 | 32% | 2% |
| 11 | శ్రీ విఘ్నేశ్వర | అరటి | 216 | 5,00,000 | 17,00 గెలలు | 60% | 150 | 70% | 20% |
| 12 | మంగళాద్రి | పసుపు | 500 | 1,50,000 | విపణిలో తగిన వాటా సాధించడానికి తద్వారా సంఘం టర్నోవర్ సాధించడానికి కృషి చేయాల్సి ఉంది. | | | | 15% |
| 13 | శ్రీ సిద్దేశ్వరా | మామిడి | 500 | 3,00,000 | 3500 టన్నులు | 20% | 70 | 14% | 30% |
| 14 | కిసాన్ సువిధ | మామిడి (2016 ప్రారంభ సం॥) | 70 (2017 కల్లా 350పైగా | 5,00,000 | 5000 టన్నులు | 100% | 70 | 100% | 20% |
| 15 | చెల్దిగాని పల్లె | కూరగాయలు | 145 | 3,00,000 | 1160 టన్నులు | 20% | 40 | 28% | 20% |

పట్టిక 14.2: రైతు ఉత్పత్తిదారుల సంస్థల మెరుగైన పనితీరుకు సూచనలు.

| క్ర. సం. | రైతు ఉత్పత్తిదారుల సంఘం | సంస్థ | విపణి | మౌళిక సదుపాయాలు | ప్రణాళిక | కెపాసిటి బిల్డింగ్ |
|---|---|---|---|---|---|---|
| 1. | చంద్రగూడెం | ప్రత్యేక పని విధానాన్ని తయారు చేసుకోవాలి | | | ఆదాయం మరియు పని విధానానికి సంబంధించిన వ్యాపార ప్రణాళికను తయారు చేసుకోడం | |
| 2. | నోవీల్ | | వ్యాపార అవకాశాలపై అవగాహనకు పరిశీలన చేయాలి | | అవకాశాలు అందిపుచ్చుకొనుటకు తగిన వ్యాపార ప్రణాళిక తయారు చేయడం | **కార్యనిర్వాహక సంఘం:** కొబ్బరి మార్కెట్ అవకాశాలు |
| 3. | ఆంధ్రా కశ్మీర్ | | మార్కెట్ అనుసంధానం: వ్యాపార అవకాశాలు గల మార్కెట్లను అనుసంధానించుకోవడం | కార్యాలయం ఏర్పాటు చేసి ఇ-మెయిల్ మరియు వెబ్‌సైట్ రూపొందించడం | విధి విధానాలు మరియు వ్యాపార అవకాశాలపై సంపూర్ణ వ్యాపార ప్రణాళిక తయారు చేయడం. కార్యనిర్వాహక సంఘం ఏర్పాటు చేసి రైతు ఉత్పత్తిదారుల సంఘాల నిర్వహనపై గిరిజన వికాస్ ఎన్.జి.ఓ. సహకారంతో వారికి తగిన శిక్షణను ఇవ్వడం | ప్రాథమిక వ్యాపార సూత్రాలపై రైతులకు శిక్షణ ఇచ్చి రైతు ఉత్పత్తిదారుల సంఘాలను నిర్వహించుకునే విధంగా తయారు చేయడం |
| 4. | మన తోట | విధివిధానాలు తయారు చేయడం | మార్కెట్ అవకాశాలు అంచనా వేయడం | | | |
| 5. | పాకలపాడు | విధి విధానాలు తయారు చేయడం | మార్కెట్ అవకాశాలు అంచనా వేయడం | | | |
| 6. | రైతుల జట్టు | పని చేయు విధానాల రూపకల్పన | వ్యాపార అనుసంధానంలో సహాయపడే సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొనడం | | విపణిలో ప్రవేశించడానికి మరియు ఆర్థిక వనరుల సేకరణకు తగిన ప్రణాళిను రూపొందించడం | **కార్యనిర్వాహక సంఘం:** కూరగాయల విపణిపై అవగాహన పెంపొందించడం |
| 7. | విజయనగరం | | మార్కెట్ అవకాశాలపై పూర్తి సమాచారం సేకరించడం | | విపణిలో ప్రవేశించడానికి మరియు లాభ నష్టాల అంచనాకి తగిన ప్రణాళికను రూపొందించడం | **కార్యనిర్వాహక సంఘం:** కొబ్బరి మార్కెట్ అవకాశాలు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 8. | చేతన | రైతులు బాధ్యతలు తెలుసుకుని ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు చేపట్టడం | | | కార్యక్రమాలలో రైతులు పాల్గొనే విధంగా ఉత్సాహపరచి సంఘానికి దిశను నిర్ణయించడం | |
| 9. | ఆంజనేయ | అందరి సభ్యుల అనుసంధానంతో పని విధానాలను రూపొందించడం | వినియోగదారులతో సంబంధాలను ఏర్పరచుకునే ప్రణాళికను తయారు చేయడం | | | **కార్యనిర్వాహక సంఘం:** పెద్ద సంస్థలతో అనుసంధానించుకోవడం మరియు మంచి లాభాలు అర్జించడం |
| 10. | చిన్న ఓగిరాల | ప్రస్తుతం ఉన్న విధి విధానాలు పూర్తిగా మార్చి వేయడం | | | | **కార్యనిర్వాహక సంఘం:** సంస్థాగత అభివృద్ధి<br>**సభ్యులు :** తగిన నిర్ణయాలు |
| 11. | శ్రీ విఘ్నేశ్వర | | | | సంఘ అవసరాలు తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించడం | **కార్యనిర్వాహక సంఘం:** సాంకేతికత వినియోగం |
| 12. | మంగళాద్రి | | మార్కెట్ అవకాశాలపై సంపూర్ణ పరిశీలన చేసి, స్థానిక మార్కెట్‌లను అనుసంధానించడం | | మార్కెట్‌లో భాగస్వామ్యం పెంపొందించ దానికి మరియు సుగంధ ద్రవ్యాల బోర్డ్‌పై ఆధారపడడం తగ్గించుకొనడానికి తగిన దీర్ఘ మరియు స్వల్ప కాలిక ప్రణాళిలు రూపొందించడం | **కార్యనిర్వాహక సంఘం:** మార్కెట్‌పై ప్రాథమిక అవగాహన |
| 13. | శ్రీ సిద్దేశ్వరా | ప్రస్తుత విధి విధానాలు అభివృద్ధి పరచడం | | కార్యాలయాన్ని ఏర్పాటు చేసి మార్కెట్‌లకు అందుబాటులో ఉండటం | దిశ నిర్ణయించుకుని తగిన దీర్ఘ మరియు స్వల్పకాలిక ప్రణాళిలు రూపొందించడం | **కార్యనిర్వాహక సంఘం :** సంస్థాగత వ్యవహారాలు |
| 14. | కిసాన్ సువిధ | విస్తరించడానికి గల అవకాశాలపై మార్కెట్ పరిశీలన చేయడం | | | సభ్యుల సంఖ్యను 3 రెట్లు పెంచడానికి తగిన ప్రణాళిను రూపొందించడం | |
| 15. | చల్లిగాని పల్లె | | మంచి అవకాశాలున్న మార్కెట్‌లను గుర్తించి వ్యాపారాన్ని విస్తరించాలి | | సంఘంచే నిర్వహించబడుచున్న అన్ని కార్యాకలాపాలను డాక్యుమెంట్ చేసి వనరుల సద్వినియోగానికి నిపుణల మార్గనిర్దేశకాన్ని ఏర్పాటు చేసుకోవడం | **కార్యనిర్వాహక సంఘం :** వనరుల సద్వినియోగం మరియు కార్యకలాపాల నిర్వహణ |

పైన చూపిన 15 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కొన్ని రిజిస్ట్రేషన్ దశలో, కొన్ని ప్రారంభ దశలో, కొన్ని 2017లో విపణిలోకి ప్రవేశించడానికి సిద్ధంగానూ మరికొన్ని వ్యాపారం చేస్తూ వివిధ దశలలో ఉన్నాయి. అవి ఏ దశలో ఉన్నప్పటికి వీటన్నింటి ప్రధాన ఉద్దేశ్యం రైతు లాభాన్ని మరియు ఆదాయాన్ని పెంచడం. ఈ ఉద్దేశ్యంలో సంపూర్ణంగా సాధించడానికి ఈ సంస్థలు చాలా దూరం ప్రయాణించాలి.

### కావలసిన సహకారం :

**ఆర్థిక సహకారం :** సాధారణంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ అనేది రైతులచే నడుపబడే సంస్థ. వీరికి చాలా తక్కువగా లేదా అసలు ఆర్థిక వెసులుబాటు ఉండదు. కాని రైతు ఉత్పత్తిదారుల సంస్థలు విపణిలోకి ప్రవేశించి తగిన వాటా చేజిక్కుంచుకోవడానికి ఆర్థిక వనరులు అవసరం. ఇప్పుడున్న పరిస్థితులలో నాబార్డ్ వారి సహకారం సంస్థ స్థాపించడానికే అంతంత మాత్రంగా సరిపోతుంది. బ్యాంకుల నుండి తగిన ఋణాలు పొందక రైతు ఉత్పత్తిదారుల సంస్థలు మాత్రమే విపణిలో నిలదొక్కుకోవడానికి కొంత వరకు అవకాశం ఉంది.

**రైతులకు అవగాహన పెంపొందించడం :** రైతులకు సాధారణంగా వ్యాపార దృక్పథం చాలా తక్కువగా ఉండటం వలన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు దగ్గర లేదా సుదూర లక్ష్యాలను ఏర్పరచడంలో కొంత లోపం ఉంటుంది. రాబోవు సమస్యలను మరియు వనరుల సమర్ధ వినియోగంపై ప్రణాళిక తయారు చేయడంలో లోపం ఉంటుంది. ఒక రైతు ఉత్పత్తిదారుల సంస్థ అవకాశం ఉన్నంత మేర విస్తరించి సభ్యులకు లాభాలు పంచాలంటే వ్యాపార మెళకువలు అవసరం. అంతేగాక ప్రారంభ దశలో వివిధ విపణిలలో ఏ విధంగా ప్రవేశించాలి అనే దానిపై అవగాహన అవసరం. విపణిలో ఎదురయ్యే వివిధ అనుభవాలు మరియు అలాంటి పరిస్థితులలో తన మార్కెట్ వాటా తగిన విధంగా పెంపొందించుకునే విషయాలపై అవగాహన అవసరం.

**ప్రణాళిక మరియు నిర్వహణలో సహకారం :** కంపెనీల చట్టం క్రింద ఏర్పడిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు చాలా రకాల రికార్డులు నిర్వహించవలసి ఉంటుంది. రెండవ దశలో వనరుల సమర్ధ వినియోగం మరియు ఆర్థిక ప్రణాళిక చాలి అవసరం. ఇప్పటికీ విపణిలో ప్రవేశించి తగిన వాటా సాధించడానికి ప్రయత్నాలు చేసే సంస్థలకు వనరుల వినియోగంలో అవగాహన అవసరం. భవిష్యత్ విధానాలపై తగిన ఆలోచన లేకపోవడం. కొంత పురోగతి సాధించిన తరువాత వివిధ విపణి పరిస్థితులపై వ్యాపార అనుభవం కలిగిన వ్యక్తి అవసరం ఉంటుంది. ఇలాంటి పరిస్థితులలో రైతులకు అవగాహన తక్కువగా ఉండడం, వ్యాపార విస్తరణ సామర్థ్యం తగ్గిపోతుంది.

**అధికారులకు తగిన అవగాహన :** అధికారులకు సంబంధించి కూడా ఈ రంగానికి సంబంధించిన సమాచారాన్ని తగినంతగా అందుబాటులో ఉండడం లేదు. పై స్థాయిలో ఉన్న అధికారులు తక్కువ కాల వ్యవధిలో మరియు దీర్ఘ కాలంలో ప్రారంభించవలసిన అక్ష్యాలపై తగిన ఆలోచనలో ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులకు విధానాలపై తగినంత అవగాహన పెంపొందించవలసిన అవసరం ఉంది.

ICRISAT INTERNATIONAL CROPS RESEARCH INSTITUTE FOR THE SEMI-ARID TROPICS

CGIAR | ICRISAT is a member of the CGIAR System Organization

We believe all people have a right to nutritious food and a better livelihood.

ICRISAT works in agricultural research for development across the drylands of Africa and Asia, making farming profitable for smallholder farmers while reducing malnutrition and environmental degradation.

We work across the entire value chain from developing new varieties to agri-business and linking farmers to markets.

**ICRISAT-India (Headquarters)**
Patancheru, Telangana, India
icrisat@cgiar.org

**ICRISAT-India Liaison Office**
New Delhi, India

**ICRISAT-Mali (Regional hub WCA)**
Bamako, Mali
icrisat-w-mali@cgiar.org

**ICRISAT-Niger**
Niamey, Niger
icrisatsc@cgiar.org

**ICRISAT-Nigeria**
Kano, Nigeria
icrisat-kano@cgiar.org

**ICRISAT-Kenya (Regional hub ESA)**
Nairobi, Kenya
icrisat-nairobi@cgiar.org

**ICRISAT-Ethiopia**
Addis Ababa, Ethiopia
icrisat-addis@cgiar.org

**ICRISAT-Malawi**
Lilongwe, Malawi
icrisat-malawi@cgiar.org

**ICRISAT-Mozambique**
Maputo, Mozambique
icrisatmoz@panintra.com

**ICRISAT-Zimbabwe**
Bulawayo, Zimbabwe
icrisatzw@cgiar.org

ICRISAT appreciates the support of CGIAR investors to help overcome poverty, malnutrition and environmental degradation in the harshest dryland regions of the world. See http://www.icrisat.org/icrisat-donors.htm for full list of donors.

About ICRISAT: www.icrisat.org

ICRISAT's scientific information: EXPLOREit.icrisat.org

/ICRISAT /ICRISAT /ICRISATco /company/ICRISAT /PHOTOS/ICRISATIMAGES /ICRISATSMCO

01-2017

ISBN No. 978-92-9066-592-2